# ఐక్య ఉపాధ్యాయ

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక

సంపుటి - 3 సంచిక - 01 కృష్ణా/విజయవాడ జనవరి - 2022 పేజీలు -44 రూ.15.00




## పాఠకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



యుటియఫ్ డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ముఖ్యమంత్రి


జిఏడి ప్రిన్సిపల్ కార్యదర్శికి ప్రాతినిధ్యం



రాష్ట్ర కార్యాలయంలో చెన్నుపాటి వర్ధంతి



రాష్ట్ర కార్యాలయంలో సావిత్రీబాయి పూలే జయంతి

## నూతన సంవత్సర అభినందన


పాఠశాల విద్యా డైరెక్టర్‌తో


విద్యాశాఖ మంత్రితో


ఎస్.సి.ఇ.ఆర్.టి. డైరెక్టర్‌తో

## ఎస్‌టిఎఫ్ఐ సమావేశం



యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు



యుటియఫ్ రాష్ట్ర కోశాధికారి కొమ్మోజు శ్రీనివాసరావు


మోడల్ స్కూల్స్ సమస్యలపై ప్రాతినిధ్యం



యుటియఫ్ రాష్ట్ర కార్యాలయంలో డైరీ ఆవిష్కరణ

# ఐక్యఉపాధ్యాయ

విద్యా విషయక మాసపత్రిక

## సంపాదక వర్గం

**టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు**
సంపాదకులు

సంపాదకవర్గ సభ్యులు
**కె.ఎస్.ఎస్.ప్రసాద్**
**నక్కా వెంకటేశ్వర్లు**
**ఎం.వెంకటేశ్వర రెడ్డి**
**కె.భగీరథీ**


## ఈ సంచికలో...


| | |
|---|---|
| జాతీయం-అంతర్జాతీయం | - 4 |
| ఉద్యమ నిర్మాణంలో అలుపెరుగని మైనేని | - 5 |
| సామాజిక ఉద్యమ ఉపాధ్యాయినీ.... | - 6 |
| ఉద్యోగులు - ఆదాయపు పన్ను 2021-22- | 7 |
| మన బడి | - 11 |
| రాష్ట్ర చరిత్రలో అత్యంత నష్టదాయకమైన... | - 13 |
| మాయమవుతున్న ప్రాథమిక పాఠశాల | - 17 |
| జాతీయ యువజన దినోత్సవం | - 19 |
| ప్రాతినిధ్యాలు | - 21 |
| దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు మద్దతునిద్దాం | - 22 |
| ప్రశ్నోత్తరాలు | - 23 |
| జిల్లాల మహాసభలు | - 24 |
| సదస్సులు - సమావేశాలు | - 31 |
| నిరసనలు - ర్యాలీలు | - 32 |
| ప్రభుత్వ ఉత్తర్వులు | - 33 |



| | | |
|---|---|---|
| దశాబ్దిచందా | : | ₹ 1250-00 |
| 5 సం॥ చందా | : | ₹ 650-00 |
| 2 సం॥ చందా | : | ₹ 275-00 |
| సం॥ చందా | : | ₹ 150-00 |
| విడిప్రతి | : | ₹ 15-00 |

**Union Bank Online**
**A/c No. 346402010025027**
**IFSC Code : UBIN0534641**



**ఐక్యఉపాధ్యాయ**
యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి
గవర్నర్‌పేట, విజయవాడ-520002
Ph.No. : 0866-2973763
MobileNo. : 9494112533
Website : www.aputf.org
E-mail : ikyopadhyaya1975@gmail.com


# విద్యారంగ సంస్కరణలు - ప్రాథమిక విద్యకు ఉరితాళ్ళు

రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యారంగంలో పెనుమార్పులకు శ్రీకారం చుట్టింది. ఈ మార్పులు ప్రభుత్వ విద్యారంగాన్ని పటిష్టం చేసేందుకు దోహదపడాల్సిందిపోయి ప్రాథమిక విద్య కనుమరుగయ్యే ప్రమాదం కనిపిస్తోంది. ప్రాథమిక పాఠశాలలను విడదీసి 3,4,5 తరగతులను ఉన్నత పాఠశాలలలో విలీనం చేసే ప్రక్రియను వేగంగా ముందుకు తీసుకెళుతోంది.

మొదటగా 172 సర్క్యులర్ ద్వారా పాఠశాలల విలీనానికి శ్రీకారం చుట్టారు. తల్లి దండ్రులు, ఉపాధ్యాయుల నుండి వచ్చిన తీవ్ర వ్యతిరేకత దృష్ట్యా కొంచెం వెనకడుగు వేసినట్లు కనపడినా వెంటనే మరలా ప్రక్రియ ప్రారంభించి ఉన్నత పాఠశాలలకు 250 మీటర్ల దూరంలో ఉన్న ప్రాథమిక పాఠశాలల నుండి 3,4,5 తరగతులకు ఆయా ఉన్నత పాఠశాలల్లో విలీనం చేసారు. ఇప్పుడు ఏకంగా విద్యాహక్కు చట్టానికే సవరణలు చేస్తూ 3 కి.మీ.లోపు ఉన్న పాఠశాలలను విలీనం చేసే విధంగా జిఓ 85ని తీసుకు రావటం జరిగింది.

ఇప్పటికే విలీనమైన పాఠశాలల్లో ఏర్పడిన సమస్యలను అధ్యయనం చేయకుండా నూతనంగా విలీన ప్రక్రియ చేపట్టటం ఎంత వరకు ప్రయోజనకరమో ప్రభుత్వమే చెప్పాలి. చాలా ఉన్నత పాఠశాలల్లో సరిపడా తరగతి గదులులేవు. నూతన తరగతి గదులు నిర్మించడానికి కనీసం వసతిలేని పాఠశాలలు అనేకం.

ప్రాథమిక తరగతులలో ఉపాధ్యాయ విద్యార్ధి నిష్పత్తి 1:20 ఉండాలని కోరుతుంటే 1:30గా నిర్ణయిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. దీనితో అనేకమంది సెకండరీ గ్రేడ్ ఉపా ధ్యాయులు అధికంగా తేలే ప్రమాదం ఉంది.

ఉన్నత పాఠశాలల్లో ఒకే మీడియంగా ఉపాధ్యాయుల సంఖ్యను నిర్ధారించాలని ఆదేశించడంతో కొన్నివేల స్కూల్ అసిస్టెంట్ పోస్టులు రద్దయ్యే స్థితి కనిపిస్తోంది.

ప్రపంచ బ్యాంకుతో కుదిరిన ఒప్పందం ప్రకారమే ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయకుండా ఈ విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందనే అనుమానం కలగకమానదు.

సమావేశాలలో అధికారుల నిర్ణయాలను తెలియజేసి సంఘాలను ఒప్పించే ప్రయత్నమే తప్ప, ఉపాధ్యాయ సంఘాల సూచనలను, సలహాలను పట్టించుకునే పరిస్థితి కనిపించడం లేదు.

వేలాదిగా ప్రమోషన్లు వస్తాయని కొందరు ఆలోచించవచ్చు. కాని, ప్రాథమిక పాఠశాలల్లో 1:30 అమలు చేసిన తర్వాత వేలాదిమంది ఎస్‌జిటిలు సర్‌ప్లస్ అయితే ఇక భవిష్యత్ డియస్‌సి ప్రకటనే ప్రశ్నార్ధకమవుతుంది. ఉన్నత పాఠశాలల్లో ఒక మీడియం తీసుకు వచ్చిన తర్వాత అనేకవేల స్కూల్ అసిస్టెంట్ పోస్టులు రద్దయితే ఎస్‌జిటిలకు పదోన్నతులు ఎండమావే.

ఉపాధ్యాయులు కూడా ఆలోచించాలి. ఇది ఉపాధ్యాయుల సమస్య మాత్రమే కాదు. వేలాది పేద విద్యార్ధుల భవిష్యత్తుకు, ప్రభుత్వ విద్యారంగం అస్థిత్వానికి సంబంధించిన సమస్య. ఉపాధ్యాయులు పోరాటాలలో కలిసివస్తూనే, తమ పాఠశాల చుట్టూ ఉన్న సమాజంలో అవగాహన కల్పించాలి. తల్లిదండ్రులను చైతన్యవంతం చేయాలి. మన పోరాటాలలో వారిని కూడా భాగస్వాములను చేయాలి. పాఠశాల చుట్టూ సామాజిక ఉద్యమాన్ని నిర్మించాలి. అప్పుడు మాత్రమే ప్రభుత్వాన్ని నిలవరించగలం.

PRINTED AND PUBLISHED BY **POKKIREDDI BABU REDDY**, ON BEHALF OF A. P.UNITED TEACHERS FEDERATION, PRINTED AT PRAJASAKTI PRINTERS&PUBLISHERS PVT LTD, D.NO.27-30-4, AKULAVARI STREET, GOVERNERPET, VIJAYAWADA- 520002, KRISHNA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT A. P.UNITED TEACHERS FEDERATION, 27-31-11, PALAPARTHIVARI VEEDHI, GOVERNERPET, VIJAYAWADA.520002, KRISHNA DISTRICT, ANDHRA PRADESH. **EDITOR : T.S.L.N.MALLESWRA RAO.**



# జాతీయం అంతర్జాతీయం

## ఒమిక్రాన్‌ను మట్టుబెట్టే యాంటీబాడీస్‌ను గుర్తించిన శాస్త్రవేత్తలు

కరోనా వైరస్ వేరియంట్ ఒమిక్రాన్‌తోపాటు, ఇతర రూపాంతరాలను సైతం తుదముట్టించగలిగే నాలుగు రకాల యాంటీబాడీస్‌ని సైంటిస్టులు తాజాగా కనుగొన్నారు. ఈ పరిశోధనపై అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ వాషింగ్టన్ స్కూల్ మెడిసిన్ అసోసియేట్ ప్రొఫెసర్ వీస్లర్ మాట్లాడుతూ.. 'స్పైక్ ప్రొటీన్‌ను ఉపయోగించుకుని ఈ వైరస్ మానవుల సెల్స్‌లో ప్రవేశించి, త్వరగా సోకుతుంది. ఈ స్పైక్ ప్రొటీన్‌లో ఒమిక్రాన్ వేరియంట్‌కు అత్యధికంగా, అసాధారణంగా 37 మ్యుటేషన్స్ ఉన్నాయి. ఈ వేరియంట్ వ్యాక్సిన్ వేయించుకున్నవారికి, గతంలో ఈ ఇన్ఫెక్షన్ సోకిన వారికి కూడా వేగంగా వ్యాప్తి చెందుతుంది. ఈ పరిశోధనకు సంబంధించిన వివరాలు తాజాగా 'నేచర్' జర్నల్‌లో ప్రచురితమైనాయి.

## 44 మంది మావోయిస్టులు లొంగుబాటు

మావోయిస్టు పార్టీకి చెందిన 9మంది మహిళలతో సహా 44మంది నక్సలైట్లు పోలీసుల ఎదుట జనవరి 1వ తేదీన లొంగిపోయారు. చత్తీస్‌ఘడ్ సుక్మా జిల్లా పోలీసు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'పున నాకం అభియాన్'(కొత్త ఉదయం-కొత్త ప్రారంభం) ప్రభావంతో లొంగిపోయినట్లు తెలుస్తోంది.

## స్త్రీని బాధపెట్టడం అంటే దేవుడిని అవమానించడమే

పోప్ ఫ్రాన్సిస్ నూతన సంవత్సర ప్రసంగంలో మహిళలపై హింసను అరికట్టాలని పిలుపునిచ్చారు. స్త్రీని అవమానించడం అంటే దేవుడిని అవమానించడమేనని అన్నారు. అంతేకాదు సెయింట్ పీటర్స్ బసిలికాలోని చర్చిలో పవిత్ర మేరీ మాత సమక్షంలో నూతన సంవత్సర వేడుకల తోపాటు ప్రపంచ శాంతి దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలు మనకు జీవితాన్ని ప్రసాదించడమే కాక ప్రపంచాన్ని ఐక్యమత్యంగా ఉంచుతారు కాబట్టి మనమందరం మహిళలను రక్షించడానికే ఎక్కువ ప్రయత్నాలు చేద్దాం అని పిలుపునిచ్చారు. అంతేకాదు మానవత్వానిక ప్రతీక అయిన స్త్రీని అవమానించటం అంటే దేవుడిని అవమానించడమే అని స్పష్టం చేశారు.

## అణు వివరాలు ఇచ్చిపుచ్చుకున్న భారత్ పాకిస్తాన్‌లు

భారత్, పాకిస్తాన్‌లు జనవరి1వతేదీ నాడు తమ అణు వ్యవస్థావనలు, నదుపాయాల జాబితాను వరస్పరం ఇచ్చిపుచ్చుకున్నాయి. న్యూఢిల్లీ, ఇస్లామాబాద్‌లలో దౌత్య మార్గంలో ఏకకాలంలో ఈ జాబితాను ఇచ్చిపుచ్చుకున్నట్టు భారత విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో తెలియజేసింది. అణు కేంద్రాలపై పరస్పర దాడులను నిషేధించేందుకు చేసుకున్న ద్వైపాక్షిక ఒప్పందం ప్రకారం సమాచార మార్పిడి జరిగినట్టు తెలిపింది. అణు కేంద్రాలపై పరస్పర దాడులను నిషేధించేందుకు చేసుకున్న ద్వైపాక్షిక ఒప్పందంపై 1988 డిసెంబర్ 31న భారత్, పాకిస్తాన్ సంతకం చేశాయి. 1991 జనవరి 27 నుంచి ఇది అమలులోకి వచ్చింది. అప్పట్నించి 31 ఏళ్లుగా ఏటా జనవరి 1న ఇరుదేశాలు ఈ జాబితాను ఇచ్చిపుచ్చుకోవడం ఆనవాయితీగా వస్తోంది.



ఎస్.పి.మనోహర్ కుమార్
రాష్ట్ర కార్యదర్శి

## మోస్ట్ పాపులర్ బుక్‌గా ద రోలింగ్ ల్యాంబ్స్

ఈ-కామర్స్ సంస్థ అమెజాన్ డిసెంబర్ 28 వరకు ఆన్‌లైన్‌లో నిర్వహించిన ఓటింగులో విశాఖపట్టణానికి చెందిన శ్రీధర్ బెవర రాసిన 'ద రోలింగ్ ల్యాంబ్స్' పుస్తకం 2021 సంవత్సరానికి గాను అమెజాన్ మోస్ట్ పాపులర్ బుక్‌గా ఎంపికైంది. అమెజాన్ ప్రతి సంవత్సరం ఒక్కో విభాగంలో ఐదు పుస్తకాలను 'అమెజాన్ మోస్ట్ పాపులర్ బుక్ ఆఫ్ ద ఇయర్'గా ఎంపిక చేసేందుకు ఓటింగ్ నిర్వహిస్తుంటుంది. అమెరికన్ పబ్లిషింగ్ సంస్థ హార్పర్ కాలిన్స్ ప్రచురించిన ఈ పుస్తకం ఇప్పటికే బెస్ట్ సెల్లర్‌గా రికార్డులకెక్కింది. గతంలో శ్రీధర్ బెవర రాసిన పలు పుస్తకాలు కూడా అంతర్జాతీయ ఖ్యాతినార్జించాయి. 2018లో విడుదలైన 'మూమెంట్ ఆఫ్ సిగ్నల్' పుస్తకం అంతర్జాతీయంగా పలువురి ప్రశంసలు అందుకుంది.

## వర్ణ వివక్ష వ్యతిరేక పోరాటయోధుడు, నోబెల్ బహుమతి గ్రహీత డెస్మండ్ టుటు కన్నుమూత

దక్షిణాఫ్రికాలో వర్ణవివక్షతకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు, నోబెల్ శాంతి బహుమతి గ్రహీత డెస్మండ్ టుటు (90) డిసెంబర్ 26న కన్నుమూశారు. దక్షిణాఫ్రికా నల్ల జాతీయుల విముక్తి కోసం అలుపెరగని పోరాటం చేసిన ఒక గొప్ప యోధుడిని కోల్పోయామని అధ్యక్షుడు రమఫోసా తన సంతాప సందేశంలో పేర్కొన్నారు. ఆయన అసమాన దేశభక్తుడు. జహానెస్‌బర్గ్‌కు మొదటి నల్లజాతి బిషప్, తరువాత కేప్ టౌన్ ఆర్చ్ బిషప్‌గా టుటు పలు బాధ్యతలు నిర్వహించారు. వర్ణవివక్షకు వ్యతిరేకంగా రాజీలేని పోరాటం సాగించారు. ఆయన కృషికి గుర్తింపుగా 1984లో నోబెల్ శాంతి పురస్కారం దక్కింది.

## చిలీ అధ్యక్ష ఎన్నికల్లో గెలిచిన వామపక్ష యువ నేత గాబ్రియేల్ బోరిక్

చిలీ అధ్యక్షుడిగా అత్యంత పిన్న వయస్కుడైన గాబ్రియేల్ బోరిక్ (35) ఎన్నికయ్యారు. మితవాద ప్రత్యర్థి జోస్ ఆంటోనియా కాస్ట్‌పై వామపక్ష అభ్యర్థి గాబ్రియేల్ గెలుపొందారు. ఫలితాల్లో గాబ్రియేల్‌కు 56 శాతం ఓట్లు రాగా, ఆంటోనియాకు 44 ఓట్లు మాత్రమే వచ్చాయి. పెన్షన్, ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలను సంస్కరించడం, వారానికి పని గంటలను 45 నుండి 40కి తగ్గించడం, గ్రీన్ ఇన్వెస్ట్‌మెంట్ పెంచడం ద్వారా అసమానతలను పరిష్కరిస్తామని బోరిక్ హామీనిచ్చారు.

## కరోనా మహమ్మారిని 2022లో అంతం చేయాలి : టెడ్రోస్

ప్రపంచ దేశాలన్నీ కలసికట్టుగా కరోనా మహమ్మారిని 2022 వ సంవత్సరంలో అంతం చేయాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ చీఫ్ టెడ్రోస్ పిలుపునిచ్చారు. ఒమిక్రాన్‌లాంటి కొత్త వేరియంట్ల రూపంలో కరోనా మహమ్మారి ప్రపంచంలో కలకలం సృష్టిస్తోందన్నారు. చాలా దేశాలలో ఇప్పటికే జనం మొదటి కోవిడ్ డోస్ కోసం ఎదురు చూస్తున్నారని, మరోవైపు ధనిక దేశాలు వ్యాక్సినేషన్ పూర్తి చేసుకుంటున్నాయని చెప్పారు. ఈ పరిస్థితి మారాలని, ప్రపంచమంతా సమాంతరంగా వ్యాక్సినేషన్ జరిగితే మంచిదని టెడ్రోస్ పేర్కొన్నారు.

# ఉద్యమ నిర్మాణంలో అలుపెరుగని మైనేని



ఐక్యఉపాధ్యాయ పత్రిక వ్యవస్థాపక ప్రధాన సంపాదకుడు, అభ్యుదయ సాహితీవేత్త, యుటిఎఫ్ ఆవిర్భావం నుంచి, తను మరణించే వరకు సంఘ పురోభివృద్ధి కోసం పనిచేసిన మైనేని వెంకటరత్నం గారు అమరుడై 32 సంవత్సరాల కాలం గడిచింది. నా ఉద్యమ జీవితం ప్రారంభ దినాలలో 1989లో నెల్లూరులో జరిగిన రాష్ట్ర మహాసభలకు హాజరైన సందర్భంలో అప్పటి తూర్పు గోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి జి.చిట్టిబాబు గారు జిల్లా నుంచి హాజరైన కార్యకర్తల బృందాన్ని ప్రత్యేకంగా తీసుకొని వెళ్ళి అమరజీవులు రామిరెడ్డి, వెంకటస్వామి, మైనేని వెంకటరత్నంగార్లకు పరిచయం చేసి వారితో గ్రూప్‌ఫోటో తీయించారు. ఆ సందర్భంగా వారు ముగ్గురినీ యుటిఎఫ్ ఉద్యమానికి "త్రిమూర్తులు" అని పరిచయం చేసారు. తర్వాత ఆయన జీవించింది కొద్దికాలమే అయినా, ఆయన మరణించి 3దశాబ్దాలు గడిచినా తెలుగుతనం మూర్తీభవించిననిండైన విగ్రహం, చిరునవ్వులు చిందించే ముఖం కళ్ళముందు కదలాడుతున్నట్లుగానే ఉంటుంది. విలక్షణంగా ఉండే గంభీర కంఠస్వరం చెవులకు వినిపిస్తున్నట్లే ఉంటుంది. యుటిఎఫ్ సంఘంపైన ఐక్యఉపాధ్యాయ పత్రికపైన ఆయన ప్రభావం మరచిపోలేనిది.



జి. ప్రభాకర వర్మ
UTF రాష్ట్ర కార్యదర్శి

**బాల్యం, విద్యాభ్యాసం :** గుంటూరు జిల్లా తెనాలి తాలూకా అమృతలూరులో సామాన్య రైతు కుటుంబంలో ది.29-10-1928న జన్మించిన వెంకటరత్నం గారు స్వగ్రామంలోని సంస్కృత పాఠశాలలో విద్యాభ్యాసం చేసారు. బందరు తాలూకా చిట్టిగూడూరులోని సంస్కృత కళాశాలలో భాషాప్రవీణ చదివారు. అప్పుడే చదువు బ్రతుకు తెరువుకే గాక సమాజ శ్రేయస్సుకు వినియోగించాలని దృఢ నిశ్చయానికి వచ్చారు.

**ఆదర్శ ఉపాధ్యాయుడు :** పాఠాన్ని కేవలం చదివి చెప్పడం గాక పూర్వాపరాలను వివరించడం, సమకాలీన సమస్యలకు అన్వయించి చెప్పడం, సంబంధిత ఇతర పుస్తకాలను అధ్యయనం చేసేలా ప్రోత్సహించడం, విద్యార్థుల వెనుకబాటుతనానికి కారణాలను సానుభూతితో విని అధిగమించేందుకు తోడ్పడడం ఉపాధ్యాయుని కర్తవ్యాలుగా భావించిన మైనేని ఆ బాటలోనే నడచుకొన్నారు. నాటికలు వ్రాసి పిల్లల చేత ఆడించేవారు. ఆయన పనిచేసిన పాఠశాలల్లో తెలుగు పీరియడ్ ఎప్పుడొస్తుందా అని విద్యార్థులు ఎదురుచూసేవారు.

**సామాజిక స్పృహ కలిగిన రచయిత :** మైనేని చిన్నతనం నుండి రచనా వ్యాసంగంతో పాటు ప్రజా సంఘాలలో పనిచేసారు. విద్యారంగంలోనే గాక మొత్తం సమాజంలోని సమస్యల పరిష్కారానికి మార్గం చూపేలా అనేక రచనలు చేసారు. "శ్రేయోరాజ్యంలో పానకాల రాయుడు" "సహజీవన సార్ధక్యం" "విఫలం గాని విజిట్" లాంటి వ్యంగ్య కథానికలు విద్యా రంగం లోని కాలుష్యానికి పట్టిన నిలువటద్దాలు. కష్టజీవుల వేదనలు వారి ప్రతిఘటనలు ప్రతిధ్వనించేలా "రామరాజ్యంలో రాబందులు" "జీవితం శాపమా?" "కాంతి రేఖలు" "మరణం లేని మనిషి" "కుర్చీ ఆత్మకథ" వంటి అనేక రచనలు చేసారు.

**ఐక్య ఉపాధ్యాయ సంపాదకుడు :** 1975లో ఐక్య ఉపాధ్యాయ పత్రిక ప్రారంభించినప్పటి నుండి ఆయన తుది శ్వాస విడిచేవరకు ప్రధాన సంపాదకులుగా పనిచేసారు. సంఘం ఏర్పడిన తొలినాళ్ళలో ఉన్న గడ్డు పరిస్థితులలో ఐక్య ఉపాధ్యాయ పత్రిక చోదకశక్తిగా పనిచేసింది. పత్రిక రెగ్యులర్‌గా రావడం, అనేక రకాల శీర్షికలు ముఖ్యంగా కవితలు, నియమనిబంధనలు, గుసగుసలు, జాబులు-జవాబులు ప్రత్యేక ఆకర్షణగా ఉండేవి. కార్టూనులు ఆలోచనలకు పదునుపెట్టేవిగా ఉండేవి. దీనితో సంఘం పరిచయం లేని ప్రాంతాలలో కూడా పత్రిక ప్రచారకుడి పాత్ర నిర్వహించింది. ఆ విధంగా పత్రికలను తీర్చిదిద్దడంలో యితర బాధ్యులు తోడ్పడినా ప్రధాన సంపాదకుడిగా మైనేని కృషి సాటిలేనిది. ముఖ్యంగా ఎమర్జెన్సీ రోజులలో పత్రిక కీలకపాత్ర పోషించింది. యువ రచయితలను తగిన సూచనలిచ్చి ప్రోత్సహించేవారు.

**ఉద్యమ నిర్మాత :** నిర్మాణ విషయాలలో కూడా ఆయన నిపుణులు. ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాత చెన్నుపాటి లక్ష్మయ్య గారి సూచన ప్రకారం ఎలిమెంటరీ రంగంలో పనిచేస్తున్న నాయకులతో సమన్వయం చేసుకొని ఆనాటి ప్రాధమికోపాధ్యాయ ఫెడరేషన్‌ను సెకండరీ రంగానికి విస్తరించేలా కృషిచేసారు. యుటిఎఫ్ రాష్ట్రనేతగా నిజామాబాద్ జిల్లాలో ఉద్యమవ్యాప్తి కోసం కార్యకర్తల శిక్షణా తరగతులు విజయవంతంగా నిర్వహించారు. తూర్పు రాయలసీమ శాసనమండలి ఎన్నికల సందర్భంగా చిత్తూరు ప్రాంతంలో మకాం వేసి అమోఘమైన కృషిచేసి రెండుసార్లు మనం విజయం సాధించడంలో ఎంతో పట్టుదలగా పనిచేసారు. వివిధ క్యాంపెయిన్ల సందర్భంగా టూర్లకు వెళ్ళినప్పుడు కార్యకర్తల ఇండ్లకు వెళ్ళేవారు. వారితోను, వారి కుటుంబసభ్యులతోను ఆప్యాయంగా మాట్లాడడం ద్వారా ఉద్యమం పట్ల సానుకూల దృక్పథం కలిగించేవారు. తన

(తరువాయి 10వ పేజీలో)



## సామాజిక ఉద్యమ ఉపాధ్యాయిని

# సావిత్రిబాయిపూలే

సావిత్రిబాయి పూలే ఆధునిక భారతదేశంలో మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు. యుక్త వయసులోనే సౌఖ్యాలను వదులుకొని శూద్రులకు, దళితులకు పాఠశాలలు నడిపిన గొప్ప మానవి. వ్యక్తిగత అభివృద్ధికి మాత్రమే విలువనిచ్చే నేటి తరానికి గొప్ప ఆదర్శమూర్తి. తన జీవన పయనంలో స్త్రీల విముక్తి కోసం అహర్నిశలు శ్రమించిన మహిళా ఉద్యమ కారిణి.మంచి వక్త. కులం, పితృస్వామ్యం పై కలం ఝుళిపించిన కవయిత్రి, రచయిత్రి. బాలిక విద్య పై కృషి చేయడమే గాక స్త్రీ పురుషులు కుల మతాల కతీతంగా విద్యనభ్యసించడం సహజమైన హక్కుగా ఉంటుందని, అందరూ చదవాలి అందరూ సమానంగా బ్రతకాలి అని అనునిత్యం తపించిన సామాజిక విప్లవ మాతృమూర్తి సావిత్రిబాయి పూలే. విద్య ద్వారానే సామాజిక అంతరాలను తొలగించవచ్చునని, మానసిక వికాసం, పరిపక్వత లభిస్తోందని ఆలోచించి విద్యకై ఎంతో కృషి జరిపి విద్య ఆవశ్యకత ను ప్రతి ఒక్కరూ గుర్తురిగేలా చేసిన ఆదర్శ మూర్తులు సావిత్రిబాయి పూలే, ఆమె భర్త జ్యోతిరావ్ పూలే. స్వాతంత్ర్యం పూర్వం, తర్వాత చదువు విలువ గుర్తెరిగిన సామాజిక ప్రగతిశీల అభ్యుదయవాదులు అనేక పాఠశాలలు నెలకొల్పారు."ఆర్థిక సాంస్కృతిక సమసమాజాభివృద్ధికి పాఠశాలలే ఆయువు పట్టు" అని గుర్తించి పాఠశాలలు నిర్మించి కొనసాగించారు. భారత దేశంలో మొట్టమొదటి పాఠశాలలు ఇవే. కాలక్రమేణా కొన్ని ఎయిడెడ్ పాఠశాలలు గా కొనసాగినివి. ఈ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు కనుగుణంగా ప్రభుత్వం ఉపాధ్యాయ పోస్టులు రిక్రూట్ చేయటానికి అనుమతి ఇవ్వకపోవటం, పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయ పోస్టులను మంజూరు చేయక పోవటంతో పాఠశాలలు నిర్వీర్యం కాగా ప్రభుత్వం ఆ నెపం పాఠశాలలోని ఉపాధ్యాయులపై నెడుతూ, ఎయిడెడ్ విద్యాసంస్థలను, వారి ఆస్తులను ప్రభుత్వంలో విలీనం చేసుకొనుటకు రకరకాల ఆర్డినెన్సు తీసుకొస్తున్న క్రమంలో ఉపాధ్యాయులు ఆందోళనకు గురవుతూ, విద్యార్థులు ఆందోళన, ఉద్యమాల బాటలో నడుస్తూ ... ఎయిడెడ్ పాఠశాలల వ్యవస్థ ఎంతో అయోమయ స్థితిలో ఉందో మనం గమనిస్తూనే ఉన్నాం.

**ప్రాంతాలవారీగా ప్రాథమిక పాఠశాలు :** వివక్షతకు గురౌతున్న, వివక్షను ఎదుర్కొంటున్న బాలికల కోసం ,బాలికా విద్య ఆవశ్యకత తెలియని పేద, బడుగు, బలహీన, దళిత, గిరిజన ప్రాంతాల వారిగా కులాల వారిగా ప్రాథమిక పాఠశాలలు నెలకొల్పడం కారణంగా బాలికల నమోదు పెరగటం, నమోదు మెరుగయింది

ఉచిత, నిర్బంధ ప్రాథమిక విద్య హక్కు చట్టం 2009 ప్రకారం 6 నుండి 14 సంవత్సరాల వయస్సు గల అందరికి విద్య నందించడం, అందరికీ పాఠశాలలను అందుబాటులోకి తేవడం కోసం నివాస ప్రాంతానికి ఒక కిలోమీటరు పరిధిలో ప్రాథమిక పాఠశాలలు, 3 కిలోమీటర్ల పరిధిలో ప్రాథమికోన్నత/ ఉన్నత పాఠశాలలు ఏర్పాటు చేయడం జరిగింది. వయస్సుకు సరిపోయే తరగతుల్లో నమోదు, బాలికల విద్య మెరుగయింది. కానీ ప్రభుత్వం కుల, మత, ధనిక, పేద ,లింగ వివక్షతలను నిర్మూలించడానికి గాను కొఠారి కమిషన్ సూచించిన "కామన్ స్కూల్స్"ను మాత్రం ఏర్పాటు చేయలేదు.

**నూతన జాతీయ విద్యా విధానం – 2020 అమలు:** 29 జూలై, 2019న కరోన ఉధృతంగా ఉన్న సమయంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానం –2020 కార్పొరేటీకరణ, కేంద్రీకరణ, మత ప్రభావాలు పెంచే విధంగా ఉంది. 6వ తరగతి నుండి స్థానిక కుల వృత్తులను, స్థానికంగా కులవృత్తులను నిర్వహించే వారిచేత నేర్పించటం, సంస్కృత భాష ప్రాధాన్యత పెంచటం కారణంగా హిందూమత పోకడలు వ్యాప్తి చెందే అవకాశం ఎక్కువగా ఉంది. భిన్నమతాలు సంస్కృతులున్నా మన దేశంలో మత విద్వేషాల్ని రెచ్చగొట్టే విధంగా ఉంది. నిష్కామ విద్యను ప్రవేశపెట్టడంతో విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని కోల్పోవటం, రిజర్వేషన్ ప్రస్తావించకపోవడం పోవటంతో, భవిష్యత్తులో బాలికల ఉన్నత విద్య అభ్యసించే అవకాశం కోల్పోవడం జరుగుతుంది.



ఏ.ఎన్.కుసుమ కుమారి
UTF రాష్ట్ర సహాధ్యక్షులు

3వ, 5వ, 8వ తరగతి కామన్ పరీక్షలు నిర్వహించడంతో పేద, బడుగు, బలహీన, దళిత వర్గాల బాలికలు డ్రాపౌట్స్ అయ్యే అవకాశం ఉంది. ఇది బాలిక విద్య కు తిరోగమన మే అవుతుంది. ఈ జాతీయ విద్యా విధానం 2020 కేంద్ర ప్రభుత్వం పాలించే రాష్ట్రాలు కూడా దీన్ని ఇంకా అమలు చేయటం లేదు. దక్షిణాది రాష్ట్రాలు మొత్తం వ్యతిరేకించాయి. తమిళనాడు రాష్ట్రంలో పాలక–ప్రతిపక్షాలు రెండునూ ఇది "కుల కల్వి తిట్టమ్" (కుల ప్రాతిపదికను ఏర్పాటు చేస్తుంది) అని వర్ణించి వ్యతిరేకించాయి. ఆంధ్ర రాష్ట్రంలో జాతీయ విద్యా విధానం –2020 అమలుకు చేయుటకు సమాయత్తం అయ్యి, ఇటువంటి జాతీయ విద్యా విధానం కోసం ఎదురు చూస్తున్నామని ప్రకటించింది. దీనిలో భాగంగా సర్క్యులర్ 172 ను తీసుకు వచ్చింది.

**3,4,5 తరగతులు విలీనం:** జాతీయ విద్యా విధానం – 2020తో సంబంధం లేని సర్క్యులర్ 172 తో ప్రాథమిక పాఠశాలలో 3,4,5 తరగతులను సమీప ఉన్నత పాఠశాలకు తరలించి, విలీనానికి పూనుకున్నది. ఈ ప్రక్రియకి విద్యార్థుల తల్లిదండ్రులు, సామాజిక కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థి సంఘాలు పూర్తిగా వ్యతిరేకిస్తున్నాయి. ప్రభుత్వం ఇటువంటి నిర్ణయం తీసుకోవడానికి కారణం ప్రస్తుతం ఆంధ్ర రాష్ట్రం లో 8 వేల పైచిలుకు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా కొనసాగుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల చేరిక బాగా పెరిగింది. సగటున విద్యార్థుల చేరిక 70.3 శాతంగా ఉంది.

(తరువాయి 10వ పేజీలో)

# ఉద్యోగులు – ఆదాయపు పన్ను 2021-22





TSLN మల్లేశ్వరరావు
ఐక్యఉపాధ్యాయ
ప్రధాన సంపాదకులు

ఆదాయపు పన్ను చట్టం–1961 సెక్షన్ 192 ప్రకారం ప్రతి ఉద్యోగి తన వేతన ఆదాయం, ఇతర ఆదాయాలు కలిపి మొత్తం ఆదాయంపై ప్రతి సంవత్సరం నిబంధనల మేరకు పన్ను చెల్లించాలి. 2021-22 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించి (01.04.2021) నుండి 1.03.2022 వరకు గల ఆదాయము) ఉద్యోగులు చెల్లింపు చేయవలసిన ఆదాయపు పన్ను లెక్కింపులోని ముఖ్యాం శాలను పరిశీలిద్దాము.

ఈ ఆర్థిక సంవత్సరంలో ఆదాయపు పన్ను చట్టంలో స్వల్ప మార్పులు చేయటం జరిగింది. అవి ....

1) 75 సం॥లు వయస్సు మించిన సీనియర్ సిటిజన్లు పెన్షన్ మరియు బ్యాంక్ డిపాజిట్లపై వచ్చే వడ్డీ ఒకే బ్యాంకు నుండి మాత్రమే పొందుతున్న వారు ఆదాయపు పన్ను రిటర్న్‌లు దాఖలు చేయనవసరం లేదు.

2) ప్రీమియం 2.5 లక్షలు దాటితే యూనిట్ లింక్ ఇన్స్యూరెన్స్ పాలసీలపై వచ్చే ఆదాయం పన్ను పరిధిలోకి వస్తుంది.

**వేతనాదాయంగా పరిగణించే అంశాలు :**

(1) మూలవేతనము, డిఏ, హెచ్ఆర్ఏ, సిసిఏ, ప్రోత్సాహక ఇంక్రిమెంట్లు, ఐ.ఆర్.(2) వేతన బకాయిలు, వేతన అడ్వాన్స్ (3) పెన్షన్ (4) సరెండర్ లీవు (5) బోనస్ (6) నూతన పెన్షన్ పథకంలో ప్రభుత్వ వాటా (7) మెడికల్ రీయింబర్స్‌మెంట్

**వేతనాదాయంగా పరిగణించబడని అంశములు :**

(1) గ్రాట్యుటీ (2) కమ్యూటెడ్ (3) యల్‌టిసి (4) పిఎఫ్ నుండి చెల్లింపులు (5) టూర్ / ట్రాన్స్‌ఫర్, టిఏ, డిఏ (6) రిటైరైన తదుపరి సంపాదిత, అర్థజీతపు సెలవు నగదు (7) కన్వేయన్స్ అలవెన్స్ (8) ఎడ్యుకేషన్ అలవెన్స్

**ఇతర ఆదాయ అంశాలు :**

(1) నివాస గృహాలు, వ్యాపార కాంప్లెక్స్‌లపై వచ్చే అద్దెలు, వ్యాపారం ద్వారా వచ్చిన ఆదాయం, షేర్లు / మ్యూచువల్ ఫండ్స్ అమ్మకం ద్వారా వచ్చిన ఆదాయం.

(2) బ్యాంక్‌లు, పోస్టు ఆఫీసు లలోని సేవింగ్స్ ఖాతా, ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వచ్చే వడ్డీలు

(3) ఉద్యోగి లేదా సర్వీస్ పెన్షనర్ పొందుతున్న ఫ్యామిలీ పెన్షన్

(4) గత సంవత్సరం ఆదాయపు పన్ను రీఫండ్ ద్వారా వచ్చిన వడ్డీ.

ఈ ఆర్థిక సంవత్సరంలో పన్ను లెక్కింపు విధానము రెండు విధాలుగా వర్గీకరించారు.

1. మినహాయింపులు గాని, తగ్గింపులు గాని ఏవి వర్తించవు. పన్ను లెక్కింపు స్లాబు రేటు మార్పు చేయబడింది.

2. మినహాయింపులు, తగ్గింపులు గతంలో మాదిరిగానే వర్తిస్తూ గత సంవత్సరం విధంగానే ఆదాయపు పన్ను రేట్లు కొనసాగింపు.

పై రెండింటిలో ఉద్యోగి తనకిష్టమైన దానిని ఎన్నుకోవచ్చు.

**మొదటి విధానం (సెక్షన్ 115 బిఏసి)**

ఈ విధానంలో మిన హాయింపులు గాని, తగ్గింపులు గాని ఏవి అనుమతించబడవు. ఈ విధానంలో పన్ను లెక్కింపు అన్ని వయస్సుల వారికి ఒకే విధంగా ఉంటుంది.

**పన్ను లెక్కింపు పట్టిక**

| ఆదాయం 2.5 లక్షల వరకు | పన్నులేదు |
|---|---|
| 2.5 లక్షల నుండి 5 లక్షల వరకు | 5% |
| 5 లక్షల నుండి 7.5 లక్షల వరకు | 12500+5 లక్షలు దాటిన ఆదాయంపై 10% |
| 7.5 లక్షల నుండి 10 లక్షల వరకు | 37500+7.5 లక్షలు దాటిన ఆదాయంపై 15% |
| 10 లక్షల నుండి 12.5 లక్షల వరకు | 75000+10లక్షలు దాటిన ఆదాయంపై 20% |
| 12.5 లక్షల నుండి 15 లక్షల వరకు | 125000+10 లక్షలు దాటిన ఆదాయంపై 25% |
| 15 లక్షలపైన | 187500+15లక్షలు దాటిన ఆదాయంపై 30% |

**రెండవ విధానం**

ఈ విధానంలో తగ్గింపులు / మినహాయింపులు గత సంవత్సరం మాదిరిగానే ఉన్నాయి. వాటిని పరిశీలిద్దాం.

**మినహాయింపు / తగ్గింపు లభించే అంశాలు**

**1. హెచ్ఆర్ఏ సెక్షన్ 10 (13ఏ):**

(ఎ) వాస్తవంగా పొందిన హెచ్ఆర్ఏ

(బి) వేతనంలో 10%కంటే అదనంగా చెల్లించిన ఇంటి అద్దె అనగా చెల్లించిన అద్దె (మూలవేతనం+డిఏ) × 10%.

(సి) వేతనంలో 40% (మెట్రో నగరాలైతే 50%)

ఈ మూడింటిలో తక్కువైన మొత్తం, ఆదాయం నుండి తగ్గించబడుతుంది.

**గమనిక :**

(1) స్వంత ఇంటిలో నివసిస్తుంటే హెచ్ఆర్ఏ మినహాయింపు వర్తించదు. హెచ్ఆర్ఏ నెలకు రూ. 3000/-లపైన ఉంటే రశీదు జతపరచాలి.

(2) వాస్తవంగా చెల్లించిన ఇంటి అద్దె సంవత్సరానికి లక్ష రూపాయలకు మించితే ఫారం 12 బిబి సమర్పించాలి.

**2. స్టాండర్డ్ డిడక్షన్ :** సెక్షన్ 16 (1ఏ) మరియు 17 (2)(8) క్లాజు 5 ప్రకారము ఉద్యోగులకు స్టాండర్డ్ డిడక్షన్‌గా రూ. 50,000/-లు మినహాయింపు వర్తిస్తుంది. ఇది ఉద్యోగులందరితోపాటు పెన్షనర్లకు కూడా వర్తిస్తుంది.

**3. వృత్తి పన్ను :** సెక్షన్ 16 (iii) ప్రకారం ఉద్యోగి ఆ సంవత్సరంలో చెల్లించిన మొత్తం వృత్తిపన్ను ఆదాయం నుండి తగ్గించబడు తుంది.

**4. గృహ నిర్మాణ అప్పు (సెక్షన్ 24) :** స్వంత ఇంటి నిర్మాణం కోసం తీసుకున్న అప్పుపై చెల్లించే వడ్డీ పరిమితిని గరిష్టంగా 2013-14 సంవత్సరం వరకూ లోను తీసుకున్న వారికి రూ. 1,50,000/-ల వరకు మరియు 2014-15 ఆర్థిక సంవత్సరం నుంచి లోను తీసుకున్న వారికి రూ. 2,00,000/-ల వరకూ మినహాయింపు ఇస్తారు.

**(బి) సెక్షన్ 80 ఇఇ :** 01.04.2016 నుంచి 31.03.2017 వరకూ 35 లక్షలలోపు ఇంటి లోన్ మొదటిసారి తీసుకున్న వారికి రూ. 50,000/-ల వరకు వడ్డీని అదనంగా మినహాయింపు ఇస్తారు.

**(సి) సెక్షన్ 80 ఇఇఏ :** ఈ ఆర్థిక సంవత్సరంలో అనగా 01.04.2019 నుంచి 31.03.2022 వరకూ ఇంటి లోను మొదటిసారి తీసుకున్నవారికి ఇంటి విలువ రూ. 45,00,000/-ల లోపు ఉన్నట్లయితే రూ. 1,50,000/-లు వరకూ వడ్డీని సెక్షన్ 80ఇఇఏ ప్రకారంగా అదనంగా మినహాయింపు ఇస్తారు.

ఇల్లు అద్దెకు ఇచ్చినచో, వాస్తవంగా పొందే అద్దె ఆదాయం నుంచి నీటి పన్ను, ఇంటి పన్నుల వంటి మున్సిపల్ టాక్సులు మరియు అద్దె ద్వారా వచ్చిన ఆదాయంలో 30% వరకూ మరమ్మత్తులు మెయింటెనెన్స్ ఖర్చులను తీసివేసి ఆదాయంగా పరిగణించాలి.

**(డి) సెక్షన్ 80 ఇఇబి మినహాయింపు :** ఈ ఆర్థిక సంవత్సరంలో 01.04.2019 నుంచి 31.03.2023 వరకూ ఏదైనా ఎలక్ట్రిక్ వాహానాన్ని లోనుపై కొనుగోలు చేసినట్లయితే వడ్డీ రూ. 1,50,000/-ల వరకూ మినహాయిస్తారు.

**పెన్షనర్లకు ఇంటి అద్దె మినహాయింపు (సెక్షన్ 80జిజి) :** హెచ్ఆర్ఏ లేని వారికి, పెన్షనర్లకు ఈ సెక్షన్ క్రింద మినహాయింపు వర్తి స్తుంది. సదరు వ్యక్తికి గాని, స్పౌజ్‌కి గాని, మైనర్ పిల్లల పేరిట గాని స్వంత ఇల్లు ఉండరాదు. ఫారం 10బిఏలో డిక్లరేషన్ ఇవ్వాలి. వీరికి (1) ఆదాయంలో 10%కన్న అధికంగా చెల్లించిన ఇంటి అద్దె (2) మొత్తం ఆదాయంలో 25% (3) నెలకు రూ. 5000/-లలో ఏది తక్కువైతే అది మినహాయింపు పొందవచ్చు.

**5. సెక్షన్ 80సి క్రింద తగ్గింపులు :** (1) ఎల్ఐసి ప్రీమియం (పాలసీ మొత్తంలో 10% గరిష్ట పరిమితి మరియు అంగవికలురు, దీర్ఘ కాలిక వ్యాధిగ్రస్తులైతే 15% గరిష్ట పరిమితితో) (2) పిఎఫ్ చందా (3) నేషనల్ సేవింగ్ సర్టిఫికెట్ (8వ ఇష్యూ) (4) యుటిఐ యూనిట్ లింక్‌డ్ ఇన్స్యూరెన్స్ ప్లాన్ (5) ఎల్ఐసి ధనరక్ష మ్యూచువల్ ఫండ్ (6) సెక్షన్ 10 (23డి) ననుసరించి అనుమతించబడిన మ్యూచువల్ ఫండ్ (7) గృహ నిర్మాణము లేక కొనుగోలుకై ప్రభుత్వం / బ్యాంక్‌లు / ఎల్ఐసి / నేషనల్ హౌసింగ్ బ్యాంక్ నుంచి పొందిన అప్పులు తీర్చుటకు తిరిగి చెల్లించిన అసలు (8) ఇద్దరు పిల్లలకు చెల్లించిన ట్యూషన్ ఫీజు (9) ఈక్విటి లింక్‌డ్ సేవింగ్స్ స్కీమ్‌లలో పెట్టుబడి (10) అనుమతించబడిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బాండ్స్ (11) పెన్షన్ ఫండ్ (12) పోస్టాఫీజులోగానీ లేదా ఏదైనా షెడ్యూల్ బ్యాంకులో కనీసం 5 సం॥ల ఫిక్స్‌డ్ చేసిన టర్మ్ డిపాజిట్లు (13) సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ స్కీమ్ 2004.

**6. సెక్షన్ 80సిసిసి :** ఎల్ఐసి / కేంద్ర ప్రభుత్వం గురించిన పెన్షన్ స్కీమ్‌కు చెల్లించిన కాంట్రిబ్యూషన్.

**7. సెక్షన్ 80సిసిడి (I) :** నూతన పెన్షన్ స్కీమ్‌కి (కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్) వేతనంలో చెల్లించిన 10% కాంట్రిబ్యూషన్.

**గమనిక :** పైన తెలిపిన 5,6,7లకు చెందిన 80సి, 80 సిసిసి, 80 సిసిడి(1) సెక్షన్‌ల క్రింద కలిపి మొత్తం 1.5 లక్షల గరిష్ట పరిమితి వరకు మాత్రమే మినహాయింపు వర్తిస్తుంది.

**8. 80 సిసిడి(1బి) :** కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌కి చెల్లించిన మొత్తం గరిష్టంగా మరొక రూ. 50,000/-లను అదనంగా మినహాయింపు పొందవచ్చు. ఇది సేవింగ్స్ రూ. 1,50,000/-లకు అదనం. కాంట్రిబ్యూటరీ పెన్షన్‌కు చెల్లించిన మొత్తం 80 సిసిడి (1) & (1బి)లలో విభజించి చూపుకోవచ్చు.

**9. విరాళములు (సెక్షన్ 80జి) :** ముఖ్యమంత్రి / ప్రధానమంత్రి సహాయనిధికి చెల్లించే మొత్తం 100%, అనుమతించిన మత / స్వచ్ఛంద సంస్థలకు / రాజకీయ పార్టీలకు ఇచ్చన విరాళాలలో 50% వరకు ఆదాయం నుండి మినహాయింపు లభిస్తుంది. కానీ సెక్షన్ 80 డిడిబి మరియు 80జి క్రింద మినహాయింపు చేసే అధికారం డిడిఓలకు లేదు. ముందుగా పన్ను చెల్లింపు చేసి ఈ-ఫైలింగ్ చేసే సందర్భంలో రీఫండ్ కోరాలి.

**10. వైద్య ఖర్చులు (సెక్షన్ 80డిడిబి) :** ఉద్యోగి గాని, తనపై ఆధార పడ్డ వారికి దీర్ఘకాలిక వ్యాధుల చికిత్స నిమిత్తం చేసిన వాస్తవ ఖర్చులో రూ. 40,000/-ల వరకు (60 సం॥ల దాటిన వారికి 1,00,000/-) మినహాయింపు కలదు. ఈ మినహాయింపు కొరకు 10 (i) ఫారంలో ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పిజి, డిగ్రీ కలిగిన స్పెషలిస్టు డాక్టర్ ధృవపత్రము జతచేయాలి.

**11. మెడికల్ ఇన్స్యూరెన్స్ ప్రీమియం (సెక్షన్ 80డి) :** ఉద్యోగి, భార్య / భర్త, పిల్లలలో ఒక్కరు కూడా సీనియర్ సిటిజన్ లేకపోతే వారికై

చెల్లించిన ప్రీమియం రూ.25,000/-, కనీసం ఒక్కరైన సీనియర్ సిటిజన్ ఉంటే రూ. 50,000/-ల వరకు మినహాయింపు పొందవచ్చు.

దీనికి అదనంగా తల్లిదండ్రులకై చెల్లించిన ప్రీమియం వారిలో ఒక్కరు కూడా సీనియర్ సిటిజన్ కాకపోతే రూ. 25,000/-ల వరకు, కనీసం ఒక్కరైన సీనియర్ సిటిజన్ అయితే రూ.50,000/-ల వరకు మినహాయింపు వర్తిస్తుంది.

**గమనిక :**

ఎ) ఇన్స్యూరెన్స్ ప్రీమియంలో ప్రివెంటివ్ హెల్త్ చెకప్ కింద రూ.5000/-ల వరకు నగదుగా చెల్లించవచ్చు. మిగిలిన మొత్తం నగదు రహిత పద్ధతిలో చెల్లించాలి.

బి) సీనియర్ సిటిజన్ ఉండి ఇన్స్యూరెన్స్ ప్రీమియం చెల్లించక పోయినా వైద్య ఖర్చులుగా రూ.50,000/-ల వరకు మినహాయింపు పొందవచ్చు.

సి) సింగిల్ ప్రీమియంగా చెల్లించినప్పుడు ఎన్ని సంవత్సరాలకు చెల్లించారో అన్ని సంవత్సరాలకు దామాషాగా మినహాయింపు పొందవచ్చు.

డి) ఇహెచ్ఎస్ క్రింద మినహాయింపబడుతున్న రూ. 225/- మరియు 300/-లు ఈ సెక్షన్ క్రింద మినహాయించు కోవచ్చు.

**12. వికలాంగ ఉద్యోగికి ప్రత్యేక తగ్గింపు (సెక్షన్ 80 యు) :** వైద్యాధికారి యిచ్చిన ధృవ పత్రమును బట్టి 40% వైకల్యం గల వారికి రూ. 70,000/-లు, 80% కన్న ఎక్కువ వైకల్యము కలవారికి రూ.1,25,000/-లు వరకు మినహాయింపు వర్తిస్తుంది.

**13. వికలాంగులైన ఆధారితుల ఖర్చు (సెక్షన్ 80 డిడి) :** మానసిక / శారీరక / వైకల్యము గల ఆధారితుల వైద్యం, నిర్వహణ పోషణకై చేసిన ఖర్చులను రూ.75,000/-ల వరకు మినహాయింపు లభిస్తుంది. తీవ్ర వైకల్యమైతే 1,25,000/-ల వరకు మినహాయింపు వర్తిస్తుంది.

**14. విద్యా ఋణం (సెక్షన్ 80ఇ) :** ఉద్యోగి, భార్య / భర్త, పిల్లల ఉన్నత చదువులకై తీసుకున్న అప్పుపై చెల్లించిన వడ్డీని ఆదాయంలో నుండి 8 సం॥ల వరకు లేదా అప్పు తీరే వరకు ఏది ముందైతే అప్పటివరకు మినహాయింపు వర్తిస్తుంది.

**15. సేవింగ్స్ ఖాతాలో నిల్వపైన వచ్చిన వడ్డీ మినహాయింపు (సెక్షన్ 80 టిటిఏ) :** పొదుపు ఖాతాలో నిల్వ ఉన్న సొమ్ముపై వచ్చిన వడ్డీ రూ.10,000/-ల వరకు మినహాయింపు ఉంటుంది.

**16. ఫిక్స్‌డ్ డిపాజిట్లు, ఆర్‌డిలపై వచ్చిన వడ్డీ మినహాయింపు (సెక్షన్ 80 టిటిబి) :** సీనియర్ సిటిజన్‌ల ఎఫ్‌డి మరియు ఆర్‌డిలపై వచ్చిన వడ్డీ గరిష్టంగా రూ.50,000/-ల వరకు మినహాయింపు కలదు.

### రెండవ విధానంలో పన్ను రేట్లు

పైన తెలిపిన మినహాయింపులు / తగ్గింపు అంశాలలో 1 నుండి 16 అంశముల వరకు మినహాయింపులన్నిటిని మొత్తం ఆదాయం నుండి తీసివేసిన తర్వాత మిగిలిన మొత్తం (పన్ను విధించదగిన ఆదాయం)నకు కింద తెలిపిన విధంగా పన్ను లెక్కించాలి.

| పన్ను విధించదగిన ఆదాయం | పన్ను |
|---|---|
| 2.5 లక్షల వరకు | లేదు |
| 2.5 లక్షల నుండి 5 లక్షల వరకు | 5% |
| 5 లక్షల నుండి 10 లక్షల వరకు | 12,500+5లక్షలు దాటిన ఆదాయంపై 20% |
| 10 లక్షలపైన | 1,25,000+10 లక్షలు దాటిన ఆదాయంపై 30% |

**గమనిక :**

ఈ విధానంలో 60 సం॥ల వయస్సులోపు వారికి 2.5 లక్షల వరకు 60 సం॥లు పైబడిన వారికి 3 లక్షల వరకు, 80 సం॥లపై బడిన వారిని 5 లక్షల వరకు పన్ను లేదు.

**పన్ను రిబేటు (సెక్షన్ 87ఏ) :** పన్ను విధించదగిన ఆదాయం 5 లక్షలలోపు ఉన్నట్లు యితే పై పట్టిక ప్రకారం లెక్కించిన పన్నులో గరిష్టంగా రూ.12,500/- వరకు రిబేటు ఇస్తారు.

**విద్యా సెస్సు :** రిబేటు పోను మిగిలిన పన్నుపై 4% వైద్య మరియు విద్యా సెస్సు విధించబడుతుంది.

VII **ఫారం 10ఇ (సెక్షన్ 89) :** గత సంవత్సరాలకు సంబంధించిన అరియర్స్ (డిఏ మరియు పిఆర్‌సి వంటివి) ఈ ఆర్థిక సంవత్సరంలో డ్రా చేసి యున్నచో ఆ సంవత్సరాలకు సంబంధించిన మొత్తమును ఆయా సంవత్సరాలలో చూపిస్తూ ఫారం 10ఇ సమర్పించి పన్ను మినహాయింపు పొందవచ్చు.

**పన్ను చెల్లించవలసిన విధానం :** డ్రాయింగ్ అధికారులు రాబోవు సంవత్సర కాలానికి ముందుగానే చెల్లించవలసిన పన్నును అంచనా వేసి, ప్రతినెలా జీతపు బిల్లులో మినహాయించాలి. ప్రతి మూడు నెలలకు ఒకసారి ఆ క్వార్టర్‌కు చెల్లించిన పన్ను వివరాలను ఆన్‌లైన్‌లో ఫారం 24Q సమర్పించాలి. మార్చి, ఏప్రిల్, మే మాసముల జీతాల బిల్లులో మినహాయించిన పన్నును జులై 31లోపు, జూన్, జులై, ఆగష్టు మాసముల జీతాల బిల్లులో మినహాయించిన పన్నును అక్టోబర్ 31లోపు, సెప్టెంబరు, అక్టోబర్, నవంబర్ నెలల జీతాల బిల్లులో మినహాయించిన పన్నును జనవరి 31లోపు డిసెంబర్,జనవరి, ఫిబ్రవరి మాసం జీతపు బిల్లులో మినహాయించిన పన్నును మే 15లోపు 24Q ఆన్‌లైన్‌లో సమర్పించాలి. ఇది పూర్తిగా డ్రాయింగ్ అధికారుల బాధ్యత.

## వాట్సాప్ ఫోటోలు పంపవద్దు

"ఐక్యఉపాధ్యాయ" కార్యక్రమాల ఫోటోలను వాట్సాప్‌లో పంపి స్తున్నారు. ఆ ఫోటోలు తక్కువ రిజల్యూషన్ ఉండటం వలన ప్రచురించడం ఇబ్బందిగా ఉంది. కావున కెమేరా ఫోటోలను మెయిల్ ద్వారా పంపగలరు. **– సంపాదకవర్గం**

(6వ పేజీ తరువాయి)

## సావిత్రీబాయిపూలే

దీనిలో బాలికలు77.2 శాతంగా ఉంది. బాలికలు నమోదు శాతం 5 కి పెరిగింది. తక్షణం ఉపాధ్యాయ పోస్టులను రిక్రూట్ చేయాల్సిన అవసరం ఉంది కానీ రాష్ట్రప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేసే పరిస్థితిలో లేదు. పాఠశాల విద్య నైపుణ్యాలు పెంచటం కోసం SALT (supporting Andhra's learning Transformating) అనే ప్రాజెక్టు నిమిత్తం ప్రపంచబ్యాంకు నుండి 1876 కోట్ల రూపాయలు రుణం తీసుకుంది . ప్రపంచ బ్యాంకు ఒప్పందంలో భాగంగా ఉపాధ్యాయ పోస్టులు రిక్రూట్ చేయటం నిషేధించబడింది. ఇది బాలిక విద్య కు తిరోగమన దిశే అవుతుంది.

**CBSC సిలబసు అమలు :** ఇప్పటివరకు ఉన్నత పాఠశాలలో బోధనా మాధ్యమం ఆంగ్లము, మాతృభాషల్లో సమాంతరంగా కొనసాగుతూ వస్తోంది. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఎనిమిదవ తరగతి నుండి CBSE సిలబస్ ప్రవేశపెడుతున్న కారణంగా ప్రతి పాఠశాలలో అంటే పూర్వ ప్రాథమిక పాఠశాల నుండి ఉన్నత పాఠశాల వరకు బోధనా మాధ్యమం ఆంగ్లంలో కొనసాగాలని ఉత్తర్వులు ఇచ్చింది. మేధావులు, విద్యావేత్తలు, సామాజిక విశ్లేషకులు మాతృభాషలోనే విద్య బోధన జరగాలని తెలియజేసిన హైకోర్టు కూడా సమాంతర ఐచ్ఛికాలతోనే విద్యాబోధన జరగాలని తీర్పు చెప్పినా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం విద్యా వ్యవస్థని పూర్తిగా గా కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలకు లోబడి భవిష్యత్తులో విద్యా వ్యవస్థ మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వానికి, ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే రీతిలో అడుగులు వేస్తోంది. ఈ విధమైన విద్యా విధానంలో వచ్చే పెను మార్పులు కారణంగా రాష్ట్రం లోని పేద, బడుగు, బలహీన, దళిత వర్గాలకు చెందిన బాలికలు విద్యకు దూరమయ్యే అవకాశం ఉంది. ఇలాంటి విద్యా విధానం లో మహిళా సాధికారత సాధ్యమా?గ్రామీణ ప్రాంత బాలికలకు మెరుగైన విద్యాబోధనకు కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు సెకండరీ స్థాయి విద్యార్థులకు ఏర్పాటు చేయడం జరిగింది. రాష్ట్రంలో 352 పాఠశాలలు కేంద్ర ప్రభుత్వ సహకారంతో నిర్వహిస్తున్నారు. ఇక్కడ కూడా బోధనకు ఉపాధ్యాయులు కొరత, నిధులు సకాలంలో విడుదల కాకపోవడం లాంటి సమస్యలున్నాయి. ఇవే కాదు ఆదర్శ పాఠశాలలు, గిరిజన సంక్షేమ పాఠశాలలు ఉపాధ్యాయుల కొరత తో సమస్యల నిలయాలుగా నే ఉన్నాయి. మరి బాలిక విద్య సాధించగలమా? భేటి బచావో భేటి పఢావో అనే నినాదం పత్రికలకే పరిమితమా ?

**సావిత్రిబాయి పూలే జయంతి నాడు ప్రభుత్వ ఉపాధ్యాయులకు పురస్కారాలు అందజేస్తోంది అది మంచి పనే కానీ ...**

1. బాలబాలికలకు సమాన ,ఆధునిక ,శాస్త్రీయ దృక్పథంతో ఉన్న విద్యనూ అందించాల్సి ఉంది.
2. లింగ,కుల,మత వివక్షత లేని విద్యా ప్రణాళిక చేయాల్సి ఉంది.
3. లింగ సమానత్వం (Gender equality) ఆడ మగ భేదం లేని పాఠ్యాంశాలు విద్యార్థులకు ప్రాథమిక స్థాయి నుంచి అందించాల్సి ఉంది.
4. బాలికలకు ఆత్మరక్షణ విద్యలు ప్రాథమిక స్థాయి నుంచి నిర్బంధంగా ప్రవేశపెట్టాల్సి ఉంది.
5. మైనారిటీ గిరిజన పేద బడుగు బలహీన దళిత వర్గాల విద్యార్థులకు ముఖ్యంగా బాలికల విద్యకు ఎక్కువ నిధులు కేటాయించాల్సి ఉంది.

ఇవన్నీ ఇవ్వటమే మనం సావిత్రిబాయి పూలే కు ఇచ్చే నిజమైన ఘన నివాళి అవుతుంది. ☯

(10వ పేజీ తరువాయి)

## ఉద్యమ నిర్మాణంలో అలుపెరుగని మైనేని

సహచరుల, కార్యకర్తల లోపాలను ఎత్తిచూపే సందర్భంలో సున్నితమైన పదజాలాన్ని ఉపయోగించేవారు. "కార్యకర్త పొరపాటును అర్థం చేసుకొని సవరించుకొనడానికి మందలింపు సున్నితంగా ఉండాలి కానీ కటువుగా ఉండకూడదు. పరుషపదజాలం ఉపయోగిస్తే తన అహం దెబ్బతిన్నట్లుగా భావించి తన తప్పును కప్పి పుచ్చుకొనేందుకు ప్రతి విమర్శకు పూనుకొంటాడు తప్ప ఆత్మ విమర్శ చేసుకోడు." అంటారు మైనేని. అలాగే తన పొరపాట్లను, లోపాలను ఎవరు ఎత్తిచూపినా సవరించుకొనేవారు.

**ఇతర ప్రజాసంఘాలతో సంబంధాలు :** సాంస్కృతిక కళారూపాల పట్ల మైనేనికి అమితమైన ఆసక్తి. ప్రజా నాట్యమండలి కార్యక్రమాలు ఎక్కడ జరుగుతూ ఉన్నా హాజరయ్యేవారు. ప్రేక్షకపాత్రకే పరిమితం కాకుండా వారికి సహాయ సహకారాలందించేవారు. విద్యార్థి, యువజన, మహిలా సంఘాల కార్యకర్తలతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉండేవారు. ఆయా సంఘాల సమస్యలపై వారితో చర్చించి కరపత్రాలు, పత్రికల రూపకల్పనలో సహకరించేవారు. జనవిజ్ఞాన వేదిక ప్రారంభకాలంలో ఆ సంస్థ అభివృద్ధికి సూచనలు, సహకారం అందించే పనిచేసారు.

**ఉన్నత వ్యక్తిత్వం :** యుటిఎఫ్ ప్రథమ మహాసభలు రాజమండ్రిలో జరుగుతున్న సందర్భంలో మైనేని ఒక జెండా గేయం వ్రాసి రికార్డు చేసి పాడించారు. అదే సందర్భంలో కడలి గంగిశెట్టి ఒక గేయం వ్రాసి గానం చేసారు. రెండింటిలో దేనిని అధికార పతాక గేయం చేయాలనే చర్చవచ్చినప్పుడు గంగిశెట్టి గారు వ్రాసిన గేయమే అన్ని విధాలా మిన్నగా ఉందని, దానినే పతాక గేయం చేయాలని ప్రతిపాదించి ఇతరుల ఔన్నత్యాన్ని గుర్తించిన మహనీయుడు మైనేని.

**ఉద్యమ బాధ్యతలలోనే అంతిమ శ్వాస :** నిర్విరామ కృషి కారణంగా ఆరోగ్యం క్షీణించిన పరిస్థితులలో కూడా 1990 జనవరి 7,8.9 తేదీలలో పండితులకు ప్రమోషన్ స్కేలుకు అవసరమైన పరీక్షల కోసం శిక్షణా తరగతులలో బోధన, దానికోసం అంతకుముందు పదిరోజులు నోట్స్ తయారుచేయడం, అచ్చువేయించడం కోసం విశ్రాంతి లేకుండా పనిచేసారు. జనవిజ్ఞాన వేదిక తరపున సైన్స్ పత్రిక ప్రారంభించేందుకు ఏర్పాటుచేసిన సన్నాహక సమావేశానికి 11వ తేదీన నెల్లూరు వెళ్ళి తిరుగు ప్రయాణంలో రైలులోనే గుండెపోటుకు గురై 1990 జనవరి 12వ తేదీన మైనేని తుదిశ్వాస విడిచారు.

జీవితం తుదిశ్వాస వరకు అలుపెరగని పోరాటం సాగించిన మైనేని ఎంచుకొన్న ఆశయాలు గొప్పవి. తన ఆశయాల సాధన కోసం ఆయన ఎంచుకొన్న మార్గం, చేసిన కృషి ఆదర్శ ప్రాయమైనది. ఐక్య ఉపాధ్యాయ ప్రధాన సంపాదకునిగా, అభ్యుదయ రచయితగా ఉద్యమాన్ని సాహిత్యంతో మేళవించి కార్యకర్తలను చైతన్యపరచిన ఉద్యమనేత మైనేని. అందుకే ఆయన వర్ధంతి సభలను అభ్యుదయ సాహిత్య సదస్సులుగా నిర్వహించడం సముచితంగా ఉంటుంది. ☯

# మన బడి

**జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల**
**ఐలవరం, భట్టిప్రోలు (మం), గుంటూరు జిల్లా**

మన రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు అద్భుతంగా పనిచేస్తూ ఎంతోమంది భావిపౌరులకు ఉన్నత విలువలతో, మంచి విద్యా ప్రమాణాలతో సమాజానికి అందిస్తూ ఉన్నప్పటికీ, ప్రైవేట్ పాఠశాలల ప్రచార హోరులో కనిపించక వినిపించక పోవటం, పాలకులు తగు ప్రచారాన్ని కల్పించకపోవడం వలన ఆ పాఠశాలలో జరుగుతున్న కృషి కనపడటం లేదు. అందువలన కొన్ని పాఠశాలలైన పాఠకుల ముందుకు తీసుకోవాలని తద్వారా అన్ని పాఠశాలలకు స్ఫూర్తినివాలనే ప్రయత్నంలో ఈ శీర్షికన ప్రారంభిస్తున్నాం.




గుంటూరు జిల్లా భట్టిప్రోలు మండలం ఐలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల కృషి, గ్రామస్థుల, దాతల సహకారంతో ప్రగతి పథంలో దూసుకెళుతోంది. 1981లో అప్పటి స్థానిక శాసన సభ్యులు కొరటాల సత్యనారాయణ (సిపిఎం) చొరవతో, స్థల దాత అందె వరదయ్య సహకారం, గ్రామ పెద్దల సమిష్టి ఆలోచనల వలన ప్రాథమికోన్నత పాఠశాల ఉన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ అయింది. నాటి నుండి నేటి వరకు ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్ది ఉత్తమ పౌరులుగా సమాజానికి అందించింది.

ఈ పాఠశాలలో ప్రస్తుతం 565మంది విద్యార్థినీ విద్యార్థులు న్నారు. ఇరవైరెండుమంది బోధన, ముగ్గురు బోధనేతర సిబ్బంది ఉన్నారు. విద్యార్థులకు పాఠశాలతోపాటు సహపాఠ్యాంశాలలో కూడా తర్ఫీదునిస్తున్నారు.



ఈ గ్రామంలో ఎక్కువమంది నేత వర్గానికి చెందినవారు, వ్యవసాయ కూలీలు ఉన్నారు. వారు తమ పిల్లల్ని క్రమం తప్పకుండా బడికి పంపిస్తూ ఉపాధ్యాయులకు సహకరిస్తున్నారు. అలాంటి దిగువ మధ్య తరగతి కుటుంబాల నుండి వచ్చిన పిల్లలు నేడు దేశ, విదేశాల లోని ఉపాధ్యాయులతో, విద్యార్థులతో ఇంగ్లీష్‌లో అనర్గళంగా సంభాషణ జరుపుతున్నారు. పాఠశాలలో ప్రతిరోజు స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు జరుగుతున్నాయి. స్కైప్, జూమ్‌ల ద్వారా వీరు సంభాషణ చేస్తున్నారు. 2017 నుండి ఈ పాఠశాలలో ఈ కార్యక్రమం జరుగు తోంది. ఆంగ్ల ఉపాధ్యాయుడు పి.హరికృష్ణ కృషి, నిరంతర శ్రమ వలన ఇది సాధ్యపడుతోంది. విద్యార్థులను ఆయన కమ్యూనికేషన్ స్కిల్స్‌తో ప్రోత్సహిస్తున్నారు. ఇంగ్లీష్‌లో వెనుకబడిన విద్యార్థుల కోసం రాయల ఆంగ్లో తెలుగు ప్రైమరీ బుక్ ద్వారా నేర్పిస్తున్నారు.

విద్యార్థులు 'పెన్‌పాల్' విధానం ద్వారా ఇతర దేశాల విద్యార్థులతో ఉత్తరాల ద్వారా ఇరువైపులా పరిస్థితులను పంచుకుంటున్నారు. దీని ద్వారా రైటింగ్ స్కిల్స్ పెరుగుతున్నాయి. ఈ ఉత్తరాలను పాడ్‌లెట్ ప్లాట్‌ఫారం ద్వారా పంపిస్తున్నారు. అంతేకాదు ఇరువైపులా బహుమతులు పంచుకుంటున్నారు. తద్వారా విద్యార్థులలో రైటింగ్ స్కిల్స్ పెరగడమే కాకుండా సామాజిక సంబంధాలు కూడా పెరుగు తున్నాయి. ఒమిక్రాన్ పుట్టుకగా భావిస్తున్న దక్షిణాఫ్రికాలోని ఉపాధ్యాయులతో ఈ పాఠశాల విద్యార్థులు నేరుగా సంభాషించి దానికి సంబంధించిన అనేక విషయాలు తెలుసుకున్నారు. ఈ విధంగా గ్రామీణ విద్యార్థులలో ఇంగ్లీష్‌పై పట్టు సాధించే విధంగా కృషి చేస్తున్న ఆంగ్ల ఉపాధ్యాయుడు హరికృష్ణ అభినందనీయులు. ఈ గ్రామానికి ఐలవరం నుండేకాక దాని దగ్గరలో ఉన్న 6 గ్రామాల నుండి విద్యార్థులు ఈ పాఠశాలకు వస్తున్నారు.



ఈ పాఠశాలలో మరొక ఉపాధ్యాయిని కె.దాదెమ్మ. ఈమె హిందీ ఉపాధ్యాయిని. 565మంది విద్యార్థులకు ఒకే హిందీ ఉపాధ్యాయినీ వున్నా చిరునవ్వుతో విద్యార్థులకు పాఠాలు బోధించడమే కాకుండా ఇతర అంశాలలో కూడా వారికి తర్ఫీదునిస్తున్నారు. విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలలో శిక్షణనిస్తూ వారి మానిసికోల్లాసానికి దోహద పడుతున్నారు. అంతేకాదు 100మంది విద్యార్థులతో ఎన్‌సిసి ఆర్మీవింగ్ నిర్వహిస్తున్నారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న ఈ ఉపాధ్యాయిని కృషిని ప్రధానోపాధ్యాయులు, గ్రామస్తులు అభినంది స్తున్నారు. ప్రధానోపాధ్యాయులు, తోటి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయుల ప్రోత్సహంతోనే ఈ కార్యక్రమాలు నిర్వహించగలుగుతున్నామంటు న్నారు దాదెమ్మ.

గతంలో ఈ పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా పనిచేసిన వాసుదేవరావు వేసిన పునాది నేటి ప్రధానోపాధ్యాయుడు కాటూరు లక్ష్మీనారాయణ గారి వరకు జరిగిన అవిరళ కృషి ఈ పాఠశాలను ఈ స్థాయిలో నిలబెట్టింది.




ఈ పాఠశాలలో ఎన్.ఎం.ఎం.ఎస్.కు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. ఇప్పటివరకు 140మంది విద్యార్థులు ఈ స్కాలర్‌షిప్ గెలుచుకున్నారు. ఈ సంవత్సరం కూడా 25మంది విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. ఇప్పటిదాకా ఈ పాఠశాలలో 56మంది విద్యార్థులు ట్రిపుల్ ఐటిలో సీటు సాధించారు.

పాఠ్యాంశాలతోబాటు ఆటల్లోనూ ఈ పాఠశాల విద్యార్థులు రాణించడం విశేషం. కబడ్డీ, బాల్ బాడ్‌మింటన్, కోకో ముఖ్యంగా ఆడుతున్నారు. జిల్లా స్థాయిలో రాణించారు. షూటింగ్ బాల్‌లో జాతీయ స్థాయిలో రాణించారు. రబ్బీలో జిల్లాస్థాయి బహుమతులు అందుకున్నారు.

చదువు, ఆటలతోపాటు ఇతర అంశాలపై కూడా ఈ పాఠశాల విద్యార్థు లు ప్రతిభ చూపిస్తున్నారు. క్విజ్, వ్యాసరచన పోటీల్లో జిల్లా స్థాయి వరకు వెళ్ళారు. కొన్ని అంశాలలో జిల్లా స్థాయిలో బహుమతులు సాధించారు.



పాఠశాల అభివృద్ధి చెందడంలో గ్రామస్థుల సహకారం ఎంతో ఉంది. చదువు, ఆటలలో రాణించడం, ఆంగ్లంలో తమ పిల్లలు విదేశాల స్థాయిలో ఎదగటం చూసిన గ్రామస్థులు పాఠశాల ప్రగతికి సహకారం అందిస్తున్నారు. ఆట వస్తువు లు ఇతర మెటీరియల్ కోసం ఆర్థిక సహకారం అందిస్తున్నారు.

ఈ గ్రామంతో సంబంధం ఉన్న మంగళగిరిలోని దామర్ల శివ రామకృష్ణ రామ సీతమ్మ సేవా ట్రస్ట్‌వారు ఈ పాఠశాలలో జరుగుతున్న కృషిని చూసి ఆట వస్తువులు, షూ, బట్టలు కొరకు రూ.40,000/-లు, డిపిఆర్ గది కొరకు 80వేల రూపాయలు విరాళంగా అందించారు. మెడికల్ క్యాంప్‌కు సహకారం అందిస్తున్నారు. అవసరమైన విద్యార్థులకు కళ్ళజోళ్ళు పంపిణీ చేసారు.

నాబార్డ్ క్రింద నాలుగు లక్షలు మంజూరు అయినాయి. టాయిలెట్స్, గ్రీన్‌బోర్డ్, కరెంటు, ఫర్నిచర్ తదితర సౌకర్యాల కోసం మొత్తం 89 లక్షలు మంజూరయినాయి. ప్రస్తుతం ఆ సొమ్ముతో పని జరుగుతోంది. ఆట స్థలం మెరుగుకోసం మరింత సహకారం అవసరం.

మధ్యాహ్న భోజన నిర్వహణ కూడా బాగుంది. నిష్ణాతులైన వ్యక్తుల చేత మోటివేషన్ క్లాసులు ఇప్పిస్తున్నారు. మాక్ అసెంబ్లీ, స్టూడెంట్ పోలీస్ కాప్స్ కార్యక్రమం నిర్వహించడం, గణిత, సైన్స్ దినోత్సవాలు నిర్వహించడంలోను ఈ పాఠశాల ఉపాధ్యాయులు గణనీయంగా కృషి చేస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారు.

ప్రభుత్వ నిర్ణయం కారణంగా 3,4,5 తరగతుల విద్యార్థులు 105మంది ప్రాథమిక పాఠశాల నుండి ఈ పాఠశాలకు వచ్చారు. కాని ఉపాధ్యాయులు ఇద్దరినే కేటాయించడం విచారకరం.

పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాటూరి లక్ష్మీనారాయణ పాఠశాల గురించి వివరిస్తూ ఉపాధ్యాయులు చక్కటి సహకారం అందిస్తున్నారని గ్రామస్తులు, దాతల ప్రోత్సహంతోనే ఈ విధంగా ఈ పాఠశాలను తీర్చి దిద్దగలుగుతున్నామని అన్నారు. ప్రతి సంవత్సరం విద్యార్థుల సంఖ్య పెరుగుతూనే ఉందని అన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో జ్ఞానానికి కొదవలేదని, ప్రోత్సహిస్తే అద్భుతాలు చేయగలరని నిరూపించారు. ఇలాంటి పాఠశాలలు ప్రభుత్వ విద్యారంగంలో ఉండటం అందరికీ గర్వకారణం. ☯



# రాష్ట్ర చరిత్రలో అత్యంత నష్టదాయకమైన 11వ పిఆర్‌సి

కె.ఎస్.ఎస్.ప్రసాద్
రాష్ట్ర ప్రధానకార్యదర్శి

రాష్ట్ర చరిత్రలో మొట్టమొదటిసారిగా ఇంటీరియమ్ రిలీఫ్‌కంటే తక్కువ ఫిట్‌మెంట్‌తో వేతన సవరణ జరగబోతున్నది. వాస్తవ తేదీకి 42 నెలల తర్వాత ప్రభుత్వం వేతన సవరణ ప్రకటించింది. ఈ పిఆర్‌సి వల్ల ఉద్యోగులకు ఒరిగిందేమిటో, నష్టమేమిటో ప్రతి ఒక్కరూ అధ్యయనం చేయాలి.

**అశుతోష్ మిశ్రా కమిటీ ఏర్పాటు**

పిఆర్‌సి కమీషన్‌ల ఏర్పాటు, కమీషన్ రిపోర్టులు అందజేయడంలో జరుగుతున్న జాప్యాల కారణంగా ప్రతి సందర్భంలోనూ సకాలంలో పిఆర్‌సి అమలు కాక ఉద్యోగులు నష్టపోయే పరిస్థితి. ఈ దఫా అలా జరగకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరిన మీదట జిఓ ఎంఎస్ నం.77, తేదీ.28.05.2018 ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రపు 11వ వేతన సవరణ సంఘం శ్రీ అశుతోష్ మిశ్రా, రిటైర్డ్ ఐఏఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటైంది. ఈ కమీషన్ గత కమీషన్లకు భిన్నంగా రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో పర్యటించి ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల నుండి వారి సమస్యలతోబాటు పిఆర్‌సిపై అభిప్రాయాలను సేకరించింది.

**27% ఐ.ఆర్. ప్రకటన**

పిఆర్‌సి కమీషన్ సిఫార్సు ప్రకారం 01.04.2019 నుండి ఐ.ఆర్. 20% ప్రకటిస్తూ గత ప్రభుత్వం జిఓ జారీ చేసింది. అయితే ఆనాడు పాదయాత్రలో ఉన్న నేటి ముఖ్యమంత్రి తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 20% బదులు 27% ఐ.ఆర్. ఇస్తామని, మంచి పిఆర్‌సిని అతి త్వరలో అమలు చేస్తామని, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని, సిపిఎస్ రద్దు చేస్తామని హామీ ఇవ్వడంతో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఆయన పట్ల ఆకర్షితులయ్యారు. ప్రభుత్వం ఏర్పడగానే ఇచ్చిన హామీ మేరకు 27% ఐ.ఆర్. ప్రకటించటంతో ముఖ్యమంత్రి మంచి పిఆర్‌సి ఇవ్వబోతున్నారని అందరూ ఆశించారు.

**కమిటీతో కాలయాపన**

ఆర్‌టిసి ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ వారిని కూడా కలుపుకొని పిఆర్‌సి ప్రతిపాదనలను తయారు చేయాలని ప్రభుత్వం ఆదేశించడంతో పిఆర్‌సి రిపోర్టు ఆలస్యమైంది. ఇదే సమయంలో కమీషన్ కాలాన్ని కూడా పదే పదే పొడిగిస్తూ పోవడంతో విసుగెత్తిన పిఆర్‌సి కమీషనర్ 04.10.2020న తన ప్రతినిధి ద్వారా రిపోర్టును ప్రభుత్వానికి అప్పగించి తప్పుకున్నారు.

అశుతోష్ మిశ్రా కమిటీ రిపోర్టు అప్పగించేయడంతో విధి పరిస్థితుల్లో ప్రభుత్వం పిఆర్‌సి కమీషన్ రిపోర్టు పరిశీలించేందుకు ప్రభుత్వ ప్రధానకార్యదర్శి ఆధ్వర్యంలో 6గురు ఐఏఎస్ అధికారులతో కమిటీ ఏర్పాటు చేసింది. కాలం గడిచేకొద్ది వాయిదాలు వేస్తూ ఉండడంతో ఉపాధ్యాయులు ఉద్యమబాట బట్టారు.

2021 అక్టోబర్ 29న రాష్ట్ర విభజన తర్వాత మొదటి సారిగా జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసారు. పిఆర్‌సి రిపోర్టు విడుదల చేసి సంఘాలతో చర్చిస్తామన్న హామీ నెరవేర్చక పోవడంతో జేఏసిల ఐక్యవేదిక ఉద్యమ కార్యాచరణ చేపట్టడం జరిగింది. దీనితో ప్రభుత్వం పిఆర్‌సి కమీషన్ రిపోర్టుపై అధికారుల కమిటీ అభిప్రాయాలు కలగలిపి పాక్షికంగా రిపోర్టును విడుదల చేసింది.

**కమీషన్ రిపోర్టులో ఏముంది? అధికారుల కమిటీ ఏమి చెప్పింది.?**

1. **పే స్కేల్స్ :** ప్రస్తుతమున్న 32 గ్రేడ్లను కొనసాగిస్తూ 81 బదులుగా 83 స్టేజీలతో కనిష్ట వేతనం రూ.20,000లు, గరిష్టంగా రూ.1,79,000లు ఉండే విధంగా మాస్టర్ స్కేల్‌ను రూపొందిం చారు. ఇంక్రిమెంట్ రేటు 3% నుండి చివరి దశలో 2.34% ఉండేటట్లుగా స్కేల్ తయారు చేయడం జరిగింది. అధికారుల కమిటీ ఈ సిఫార్సును అంగీకరించింది.

**మాస్టర్ స్కేల్ :** 20000-600-21800-660-23780-720-25940-780-28280-850-30830-920-33590-990-36560-1080-39800-1170-43310-1260-47090-1350-51140-1460-55520-1580-60260-1700-65360-1830-70850-1960-76730-2090-83000-2240-89720-2390-96890-2540-104510-2700-112610-2890-121280-3100-130580-3320-140540-3610-154980-3900-170580-4210-179000.

2. **ఫిట్‌మెంట్ :** ఐ.ఎల్.ఓ. నిబంధనలకు అనుగుణంగా 01.07.2018 నాటికి నిత్యావసర వస్తువుల ధరలను దృష్టిలో పెట్టుకొని కమీషన్ 23% ఫిట్‌మెంట్ ప్రతిపాదించింది. అయితే రాష్ట్ర ప్రభుత్వం 27% ఇంటిరియమ్ రిలీఫ్ చెల్లిస్తున్నందున దానినే ఫిట్‌మెంట్‌గా ఇవ్వాలని కమీషన్ పేర్కొంది. అయితే, అధికారుల కమిటీ మాత్రం ప్రభుత్వ ఆర్థిక పరిస్థితిని సాకుగా చూపుతూ కేంద్ర 7వ వేతన సవరణ సంఘం ఇచ్చిన విధంగా 14.29% ఫిట్‌మెంట్‌గా ఇవ్వాలని అధికారుల కమిటీ ప్రభుత్వానికి సూచించింది.

3. **పిఆర్‌సి అమలు తేదీ :** 01.07.2018 నుండి పిఆర్‌సి అమలు చేయాలని, మానిటరీ బెనిఫిట్ తేదీ ప్రభుత్వం నిర్ణయిస్తుందని కమీషన్ పేర్కొంది. అయితే అధికారుల కమిటీ 01.07.2018 నుండి పిఆర్‌సి అమలును సమర్థిస్తూనే 01.10.2022 నుండి మానిటరీ బెనిఫిట్ ఇవ్వాలని నిర్ణయించింది. ఇంటీరియమ్ రిలీఫ్ చెల్లిస్తున్నందున ఇక అరియర్లు చెల్లించనవసరం ఉండదని చెప్పింది.

4. **కరువు భత్యం :** పిఆర్‌సిలో వేతన సవరణను నిర్ణయించేటప్పుడు 01.07.2018కి గల డిఏను విలీనం చేయాలని కమీషన్ పేర్కొంది. 01.01.2019 నుండి కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే ప్రతి 1% డిఏకు 0.91 చొప్పున గణించాలని కమీషన్ పేర్కొంది. అధికారుల కమిటీ ఈ సిఫారసును అంగీకరించింది.

5. **ఇంటి అద్దె అలవెన్స్ :** 2015 పిఆర్‌సిలో అమలు ఉన్న ఇంటి అద్దె అలవెన్సు రేట్లు 12%, 14.5%, 20% కొనసాగిస్తూనే 10 లక్షల జనాభా దాటిన పట్టణాల్లో 22%, రాష్ట్ర విభజన జరిగిన తర్వాత హైదరాబాద్ నుండి తరలివచ్చిన ఉద్యోగులకు 30%, ఇంటి అద్దె అలవెన్సు చెల్లించాలని కమీషన్ పేర్కొంది. అలాగే 8% అడిషనల్ హెచ్ఆర్ఏ కూడా చెల్లింపుకు సిఫారసు చేసింది.

అయితే అధికారుల కమిటీ 5 లక్షలలోపు జనాభాకు 8%, 5 నుండి 50 లక్షలలోపు జనాభాకు 16%, 50 లక్షలు పైబడి నాభా కలిగిన నగరానికి 24% ఇంటి అద్దె అలవెన్సు చెల్లించాలని సిఫాసులు చేసింది. హెచ్ఆర్ఏ మార్పు వల్ల ఉద్యోగికి నష్టం జరిగినట్లతే సదరు మొత్తాన్ని పర్సనల్ పేగా పరిగణించాలని చెప్పింది.

6. **సెలవు సౌకర్యాలు :** నాన్ టీచింగ్ మహిళా సిబ్బందికి 5రోజులు అదనపు క్యాజువల లీవు మంజూరు చేయాలని సిఫారసు చేశారు. చైల్డ్‌కేర్ లీవు 60 రోజుల నుండి 180 రోజులకు పొడిగించారు. దత్తత తీసుకున్న మహిళా ఉద్యోగులకు 180 రోజుల చైల్డ్ అడాప్షన్ లీవు, ఒంటరి పురుష ఉద్యోగులకు 15రోజులు పెటర్నిటీ లీవు సిఫారసు చేసారు. వికలాంగులకు, హై రిస్కు వార్డులో పనిచేస్తున్న నర్సింగ్ సిబ్బందికి 7 రోజులు స్పెషల్ క్యాజువల్ లీవు అదనంగా సిఫారసు చేసారు. ఎక్స్‌గ్రేషియా అలవెన్స్ రేట్లు రివైజ్ చేసారు. అధికారుల కమిటీ ఈ సిఫార్సులను అన్నిటిని ఆమోదించింది.

7. **పెన్షనరీ బెనిఫిట్స్ :** గ్రాట్యుటీ 12లక్షల నుండి 16 లక్షలకు పెంపుదల చేయాలని సిఫారసు చేసారు. కనీస పెన్షన్ రూ.10,000 లుగా నిర్ణయించారు. చనిపోయిన పెన్షనర్లకు దహన ఖర్చులు రూ.20,000లు చెల్లించాలని నిర్ణయించారు.

8. **వర్క్‌చార్జ్‌డ్ ఉద్యోగులు :** ఫుల్‌టైమ్ కంటింజెంట్, డైలీవేజ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు కనీస వేతనం రూ.20000లతో పాటు డిఏ కూడా చెల్లిస్తారు.

9. **ఇతరములు :** పిఆర్‌సి కమీషన్‌తోబాటు అధికారుల కమిటీ కూడా అడ్వాన్స్ ఇంక్రిమెంట్లు, స్పెషల్ పేలు ఇవ్వనవసరం లేదని నిర్ణయించారు. బ్యాంకులతో టైయప్ కావడం ద్వారా లోన్లు, అడ్వాన్సులు ఇచ్చే విధానాన్ని అమలు చేయాలని, పెన్షన్ల మెడికల్ అలవెన్స్ రూ.500లకు పెంపుదల చేయాలని, చనిపోయిన ఉద్యోగులకు దహన ఖర్చులు రూ.20000లకు పెంపుదల చేయాలని నిర్ణయించారు.

అధికారుల కమిటీ సిఫారసులు ఉద్యోగులకు నష్టదాయకంగా ఉండడంతో జేఏసి ఐక్యవేదిక అధికారుల సిఫారసులను ప్రక్కన బెట్టాలని, ముందుగా పిఆర్‌సి కమిటీ రిపోర్టు విడుదల చేసి కమీషన్ సిఫారసులను మాత్రమే అమలు చేయాలని, ఫిట్‌మెంట్ విషయంలో ముఖ్యమంత్రితోనే చర్చలు ఏర్పాటు చేయాలని పట్టుబట్టింది.

**ముఖ్యమంత్రితో చర్చలు**

పిఆర్‌సి రిపోర్టు విడుదల చేయాలని, ముఖ్యమంత్రి సమక్షంలోనే చర్చలు జరపాలని జేఏసి ఐక్యవేదిక పదే పదే కోరినమీదట 2022 జనవరి 6వ తేదీన ముఖ్యమంత్రి సమక్షంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఆర్థిక శాఖ అధికారులతో సమావేశం ఏర్పాటు చేయబడింది. ఈ సమావేశంలో ముందుగా ఆర్థిక శాఖ అధికారులు రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల మీద పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. తరువాత ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితులపై అధికారులు చెప్పిన వాదనను సమర్థిస్తూనే, ఇవ్వాలని ఉన్నా 14.29% ఫిట్‌మెంట్ తప్ప అదనంగా ఇచ్చే పరిస్థితి లేదని, అయినా 2,3 రోజుల్లో పిఆర్‌సిపై మరోసారి సమావేశమవు దామని ముగించారు.

**నాటకీయంగా ఫిట్‌మెంట్ ప్రకటన**

2,3 రోజుల్లో నిర్ణయం తీసుకుందామన్న ముఖ్యమంత్రి మరుసటి రోజునే అనగా జనవరి 7వ తేదీన మరల జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసారు. అయితే ఈ సమావేశంలో చర్చలు ఉండవని, ముఖ్యమంత్రి మాత్రమే నిర్ణయం ప్రకటిస్తారని చెప్పారు.

అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఆర్థిక శాఖతో పలుమార్లు చర్చించాని, ఆర్థికశాఖ 14.29% మించి ఇవ్వవద్దని చెప్పినప్పటికీ ఉద్యోగులందరినీ తన కుటుంబ సభ్యులుగా భావిస్తున్నానని పేర్కొంటూ పిఆర్‌సి తదితర అంశాలపై తన నిర్ణయాన్ని ప్రకటించారు.

★ కోవిడ్‌తో చనిపోయిన ఉద్యోగుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు జూన్ 30లోగా పూర్తి చేస్తారు.

★ ఎంప్లాయీ హెల్త్ స్కీమ్ మెరుగుగా అమలు చేసేందుకు ప్రభుత్వ ప్రధానకార్యదర్శి సమీర్ శర్మ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు - 2 వారాల్లో మెరుగైన పాలసీ.

★ సొంత ఇల్లు లేని ప్రభుత్వ ఉద్యోగులకు జగనన్న స్మార్ట్ సిటీలో 10% ప్లాట్లు రిజర్వ్ చేయడంతోబాటు 20% రిబేటు కూడా ఇస్తారు.

★ గ్రామ, వార్డు, సచివాలయ ఉద్యోగులకు జూన్ 30లోపు ప్రొబేషన్ డిక్లేర్ చేసి 01.07.2022 నుండి నూతన వేతన స్కేళ్ళు అమలు చేస్తారు.

★ ఉద్యోగుల పిఎఫ్, ఏపిజిఎల్ఐ, మెడికల్ రీయింబర్స్‌మెంట్, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, సరెండర్ లీవులు వంటి బకాయిలు ఏప్రిల్‌లోగా చెల్లిస్తారు.

★ పిఆర్‌సి అమలు చేసే నాటికి పెండింగ్ డిఏలు ఉండ కూడదు. ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న అన్ని డిఏలు జనవరి 2022 జీతాలతో చెల్లిస్తారు.

★ 01.07.2018 నుండి పిఆర్‌సి అమలు చేస్తారు. 01.04. 2020 నుండి మానిటరీ బెనిఫిట్ వర్తింపజేస్తూ 01.01.2022 నుండి నగదు రూపంలో చెల్లిస్తారు.

★ రెగ్యులర్ ఉద్యోగులతోబాటు పబ్లిక్ సెక్టార్, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు కూడా జనవరి 2022 నుండి నూతన స్కేళ్ళు అమలు చేస్తారు.

★ ఇకపై కేంద్ర వేతన స్కేళ్ళనే రాష్ట్రంలో కూడా అమలు చేస్తారు.

పై విషయాలన్నీ చెబుతూ చీఫ్ సెక్రటరీ ఆధ్వర్యాన ఉన్న కమిటీ 14.29% ఫిట్‌మెంట్‌నే సిఫారసు చేసినప్పటికీ మరో 9% పెంచుతూ 23% ఫిట్‌మెంట్ ఇస్తున్నామని నాటకీయంగా ప్రకటించారు.

**ఫిట్‌మెంట్ తగ్గింపుతో నష్టమెవరికి?**

రాష్ట్ర చరిత్రలో గతమెన్నడూ లేని విధంగా ఇచ్చిన ఐ.ఆర్. 27%కంటే తక్కువగా ఫిట్‌మెంట్ 23% ప్రకటించినందున ఉద్యోగులు ఒక స్టేజి కోల్పోనున్నారు. పెన్షనర్లకైతే ఫిట్‌మెంట్ తగ్గింపుతో తీవ్ర నష్టం కలుగనుంది.

**రెగ్యులర్ ఉద్యోగులు**

| 27% ఫిట్‌మెంట్‌తో | | 23% ఫిట్‌మెంట్‌తో | |
|---|---|---|---|
| బేసిక్ పే | : 38130 | బేసిక్ పే | : 38130 |
| డిఏ 30.392% | : 11588 | డిఏ 30.392% | : 11588 |
| ఫిట్‌మెంట్ 27% | : 10295 | ఫిట్‌మెంట్ 23% | : 8770 |
| **మొత్తం** | **: 60,013** | **మొత్తం** | **: 58,488** |
| **స్టేజి** | **: 60,260** | **స్టేజి** | **: 58,680** |

పెన్షనర్లు

| 27% ఫిట్‌మెంట్‌తో | | 23% ఫిట్‌మెంట్‌తో | |
|---|---|---|---|
| బేసిక్ పే | : 35755 | బేసిక్ పే | : 35755 |
| డిఏ 30.392% | : 10867 | డిఏ 30.392% | : 10867 |
| ఫిట్‌మెంట్ 27% | : 9654 | ఫిట్‌మెంట్ 23% | : 8224 |
| **మొత్తం** | **: 56,276** | **మొత్తం** | **: 54,846** |

**హెచ్ఆర్ఏ యధాతథంగా అమలు చేయకపోతే?**

01.07.2018 నాటికి వేతనం 38130, ఇంక్రిమెంట్ తేదీ అక్టోబరు అయితే

**2015 పిఆర్‌సిలో** 01.07.2018-38130, 01.10.2018 - 37160, 01.10.2019-40270, 01.10. 2020 - 41380, 01.10.2021- 42490.

**2021 పిఆర్‌సిలో** 01.07.2018 - 58680, 01.10.2018 - 60260, 01.10.2019-61960, 01.10. 2020 - 63660, 01.10.2021-65360.

01.07.2018న

| పాత స్కేలులో | | కొత్త స్కేలులో | |
|---|---|---|---|
| బేసిక్ పే | : 38130 | బేసిక్ పే | : 58680 |
| డిఏ 30.392% | : 11588 | డిఏ | : 0 |
| హెచ్ఆర్ఏ 12% | : 4576 | హెచ్ఆర్ఏ 8% | : 4694 |
| ఫిట్‌మెంట్ 27% | : 10295 | | |
| **మొత్తం** | **: 64,589** | **మొత్తం** | **: 63,374** |

01.01.2022న

| పాత స్కేలులో | | కొత్త స్కేలులో | |
|---|---|---|---|
| బేసిక్ పే | : 42490 | బేసిక్ పే | : 65360 |
| డిఏ 30.392% | : 22710 | డిఏ 20.02% | : 13085 |
| హెచ్ఆర్ఏ 12% | : 5099 | హెచ్ఆర్ఏ 8% | : 5229 |
| ఫిట్‌మెంట్ 27% | : 11472 | | |
| **మొత్తం** | **: 81771** | **మొత్తం** | **: 83,674** |

01.07.2018న

| పాత స్కేలులో | | కొత్త స్కేలులో | |
|---|---|---|---|
| బేసిక్ పే | : 38130 | బేసిక్ పే | : 58680 |
| డిఏ 30.392% | : 11588 | డిఏ | : 0 |
| హెచ్ఆర్ఏ 20% | : 7626 | హెచ్ఆర్ఏ 8% | : 4694 |
| ఫిట్‌మెంట్ 27% | : 10295 | | |
| **మొత్తం** | **: 67,639** | **మొత్తం** | **: 63,374** |

01.01.2022న

| పాత స్కేలులో | | కొత్త స్కేలులో | |
|---|---|---|---|
| బేసిక్ పే | : 42490 | బేసిక్ పే | : 65360 |
| డిఏ 30.392% | : 22710 | డిఏ 20.02% | : 13085 |
| హెచ్ఆర్ఏ 20% | : 8498 | హెచ్ఆర్ఏ 8% | : 5229 |
| ఫిట్‌మెంట్ 27% | : 11472 | | |
| **మొత్తం** | **: 85,170** | **మొత్తం** | **: 83,674** |

- 14.5%, 20% హెచ్ఆర్ఏ తీసుకునే వారికి ఈ పిఆర్‌సి నష్టం కలిగిస్తుంది. నగదు రూపేణా చెల్లింపు సమయంలో కూడా వేతనంలో తరుగుదల ఉంటుంది.

- 12% హెచ్ఆర్ఏ తీసుకునేవారికి నోషనల్ పీరియడ్ "నెగిటివ్" అవుతుంది. 01.04.2020 నుండి 31.12.2021 వరకు అరియర్ తగ్గుతుంది. కాని 01.01.2022 నుండి నగదు రూపేణా చెల్లింపు వచ్చేసరికి వేతనంలో పెరుగుదుల స్వల్ప మొత్తంలో ఉంటుంది.

++ ప్రభుత్వం అధికారుల ప్రతిపాదననే ఆమోదిస్తే రెగ్యులర్ ఉద్యోగులు అందరికీ నష్టదాయకంగానే వుంటుంది. ముఖ్యంగా పట్టణ ప్రాంతాలలో పనిచేసేవారికి అత్యంత నష్టదాయకం.

**రిటైర్మెంట్ వయస్సు పెంపు ఎవరికి ప్రయోజనం?**

గత పిఆర్‌సి సందర్భంగా ఉద్యోగుల రిటైర్మెంట్ వయస్సు 58 నుండి 60 సం॥లకు పెంపుదల చేస్తూ నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. రాష్ట్ర విభజన నేపథ్యంతోబాటు, కేంద్ర ప్రభుత్వం ఉద్యోగుల రిటైర్మెంట్ వయస్సు 60కు పెంచడంతో రాష్ట్ర ఉద్యోగులు కూడా పెంపుదల కోరుకున్నారు. కాని, నేడు ఉద్యోగులు కోరకుండానే ముఖ్యమంత్రి ఉద్యోగుల వయస్సు 60 నుండి 62 సం॥లకు పెంచుతున్నట్లు ప్రకటించారు. అయితే, ఉద్యోగ విరమణ వయస్సు పెంపుదల వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి తప్ప వేరెవరికీ ప్రయోజనం కలిగే పరిస్థితి లేదు. ఎందుకంటే

(1) 2 సం॥ల పాటు రిటైర్మెంట్లు ఉండవు. కనుక పెన్షన్ ప్రయోజనాలు ఎవరికీ చెల్లించనవసరం లేదు. దాదాపు 16000 కోట్లు రాష్ట్ర ఖజనాకు మిగులు ఏర్పడుతుంది.

(2) క్రొత్తగా ఖాళీలు ఏర్పడవు కనుక భర్తీ చేయనవసరం లేదు.

ఇదే సమయంలో (1) ఉద్యోగులెవరికీ ప్రమోషన్లు రావు. (2) ముఖ్యంగా నిరుద్యోగ యువతకు ఉపాధి కొరకకుండా పోతుంది.

**సిపిఎస్ రద్దు కాదా?**

అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సిపిఎస్ రద్దు చేస్తామని ఇచ్చిన హామీ $2^1/_2$ సం॥లు గడచినా ఎక్కడి గొంగళి అక్కడే అన్నట్లుంది. చివరగా నియమించిన కెఏ పండిట్ రిపోర్టు ఏమైందో ఎవరికీ తెలియదు. 2003 డిఎస్‌సి వారికి, పోలీసు సిబ్బందికి ఓల్డ్ పెన్షన్ స్కీమ్ వర్తింపుజేసే ఆలోచనే ప్రభుత్వానికి లేదు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్ర వాటా 10% నుండి 14%కు 01.04. 2019 నుండి పెంపుదలచేసినా, రాష్ట్ర ప్రభుత్వం ఏమీ తెలియనట్లు ఊరుకుంది. మరణించిన ఉద్యోగులు చెల్లించిన కాంట్రిబ్యూషన్ మొత్తం వారికి తిరిగి ఇవ్వవలసియుండగా ఆ ఊసే లేదు పైగా 6 నెలల నుండి ఉద్యోగుల ఖాతాలకు జమ చేయవలసిన ప్రభుత్వ వాటా జమ కాలేదు.

అధికారులైతే ఈ అంశం చర్చించడానికే ఇష్టపడడం లేదు. పైగా ముఖ్యమంత్రికి సాంకేతిక అవగాహన లేనందునే సిపిఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చారని ప్రభుత్వ సలహాదారు చెబుతున్నారు. చివరగా సిపిఎస్‌పై జూన్ 30 నాటికి ప్రకటన చేస్తారట. అంటే సిపిఎస్ రద్దు వట్టిమాటేనా?

**మిత్రులారా!**

ముఖ్యమంత్రి ప్రకటించిన పిఆర్‌సి ఇప్పటివరకు అమలు చేసిన పిఆర్‌సిలతో పోలిస్తే అత్యంత నష్టదాయకమైనదిగా చెప్పవచ్చు. వేతనాల తగ్గుదల ఒక మేరకు నష్టం. కాగా, ప్రభుత్వం ప్రకటించిన విధాన నిర్ణయాలు భవిష్యత్‌లో తీరని నష్టాన్ని కలిగిస్తాయి. గత రెండు పిఆర్‌సిలలో సాధించుకున్న విజయాలు తాజా పిఆర్‌సితో ఆవిరై "ఒకడుగు ముందుకు రెండడుగులు వెనక్కు" అన్న చందాన మనం నష్టపోతాం. అందుకే ఈ నష్టదాయక సిఫార్సులపై పోరాటం చేపట్టడమే మనముందున్న కర్తవ్యం.

**పోరాడుదాం.పోతే పోయేది ఏమీ లేదు బానిస సంకెళ్లు తప్ప**

# 11వ పిఆర్‌సి - యుటియఫ్ పాత్ర

2010 పిఆర్‌సిలో 39%, 2015 పిఆర్‌సిలో 43% ఫిట్‌మెంట్ సాధించడంలో యుటియఫ్ గణనీయమైన పోషించింది. ఫలితంగా ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు 2010లో దాదాపు 80%, 2015లో రెట్టింపు జీతాలు పెరిగాయి. ఈ రెండు పిఆర్‌సిలలో వేతనాల పెరుగుదల అందరికి సంతృప్తినిచ్చింది. పిఆర్‌సి రిపోర్టు ప్రభుత్వానికి అందజేయడంలో జాప్యం జరుగకుంటే 2015 పిఆర్‌సిలో కూడా మెరుగైన వేతనాలు పొందవచ్చని ఆశించారు.

ఉద్యోగ సంఘాల కోరిక మేరకు ఏర్పాటు చేసిన 11వ వేతన సవరణ సంఘం 01.04.2020 రిపోర్టు ప్రభుత్వానికి అందజేసింది. సంవత్సర కాలం తర్వాత 01.04.2021 చీఫ్ సెక్రటరీ ఆధ్వర్యాన 6గురు ఐఎఎస్ అధికారులతో కమిటీ ఏర్పాటు చేసారు. ఏప్రిల్ 8వ తేదీన పిఆర్‌సి కమీషన్ ఇచ్చిన రిపోర్టు విడుదలచేసి అమలు చేయాలని యుటియఫ్ చీఫ్ సెక్రటరీని కోరింది. వారం రోజుల్లో కమిటీ రిపోర్టు విడుదల చేస్తామన్న అధికారులు తర్వాత స్పందించక పోవడంతో ఏప్రిల్ 22వ తేదీన మండల కేంద్రాల్లో ధర్నాలకు పిలుపునిచ్చింది. ఒకవైపు కోవిడ్ భయాందోళనలు నెలకొన్నప్పటికి 325 కేంద్రాలలో వేలాదిమందితో ధర్నాలు జరిగాయి. కోవిడ్ ఉధృతం కావడంతో జిల్లా స్థాయి పోరాటాలు వాయిదా పడ్డాయి.

కోవిడ్ 2వ దశ ముగిసిన తర్వాత పిఆర్‌సి రిపోర్టు విడుదల చేసి అమలు చేయాలని ఫ్యాప్టో సంఘాలతో కలసి తాలూకా, జిల్లా స్థాయిల లోనూ ధర్నాలు చేపట్టడం జరిగింది. ఉద్యమాలు ఉధృతం కావడంతో జేఏసి కదిలింది. జేఏసి అమరావతితో ఐక్యవేదిక ఏర్పాటు జరిగింది.

2021 అక్టోబర్ 29న ఏర్పాటు చేసిన జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసారు. పిఆర్‌సి రిపోర్టు విడుదల చేసి సంఘాలతో చర్చిస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ నెరవేర్చక పోవడంతో ఆర్థిక శాఖ అధికారులు నిర్వహించిన సమావేశంలో పిఆర్‌సి రిపోర్టు విడుదల చేయనందుకు సమావేశాన్ని బాయ్‌కాట్ చేసి బయటకు వచ్చాము. ఉద్యమ కార్యాచరణ చేపట్టాలని జేఏసిలో మన వాదన వినిపించాము. ఉద్యమ కార్యాచరణకు జేఏసి పిలుపు ఇచ్చిన తర్వాత పిఆర్‌సి కమీషన్ రిపోర్టు అధికారుల కమిటీ అభిప్రాయాలు కలగలిపి 34 పేజీలతో రిపోర్టు విడుదల చేసారు.

అనంతరం జరిగిన అధికారుల కమిటీ సమావేశంలోనూ, ఆర్థిక శాఖమంత్రి సమక్షంలో జరిగిన చర్చల్లోనూ పిఆర్‌సి కమీషన్ రిపోర్టు కొద్దిపాటి మార్పులతో అమలు చేయాలని అధికారుల కమిటీ సిఫారసులను అంగీకరించబోమని స్పష్టం చేసాము. జనవరి 3వ తేదీన జరిగిన సమావేశంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు దృష్ట్యా ఉద్యోగులు కోరిన వేతనాలు ఇవ్వ లేమని, 7వ కేంద్ర వేతన సవరణ సంఘం సిఫారసు మేరకు 14.29% ఫిట్‌మెంట్ ఇస్తామని, తెలంగాణ ఉద్యోగులు అక్కడి రాష్ట్ర ప్రభుత్వం ఐ.ఆర్. ఇవ్వకుండానే పిఆర్‌సి అమలు చేసిందని, ఇక్కడ మాత్రం ఉద్యోగులకు ఇంటీరియమ్ రిలీఫ్ పేరుతో 18000 కోట్ల రూపాయలు ముందుగానే చెల్లించామన్న ఆర్థిక శాఖ అధికారుల వాదనలను ఉదాహరణలతో సహా త్రిప్పి కొట్టాము.

ముఖ్యమంత్రితో జరిగిన చర్చలలో మన వాదన వినిపించే అవకాశం లేనందున బయటకు వచ్చిన తరువాత మన నిరసన మీడియా, పత్రికా ప్రకటనల ద్వారా తెలియజేశాము. పీలేరులో జరిగిన నిరసన ర్యాలీ, రాష్ట్ర వ్యాప్తంగా యుటియఫ్ శ్రేణులను కదిలించింది. ఈ లోగా మిగిలిన ఉపాధ్యాయ సంఘాలు కూడా స్పందించాయి. ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఐక్య కార్యాచరణ చేపట్టేలా యుటియఫ్ ముఖ్య భూమిక వహించింది.

# 11వ పిఆర్‌సి వెనుక అజెండా

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న సరళీకరణ విధానాలకు పూర్తి భిన్నమైన దిశలో మనం గత రెండు పిఆర్‌సిలలో మెరుగైన వేతన సవరణ సాధించుకున్నాం. అయితే దాన్ని 11వ పిఆర్‌సిలో దెబ్బతీయాలనేది ఈసారి వ్యూహంగా కనిపిస్తోంది.

కేంద్రంలో మోడీ ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి వచ్చాక సరళీకరణ ఆర్థిక విధానాలు మరింత వేగం పుంజుకున్నాయి. ఆర్థిక సంస్కరణల పేరుతో కార్పొరేట్ వర్గాలకు అనుకూలంగా శ్రమ జీవుల దోపిడి లక్ష్యంగా లేబర్ కోడ్‌లు తెచ్చారు. అప్రెంటీస్ విధానాలను అన్ని రంగాల్లోనూ ప్రవేశ పెట్టడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. మోడల్ స్కూల్స్, కెజిబివి ఉపాధ్యాయులు కొత్తగా నియామకాలు పొందిన 2008 డిఎస్‌సి మినిమమ్ టైమ్ స్కేల్ ఉపాధ్యాయ నియామకం సరళీకరణ విధానాలకు ప్రతిరూపాలు. ఈ సందర్భంగా మన రాష్ట్రంలో ఉపాధ్యాయ రంగంలో 1995లో ప్రవేశ పెట్టిన అప్రెంటీస్ విధానాన్ని 17 సం॥ల సుదీర్ఘ పోరాటం తర్వాత వెనక్కు కొట్టిన వైనాన్ని అందరూ గుర్తు చేసుకోవాలి.

మన రాష్ట్రంకు ఆర్థిక సహాయం చేయాలంటే విద్య, ప్రాజెక్టులు, విద్యుత్, ప్రభుత్వరంగ సంస్థలు అన్నిటిలోనూ తాము అనుసరిస్తున్న సరళీకరణ ఆర్థిక విధానాలు రాష్ట్రంలో కూడా అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం షరతులు పెడుతోంది. ఉద్యోగుల కుదింపు, వేతనాలు వీలైనంత వరకు తగ్గించడమే వీరి లక్ష్యం. అది జరగాలంటే మనలను కూడా కేంద్ర వేతన కమీషన్ (సిపిసి) పరిధిలోకి లాగాలి.

7వ సిపిసి నివేదిక ప్రకారం కనీస వేతనం రూ.21000లు. కాని, శ్రమ జీవుల కనీస వేతనాన్ని రూ. 9600కు తగ్గించారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమే రూ. 18000లు ప్రతిపాదిం చారు. దాదాపుగా ఇదే రకమైన అభిప్రాయాలను అధికారుల పిఆర్‌సి కమిటీ కూడా వ్యక్తం చేసింది. ఇకపై రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కూడా కేంద్ర వేతన సిఫారసులనే అమలు చేయాలని చెప్పింది.

దీనివల్ల 10 సం॥లకొకసారి మాత్రమే పే రివిజన్ జరుగుతుంది. కమీషన్ రిపోర్టులు బయటకు రావు. చర్చలు ఉండవు. కేంద్ర ప్రభుత్వం ఏమి నిర్ణయిస్తుందో ఆ వేతనాలనే పొందవలసి వుంటుంది. కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులు కోల్పోయినట్లే అనేక అలవెన్సులు కోల్పోవలసి వస్తుంది. హెచ్‌ఆర్ రేట్లు బాగా తక్కువ. పట్టణ ప్రాంతం వారికి, గ్రామీణ ప్రాంతం వారికి తేడా ఉండదు. బేసిక్ పే రెండుగా విభజించబడుతుంది(బేసిక్ పే, గ్రేడ్‌పే). బేసిక్ పేకు మాత్రమే పెన్షన్ వస్తుంది. ఫలితంగా పెన్షన్ నష్టపోవలసి వస్తుంది. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు మినిమమ్ పేతో పనిచేయవలసి వస్తుంది.

మరొక అంశం ఏమిటంటే మాస్టర్ స్కేలుకు దిగువన గ్రామ సచివాలయ ఉద్యోగుల వేతనాలను నిర్ణయించారు. పంచాయితీ, సెక్రటరీలను, వార్డు అడ్మిని స్ట్రేషన్ సెక్రటరీలను 5వ గ్రేడ్‌గా, తక్కినవారిని 6వ గ్రేడ్‌గా పరిగణిస్తూ స్కేళ్లు నిర్ణయించారు. త్వరలో విద్యా రంగంలో ప్రవేశ పెట్టనున్న ప్రీ స్కూల్ పాఠశాలల్లో అంగన్వాడీ లను లేదా వాలంటీర్లను నియమించి వారికి కూడా ఇలాంటి వేతనాలు అమలుపరిచే అవకాశం ఉంటుంది.

వేతనాలు పెంపుదలకు విభజన నేపథ్యంలో రాష్ట్ర వాటాకు వచ్చిన అప్పులు, కోవిడ్ నేపథ్యంలో ఆదాయం తగ్గిపోవడం వల్ల ఆర్థిక పరిస్థితి కుదేలైందని సాకుగా చెబుతున్నారు. ఈ విషయాలను జేఏసి గమనించలేకపోయింది. దాని ఫలితమే ఈనాటి పిఆర్‌సి. ఇప్పటికైనా ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ఈ సరళీకరణ ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలి. లేకుంటే భావితరాలు నష్టపోతాయి.

# మాయమవుతున్న ప్రాథమిక పాఠశాల



సి.వి.కృష్ణయ్య
జనవిజ్ఞాన వేదిక

వెనక్కి తగ్గేది లేదంటూ ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలను రెండు ముక్కలు చేసింది. 3,4,5 తరగతులను హైస్కూల్లో కలిపి పిల్లల్ని, టీచర్లను గందరగోళ పరిచింది. 1,2 తరగతులను అనాథలను చేసింది. ప్రాథమిక పాఠశాల స్వరూపాన్ని మార్చి వికృతం చేసింది. మొత్తం విద్యా వ్యవస్థ అస్తవ్యస్తమయింది. ప్రాథమిక పాఠశాల మాయమైపోబుతున్నది. ఇప్పుడు ఇది టీచర్ల సమస్య కాదు. రాష్ట్ర ప్రజల సమస్య.

అసలు ప్రాథమిక తరగతులను చీల్చి 3,4,5 తరగతులను హైస్కూల్లో కలపడం ద్వారా ప్రభుత్వం ఏమి సాధించాలను కొన్నది. పైకి ఏమి చెబుతున్నది? లోగుట్టేమిటీ? 3,4,5 తరగతులు హైస్కూల్లో చేర్చినందువల్ల ఎలాంటి ఫలితాలు వస్తాయి. 2020 నూతన విద్యా చట్టం 3,4,5 తరగతుల గురించి ఏమి చెప్పింది. ప్రభుత్వం ఇదంతా 2020 నూతన విద్యా చట్టంలో భాగం అనే భావం కల్గించింది. ఇది నిజమా?

**2020 నూతన విద్యా చట్టం ఏమి చెప్పింది? :**

మొత్తం విద్యార్థుల వయస్సును బట్టి తరగతులను బట్టి 4 భాగాలుగా విభజించింది. 5+3+3+4 అంటే 3వ సంవత్సరం నుండి 7వ సంవత్సరం వరకు (3,4,5,6,7) ఒక దశ. ఇందులో ప్రస్తుతం మనం చెప్పుకొనే నర్సరీ, ఎల్‌కేజీ, యుకేజి, ఒకటవ తరగతి, రెండో తరగతి కలిపి ఒక యూనిట్‌గా ఉంటాయి.

రెండో దశ 8,9,10 సంవత్సరాల పిల్లలు అంటే 3,4,5 తరగతులు. మూడో దశ 11,12,13 సంవత్సరాల పిల్లలు అంటే 6,7,8 తరగతులు. నాలుగోదశ 14,15,16,17 సంవత్సరాల పిల్లలు అంటే 9,10,11,12 తరగతులు. ఈ దశలను దృష్టిలో పెట్టుకొని సిలబస్ రూపొందించుకోవాలనేది ఈ దశల విభజనలో ఉన్న ప్రధాన ఉద్దేశ్యం.

**ఇప్పటి బడి స్వరూపాన్ని మార్చవద్దు :**

ఈ దశలను జూసి కొంతమంది అపరమేధావులు అపార్థం చేసుకొని వాళ్లకు అనుకూలంగా బడి స్వరూపాన్ని మారుస్తారేమోనని ప్రత్యేకంగా మార్చవద్దని హెచ్చరించారు. కాబట్టి ఇది నూతన విద్యా చట్టానికి వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వమే చేసింది. భారత దేశంలో ఈ పని ఎక్కడా ఎవరూ చేయలేదు. దీనికి ఉన్నతాధికారులు గాని, పాలకులు గాని పైకి ఏమీ చెప్పకుండా కొన్ని అభిప్రాయాలు జనంలో వ్యాపింపజేసారు. ఈ అభిప్రాయాలు ఏమిటో తెలుసుకోందాం....

1. ఎలాగూ ఎలిమెంటరీ స్కూలు దిక్కులేనిదిగా మారి పోయింది. దాన్ని బాగు చేయడం సాధ్యంగాదు. కనీసం 3,4,5 తరగతులను హైస్కూల్‌ల్లో చేరిస్తే వారికైనా చదువు వస్తుంది.
2. హైస్కూల్లో చాలామంది టీచర్లు, హెడ్మాష్టరు, ఆఫీసు సిబ్బంది ఉంటారు. అది ఒక సంస్థగా, పద్ధతిగా నిర్వహింపబడుతూ ఉంటుంది. కాబట్టి చదువు వస్తుంది.
3. హైస్కూల్లో సబ్జెక్టుల్లో నిపుణులైన టీచర్లు ఉంటారు. వాళ్లు 3,4,5 తరగతులకు ఆయా సబ్జెక్టుల్లో బాగా తర్ఫీదు ఇస్తారు.

ఈ మాటలు తర్కానికి బాగున్నట్లు అనిపిస్తున్నాయి. కొంతమంది నమ్ముతున్నారు కూడా. వాస్తవంగా జరగ బోయేది ఏమిటో పరిశీలిద్దాం.

1. ఎలిమెంటరీ స్కూలు దిక్కులేనిదిగా మారిన మాట నిజమే. పంచాయితీలో ఉన్న అన్ని స్కూళ్లు కలిపి ఒక స్కూలుగా ఏర్పాటు చేసి తరగతికి ఒక గది ఒక ఉపాధ్యా యుడిని నియమిస్తే ఎలిమెంటరీ స్కూలు బాగుపడుతుందని టీచర్లు, టీచర్ ఎమ్మెల్సీలు ఎప్పటినుంచో అడుగుతున్నారు. ఇదిగదా చేయాల్సింది. అదనంగా టీచర్లు కూడా అవసరం లేదు. ఇప్పుడు 1,2 తరగతులు మరింత అనాదలవుతాయి. భవిష్యత్తులో వారికి రెగ్యులర్ టీచర్లు కూడా ఉండకపోవచ్చు. వాలంటీర్లే దిక్కు అవుతారు.
2. హైస్కూలు ఒక సంస్థగా రెగ్యులర్‌గా జరుగుతున్న మాట నిజమే అయినంత మాత్రాన 6 నుండి 10వ తరగతి పిల్లల విద్యా స్థాయి ఎలావుందో అందరికీ తెలిసిన విషయమే. అనేక సర్వేల్లో చాలామంది హైస్కూలు పిల్లలు రెండో తరగతి పుస్తకాలు చదవలేకున్నారని, మూడో తరగతి లెక్కలు చేయలేకున్నారని తేలింది. ఎందుకని? ఆ ఎలిమెంటరీ స్కూల్లో అక్షరాలు నేర్చుకొని రాకుండా వస్తే మేం ఏమి చేయాలి. అక్షరాలు నేర్పే పని మాది కాదుగదా అంటున్నారు. ఇది నిజమేగదా!

ఇప్పుడు 3,4,5 తరగతుల పిల్లలకు హైస్కూల్లో అక్షరాలు నేర్పిస్తారా? 1,2 తరగతుల నుండి ఏమీ నేర్చుకొని రాకుండా వస్తే మేము ఏమి చెప్పాలని ప్రశ్నించరా? పరిస్థితి మరింత అధ్వాన్నం కాబోతున్నది.

3. సబ్జెక్టు టీచర్లైతే అద్భుతంగా చెబుతారనే మాట ఎంతవరకు నిజం. ఇక్కడ పిల్లలకు నేర్పించాల్సిన సబ్జెక్టు ఏముంది? ఇంటర్, డిగ్రీవరకు చదివిన ఉపాధ్యాయులు ఎవరైనా చెప్పగలరు. బోధించాల్సిన విషయందిగాదు సమస్య. ఆ చిన్నారులకు ఎలా చెప్పాలన్నదే సమస్య. పదో తరగతి పిల్లలకు మూడో తరగతి పిల్లలకు చెప్పే పద్ధతులు వేరు వేరుగా ఉంటాయి. చాలా ఓపిక ఉండాలి. తన పీరియడ్‌లో చెప్పాల్సింది చెప్పి వెళ్లిపోతే పిల్లలు నేర్చుకోలేరు. వారితో నిరంతరం వ్యక్తిగత సంబంధాలు ఉండాలి. ఇక్కడ బోధనా పద్ధతులు, పిల్లల సైకాలజీ చాలా ముఖ్యం. విషయ జ్ఞానం కాదు. అసలు పదో తరగతి నుండి మూడో తరగతి వరకు ఒకే టీచర్ ఎలా చెప్పగలడు? సబ్జెక్టుకు కేటాయించాల్సిన సమయాన్ని పీరియడ్లను చాలా కుదించాల్సి

వస్తుంది. 3,4,5 తరగతులకు భాష గణితాలకు సంబంధించిన బేసిక్స్ నేర్పడానికి ఎక్కువ సమయం కేటాయించాలి. అది ఇక్కడ కుదరదు. కాబట్టి 3,4,5 తరగతుల చదువు గతకంటే నాసిరకం గా ఉండబోతుంది.

**ఇతర సమస్యలు :** తరగతి గదుల కొరత ఉంటుంది. వాటిని ఎలా తీరుస్తారు. టీచర్ల కొరత ఉంటుంది. కొత్తగా టీచర్లను నియమించే ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదు. నిర్వహించలేక హెడ్మాష్టర్లు చేతులెత్తేస్తారు. జరిగినకాడికి జరుగుతుందని పట్టించుకోవడం మానేస్తారు. 1,2 తరగతులు మరింత అధ్వాన్నం అవుతాయి.

**లోగుట్టు :** కొత్తగా ఉపాధ్యాయులను నియమించకుండా పోస్టులు మిగిల్చుకొని ఆర్థికంగా ఖర్చు కాకుండా చూసుకోడానికి తప్ప మరొకటి కాదు. 1,2 తరగతులకు రెగ్యులర్ టీచర్లు కాకుండా అంగన్వాడీ టీచర్లతోనే సరిపుచ్చుతారు.

**హైస్కూల్లో ప్రాథమిక తరగతులు ఉండకూడదా!**

హైస్కూల్లో ప్రాథమిక తరగతులు ఉండవచ్చు. కాకపోతే ప్రాథమిక తరగతులన్నీ ఒక యూనిట్‌గా ఉండాలి. ఆ తరగతుల పిల్లలకు స్కూలు అందుబాటులో ఉండాలి. దూరమైతే కష్టం. హైస్కూల్ అందరికీ అందుబాటులో ఉండదుకదా! కరోనా కల్లోలం తగ్గి చదువుల గురించి తల్లిదండ్రులు ఆలోచించడం ప్రారంభమైనప్పుడు హైస్కూల్లో పిల్లలు ప్రైవేట్ స్కూళ్ళకు పరుగులు దీస్తారు.

**ప్రాథమిక తరగతులకు సబ్జెక్టు టీచర్లు సబబేనా? :**

ప్రాథమిక తరగతుల పిల్లలు భయంభయంగా ఉంటారు. వాళ్ల ఆలోచనలు స్థిరంగా ఉండవు. యాంత్రికతకు వారి మెదడు అనుకూలంగా ఉండదు. ప్రణాళికాబద్ధంగా ఈ సమయంలో ఇది తప్పకుండా చెయ్యాలనే నిర్బంధం వారి మనస్సు అంగీకరించదు. గంటకో టీచరు వచ్చి కొత్త విషయం చెప్పడం జీర్ణించుకోలేరు. టీచర్ పిల్లల మధ్య స్నేహ సంబంధాలు నేర్చుకోవడంలో కీలకంగా పనిచేస్తాయి. పీరియడ్‌కో టీచర్ వస్తే ఆత్మీయ సంబంధాలు ఏర్పడవు. పిల్లలపై వ్యక్తిగత శ్రద్ధ తీసుకోలేరు. చదువుతోబాటు పిల్లలకు శారీరక మానసిక సమస్యలతోబాటు కుటుంబ సమస్యలూ ఉంటాయి. వీటన్నిటిని పరిశీలిస్తూ రికార్డు చేసుకోవాలి. కాబట్టి ఒక తరగతికి అన్ని సబ్జెక్టులకూ ఒకే టీచర్ ఉండడం మంచిది. కనీసం 3వ తరగతి వరకైనా ఒక తరగతికి ఒకే టీచర్ ఉండడం మంచిది.

**పిల్లలతోబాటు టీచరు పైతరగతులకు :**

పిల్లలు ఒకటి నుండి రెండో తరగతికి వెళ్లినప్పుడు టీచరూ వారితోపాటు, రెండో తరగతికి వెళ్లడం – ఆ విధంగా ఒక బ్యాచ్‌కు ఐదు వరకూ ఒకే టీచర్ ఉండడం. ఇది కూడా మంచిదే. ఆలస్యంగా నేర్చుకొనే పిల్లల్ని వ్యక్తిగత సమస్యలున్న పిల్లల్ని అధ్యయనం చేసి వారి అభివృద్ధికి కృషి చేయడానికి వీలవుతుంది. టీచర్‌కు బాధ్యత ఉంటుంది. 5 ఏళ్లలో ప్రతి పిల్లవాడికి కనీసం కొన్ని బేసిక్స్ నేర్పడానికి వీలు అవుతుంది.

**అన్ని తరగతులకూ ఒకే టీచర్ :**

1 నుండి 5 వరకు పిల్లలుంటారు. వీరందరికి ఒకే టీచర్ ఉంటారు. ఇది మనుషులు నేర్చుకొనే సహజ పద్ధతి. క్లాసుకు నలుగురో ఐదుగురో మొత్తం 20మందిలోపు ఉండాలి. ఒకరి నుండి ఒకరు నేర్చుకొంటారు. ఎలా నేర్చుకొంటారు? పిల్లలు పల్లెటూళ్లలో బావుల్లో మడుగుల్లో, చెరువుల్లో ఎలా ఈత నేర్చుకొంటారు. అన్ని రకాల వయస్సుల పిల్లలు చెరువుల దగ్గరకు వెళతారా? కొంతమందే ఈత కొడుతూ ఉంటారు. ఒడ్డున చిన్న పిల్లలు చూస్తూంటారు. పైనుంచి దూకేవాళ్లు నీటి లోపల ఈత కొట్టే వాళ్లు వెనక్కి ఈత కొట్టేవాళ్లు ఉంటారు. మెల్ల మెల్లగా ఒకరికొకరూ సాయం చేసుకొంటూ పిల్లలందరూ నేర్చుకొంటారు. వృత్తి విద్యలన్నీ కుటుంబాలలో పిల్లలు పెద్దల నుండి మెల్ల మెల్లగా నేర్చుకొంటారు గదా.

అయితే ఈ సబ్జెక్టు టీచర్లు, పీరియడ్లలో ఉండే లాభం ఏమీ లేదా? ఇది టీచర్లకు లాభం. అంతా ఒక పద్ధతి ప్రకారం ప్రణాళికా బద్ధంగా ఉంటుంది. ఒకే పిల్లల్ని ఒక గంట ఎలాగో భరించవచ్చు. రోజంతా భరించనవసరం లేదు. పిల్లలకు కూడా ఒకే టీచర్ని భరించనవసరం లేదు. సరిగాలేని భయపట్టే టీచర్ని ఎలాగో ఒక గంట భరించ వచ్చు. రోజంతా భరించడం కష్టంగదా! ఇది ఒక వాదన.

టీచర్లూ పిల్లలూ ఒకరినొకరు భరించడం అనే దృక్పథం తోనే కష్టం, శ్రమ, తప్పనిసరి అనే భావం దాగి ఉంది. ఈ భావం ఉన్న పుడు చదువులో ఆనందం ఉండదు. టీచరూ పిల్లల మధ్య ఆత్మీయ సంబంధాలు ఉండవు. చదువుకొంటు న్నామనుకోవడం చదువు చెబుతున్నాం అనుకోవడం తప్పనిసరిగా బలవంతంగా చేసే పని. చదువు బలవంతంగా చేసే పనిగాదు గదా! మరి బడుల్లో ఇప్పుడు జరిగేదంతా ఏమిటి?

## సూచనలు - సలహాలు

**2022 యుటియఫ్ డైరీ** ముద్రణకు సిద్ధమవుతోంది. డైరీలో మార్పులు, చేర్పులకు సంబంధించిన సూచనలు, సలహాలు పంపించవలసిందిగా కోరుతున్నాము.

– ప్రచురణల కమిటీ

## ఐక్యఉపాధ్యాయ పత్రిక చందా రేట్లు

| | | |
|---|---|---|
| విడి పత్రిక | రూ. | 15.00 |
| సంవత్సరం చందా | రూ. | 150.00 |
| 2 సం॥ల చందా | రూ. | 275.00 |
| అర్ధ దశాబ్ది చందా (5 సం॥లు) | రూ. | 650.00 |
| దశాబ్ది చందా (10 సం॥లు) | రూ. | 1250.00 |

## ఐక్యఉపాధ్యాయలో ప్రకటన రేట్లు

| | | |
|---|---|---|
| 4వ కవర్ పేజీ (కలర్) | రూ. | 30,000.00 |
| 2,3 కవర్ పేజీ (కలర్) | రూ. | 20,000.00 |
| లోపలి పేజీ (బ్లాక్ & వైట్) | రూ. | 10,000.00 |
| ॥ ఆప్షనల్ | రూ | 11,000.00 |




"కొంతమంది యువకులు ముందు యుగం దూతలు" అని శ్రీ శ్రీ చెప్పినట్లు "మరో ప్రపంచం..మరో ప్రపంచం, మరో ప్రపంచం పిలిచింది. పదండి ముందుకు.. పదండి త్రోసుకు పోదాం.. పోదాం పైపైకి" అని ఉద్బోధించిన మహాకవి శ్రీశ్రీ మాటలు వంటపట్టించుకుని ప్రపంచంలో ప్రతీ ఐదుగురులో ఒక యువకుడు కలిగిన భారత యువతరమా... దేశ భవిష్యత్తుకు పునాది వేయాలి. ప్రస్తుత ప్రపంచంలో పదమూడు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలు కలిగిన దేశాలలో, మనదేశం మూడోవ పెద్ద ఆర్థిక వ్యవస్థగా వృద్ధి చెందుటకు ప్రధాన కారణం యువత భాగస్వామ్యమే.. దేశ జనాభాలో సుమారు 80 కోట్ల మంది అనగా 65% మంది యువత సగటున 29 నుంచి 35 మధ్య వయస్సు గల వారే ఉండుట దేశాభివృద్ధికి తిరుగులేని శక్తి. ఇదే భవిష్యత్తులో భారత్ ను అభివృద్ధి చెందిన దేశాల సరసన, త్వరలో అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబడేట్టు చేస్తుంది అని అనుటలో ఏమాత్రం సందేహం లేదు. "" కుదిరితే పరిగెత్తు, లేకపోతే నడువు. అదీ కాకపోతే పాకుతూ పో. అంతేగానీ ఒకేచోట అలా కదలకుండా ఉండకు" అని శ్రీ శ్రీ చెప్పిన మాటలు ఆచరిస్తేనే, పై లక్ష్యం నెరవేరుతుంది అని అందరూ ఆకలింపు చేసుకొనుట అవశ్యం....




"లేవండి, చైతన్యం పొందండి...లక్ష్యం చేరేదాకా ఆగకండి" అని భారత యువతను ఆరోజుల్లో జాగృతం చేసి, ప్రపంచానికి భారతదేశం యొక్క విలువలను, ధృక్పథాన్ని సప్త ఖండాల్లో (ప్రపంచ మంతా) అన్నింటా తన మాటలతో మంత్రముగ్ధులను చేసిన భారత యువ కిరణం "స్వామి వివేకానంద" జయంతిని 1994 జనవరి 12వ తేదీన నుంచి "జాతీయ యువజన దినోత్సవం"గా జరుపుకుంటారు. యువతకు మేలుకొలుపు. భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసుకోవడమే ఈ దినోత్సవం పరమార్థంగా ప్రజలు ప్రభుత్వాలు ముందుకు సాగుతున్నారు. "భారతదేశాన్ని ఒక గృహంగా, ప్రజలను సోదరులుగా" భావించిన వివేకానందుడు, " "పేద వారికి సేవ చేయుటమే" ప్రతీ ఒక్కరి ప్రథమ కర్తవ్యంగా భావించాలి అని ప్రోత్సహించారు. ఈయన మాటలు నేటికీ వాస్తవమే కదా...! అందుకే అవి అందరి మన్ననలు పొంది, భారతదేశం అంతటా ఆదర్శంగా కొనసాగుతున్నాయి. "ప్రపంచ శాంతి – దేశ ప్రగతి" యువత చేతుల్లోనే ఉంటుంది. " మందలో ఒకడుగా కాకుండా, వందలో ఒకడిగా ఉండాలి అనే ఆలోచన వచ్చినప్పుడే" యువశక్తి భారతదేశ అభివృద్ధికి చోదకశక్తి అవుతుంది అని గ్రహించాలి.

నేడు ఆధునిక కాలంలో యువత మెదళ్ళకు పదును పెట్టాలి. నూతన ఆవిష్కరణలు చేసి అద్భుతాలు సృష్టించవచ్చు. విద్యలో నాణ్యత, ప్రమాణాలు అందిపుచ్చుకుని దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించడానికి అహర్నిశలు శ్రమించి దేశసేవలో నిమగ్నం కావాలి. అంతేకాకుండా "మేధోవలస" బాట పట్టరాదు. ప్రవాస భారతీయులు ఆయా దేశాల్లో ఉన్నత పదవులు అలంకరిస్తే చప్పట్లు, అభినందనలు తెలుపుతున్నాము. మంచిదే. కానీ అదే మేధస్సును మన దేశంలో ఎందుకు ఉపయోగించుకోలేకపోతున్నాం... ఇదీ ప్రశ్న. మన ప్రభుత్వాలు ఆలోచన చేయాలి. యువశక్తిని సద్వినియోగం చేసుకోవాలి. ఏ లక్ష్యాలతో మన స్వాతంత్ర్య సమరయోధులు దేశానికి స్వాతంత్ర్యం సాధించినారో, ఆ లక్ష్యాల సాధనకు యువత నడుం బిగించాలి... దేశాభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించాలి. అప్పుడు మాత్రమే ప్రపంచ యవనికపై భారత్ జెండా సగౌరవంగా రెపరెపలాడుతుంది. ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలు ఇచ్చి, పాలకులు వారి అనుకూల వర్గాలకు ఇచ్చే రాయితీలు, కార్పోరేట్ ప్రపంచానికి అనుకూలంగా చేసే చట్టాలుపై యువత ఉద్యమించాలి. రాజ్యాంగ ఆశయాలు ప్రజాస్వామ్య, లౌకిక, సామ్యవాద భావాలు సాధనకై పాటుపడాలి. ప్రైవేటీకరణ, మానిటైజేషన్ , మూఢ నమ్మకాలు పై తిరుగుబాటు బావుటా ఎగురవేయాలి. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు పెంచే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలుపై యువత ఒత్తిడి పెంచాలి. తల్లిదండ్రులారా... పిల్లలకు 'చదువుకొని' ఇస్తున్నారు. మార్కులు, గ్రేడులే లక్ష్యంగా, డబ్బు సంపాదనే ధ్యేయంగా పెంచుట మంచి పరిణామం కాదని ఇకనైనా గ్రహించాలి. మంచి విలువలు, మానవ సంబంధాలు కలిగిన వారిగా పెంచి, పెద్ద చేసినప్పుడు మాత్రమే ఈ దేశంలో "వృద్ధాప్యాశ్రమాలు" (ఓల్డ్ ఏజ్ హోం లు) కనుమరుగవుతాయి అని గ్రహించాలి. ఈ కరోనా కాలంలో ఎంతో మందిని , కష్టకాలంలో దగ్గర వారే కుటుంబ సంబంధాలు, మానవతా విలువలు మరిచి దూరం జరుగుటకు ప్రధాన కారణం విలువలు నేర్పించని, ఖరీదైన చదువులే ఎక్కువ కారణం అని గ్రహించాలి. ఒకరి ఇద్దరు పిల్లలతో తల్లిదండ్రులు కుటుంబంగా ఉంటూ, గారాబంగా పెంచుటచే, జీవితంలో వచ్చే కష్టాలను ఎదుర్కొనే మానసిక సామర్థ్యం లేకుండా, కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ప్రతీ చిన్న విషయానికి

"అసహనం" పెరుగుతున్న ఈ సమయంలో, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు స్నేహితులువలే మంచి సలహాలు సూచనలు ఇవ్వాలి. "జీవితానికి ఒక లక్ష్యం ఏర్పరచుకోవాలి. ఆ ఆలోచన మీ జీవితంలో ఒక భాగం చేసుకోండి" అని వివేకానంద మాటలు నూరిపోయాలి.

" ప్రపంచంలో చాలా మతాలకు పుట్టినిల్లు భారతదేశం అని, "లౌకిక వాదానికి" తొలి ప్రయోగశాల భారత్ అని వివేకానంద వివరించాడు. ఆయన మాటలు ప్రస్తుత పరిస్థితుల్లో అందరికీ శిరోధార్యం. సర్వమత సహనానికి, విశ్వ మానవ సౌభాగ్యానికి, సౌభ్రాతృత్వానికి నేటి యువత, యావత్ ప్రజానీకానికి ఆదర్శంగా నిలవాలి. మనం ఇతరులకు సహాయం కోసం ఎంత ఎక్కువగా ముందుకు వస్తామో, ఎంత ఎక్కువగా సాయం చేస్తామో...మన హృదయం కూడా అంతే ఎక్కువగా స్వచ్ఛమవుతుంది అనే మాటలు యాదార్థమే కదా...! ఈ కరోనా కాలంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు వివిధ ట్రేడ్ యూనియన్లు, ప్రజా సంఘాలు వారు, కరోనా కాలంలో ఆపదలో ఉన్నవారికి ఎన్నో రకాల సేవలు, "ఐసోలేషన్ కేంద్రాలు" ఏర్పాటు చేసి వివిధ రకాల సేవలు అందించుట తాజా ఉదాహరణ... మానవుడే మహనీయుడు అనే నానుడి నిజమైంది.. కష్టకాలంలో యువత ముందుండాలి. ఇప్పటికే కొందరు ఆదర్శంగా ఉంటున్నారు. కానీ ఎక్కువ మంది ఇటీవల కాలంలో మద్యానికి, మత్తులకు (డ్రగ్స్) బానిసలై, బలహీనంగా మారుట అటు తల్లిదండ్రులకు, ఇటు ప్రభుత్వానికి, దేశానికి తీవ్రమైన సమస్యగా మారుట ఆందోళన కలిగిస్తున్న అంశం. సైబర్ క్రైమ్ పెరుగుతుంది. అసాంఘిక శక్తులు పెరుగుతూ, సమాజంలో అశాంతికి కారణం అవుతున్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు వారి పిల్లల పెంపకంలో శ్రద్ధ వహించాలి. పిల్లలు చేసే స్నేహాలు, అలవాట్లు పై దృష్టి పెట్టాలి. ముఖ్యంగా అవసరం మేరకు లాప్ టాప్, స్మార్ట్ ఫోన్ వాడేటట్లు చుడాలి. పిల్లలు చూసే వివిధ వెబ్ సైట్లు, గేమ్స్ వంటి వాటిపై పర్యవేక్షణ చేయాలి. తప్పులు చేస్తే, స్నేహితులు వలే సవరించాలి. కష్టసుఖాలు, ఒడుదుడుకులు తట్టుకునే శక్తి సామర్థ్యాలు పిల్లలో కలిగించాలి. ఒత్తిడికి దూరంగా ఉంచాలి. యోగ, ధ్యానం ద్వారా స్ట్రెస్ ఒత్తిడి తగ్గించుకునేందుకు ప్రయత్నించాలి. మంచి పౌష్టికాహారం అందించాలి. రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా యువత మరణించుట బాధాకరం. జాగ్రత్తలు తీసుకోవాలి. దృష్టిలో విలువైనది ప్రాణం అని తెలిపాలి. రేస్ లు, పందేలు, పబ్బులు, పార్టీలు చేసుకుంటూ, ఎంజాయ్ చేస్తూ ఇదే జీవితం అనుకుంటే పొరపాటే అవుతుంది యువకులారా... మంచి నడవడిక, కుటుంబ, మానవతా, నైతిక విలువలు కలిగి నిండు నూరేళ్ళు మంచి ఆరోగ్యంతో జీవించడానికి, ఆర్థికాభివృద్ధిలో స్టార్టప్ ఇండియా, స్కిల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా మరియు "గతిశక్తి" ద్వారా అభివృద్ధి చెందాలి. ప్రపంచంలోనే అతి ఎక్కువ యువశక్తి మనదేశంలో ఉండుట ఒక సానుకూల అంశమే...ఈ శక్తి సద్వినియోగం చేసుకుంటే ఆత్మ నిర్భర భారత్ సాధ్యమే... "ఇనుప కండరాలు - ఉక్కు నరాలు కలిగిన యువత నాకు కావాలి "అని వివేకానంద ఆశించిన లక్ష్యం ఇదే.... సమ సమాజ నిర్మాణానికి పేదవాడి ఆకలి తీర్చండానికి పిడికెడు బువ్వ పెట్టాలి కాని, మతం అందించుట కాదని తెగేసి చెప్పారు. భారత స్త్రీ ని, అణిచివేయడం అమానుషం అని తెలిపారు. కులం పేరుతో పేదవాడిని పీక్కు తినడం ఇకనైనా మానాలి అని ఆనాడే తెలిపినా మహామనిషి వివేకానంద. అయినా నేటికీ కుల, మత, లింగ భేధాలు మన సమాజంలో ఉండుట భారతదేశ వెనుకుబాటుకు కారణం అని అందరూ గ్రహించాలి. మన రాజ్యాంగం అందించిన ఫలాలు అందరికీ సమానంగా అందినప్పుడే, యువత విద్యావంతులు అయినప్పుడు మాత్రమే ఈ దేశం "విశ్వగురు" గా కీర్తించబడుతుంది. భగత్ సింగ్, రాజ్ గురు, చంద్రశేఖర్ ఆజాద్, రుద్రమదేవి, ఝాన్సి లక్ష్మీ బాయి, బుద్ధుడు, శంకరాచార్య, స్వామి వివేకానంద వంటి వారు అందరూ యువతే... ప్రపంచంలో ఒక సుస్థిర స్థానం పొందారు. ఆ స్ఫూర్తితో నేటి యువత పయనించాలి. భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం ఆకాంక్షించిన విధంగా " కలలు కనండి...అవి సాకారానికి ప్రయత్నించండి" అనే మాటలు యాదార్థమే కదా..! ఆయా మాటలు యువత ఆచరించాలి. భారత్ చోదక శక్తి యువతే..! ప్రభుత్వాలు "విపరీతమైన ఉచితాలాకు" స్వస్తి పలికి, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి. విద్య, వైద్యం ప్రభుత్వ రంగలోనే ఉంచాలి. పాఠశాలల్లో, విశ్వవిద్యాలయంలో మౌలిక సదుపాయాలు, గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలి. ఖాళీ పోస్టుల భర్తీకి ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి. ప్రైవేటీకరణపై నియంత్రణ ఉండాలి.. యువత అవకాశాలను అందిపుచ్చుకుని, దేశ ఆర్థికాభివృద్ధి లో కీలక పాత్ర పోషించాలి. దేశ సమగ్రాభివృద్ధిలో యువతకు సుస్థిర స్థానం కల్పించుటయే ఈ దినోత్సవం పరమార్థం. ☯

## పాఠకుల అభిప్రాయాలు పంపండి

**"ఐక్యఉపాధ్యాయ"** మాసపత్రిక ఉపాధ్యాయ సమస్యలు, ఉద్యమాలతో పాటు అనేక సామాజిక, ఆర్థిక, అకడమిక్ అంశాలపై వ్యాసాలు ప్రచురిస్తోంది. కథలు, కవితలతోపాటు పలు శీర్షికలు నిర్వహిస్తోంది. వీటిపై పాఠకుల ప్రతిస్పందనను ఆహ్వానిస్తున్నది. పత్రికలో ప్రచురితమైన అంశాలపై మీ అభిప్రాయాలు మరియు ఏఏ అంశాలు వుంటే బాగుంటుందో మా దృష్టికి తీసుకు వస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది. మీ అభిప్రాయాలు క్లుప్తంగా, సూటిగా ఉత్త రాల ద్వారాగానీ, మెయిల్ ద్వారాగానీ తెలియజేయగలరు.

**ఉత్తరాల ద్వారా...**

**"ఐక్యఉపాధ్యాయ"** యుటియఫ్ ఆఫీస్, 27-31-11, పాలపర్తి వారివీధి, గవర్నరుపేట, విజయవాడ. 520002.

ఇ-మెయిల్ **:ikyopadhyaya1975@gmail.com**కి పంపవచ్చు. **- సంపాదకవర్గం**

# ప్రాతినిధ్యాలు

**1. ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలి:**
ఉపాధ్యాయ ఖాళీ పోస్టులు నింపుటకు డిఎస్‌సి ప్రకటించాలని, ప్రాథమిక తరగతులను విడదీయవద్దని, ఉమ్మడి సర్వీస్ రూల్స్ అమలు చేయాలని, మున్సిపల్, గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టాలని, మున్సిపల్ ఉపాధ్యాయుల పిఎఫ్ ఖాతాలు ప్రారంభించాలని తదితర ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధానకార్యదర్శికి ప్రాతినిధ్యం చేయడమైనది.

**2. ఉపాధ్యాయుల ఆర్థిక, ఆర్థికేతర సమస్యలు పరిష్కరించాలి :**
11వ పిఆర్‌సి నివేదికను బహిర్గతం చేయాలని, 55% ఫిట్‌మెంట్‌తో పిఆర్‌సి అమలు చేయాలని, 01.07.2018 నుండి ఆర్థిక లాభం వర్తింపజేయాలని, ఆదర్శ పాఠశాలల మరియు రెసిడెన్షియల్ పాఠశాలల ఉపాధ్యాయుల కూడా పిఆర్‌సి వర్తింపజేయాలని, ప్రస్తుతమున్న అప్రయత్న పదోన్నతి పథకాన్ని 5/10/15/20/25గా మార్పు చేయాలని, పెన్షన్‌కు 8 సం॥ల వెయిటేజి ఇవ్వాలని, గ్రాట్యుటి 20 లక్షలుగా మంజూరు చేయాలని, పెండింగ్‌లో ఉన్న డిఏలను విడుదల చేయాలని, ముఖ్యమంత్రి హామీ మేరకు కాంట్రాక్ట్ ఉద్యోగ, ఉపాధ్యాయులను రెగ్యులరైజ్ చేయాలని, సిపిఎస్ రద్దు చేయాలని ప్రభుత్వ ప్రధానకార్యదర్శికి ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**3. మున్సిపల్ ప్రాథమిక పాఠశాలల్లో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్‌ను ఉన్నత పాఠశాలకు బదిలీ చేయాలి :**
గుంటూరు జిల్లా చిలకలూరిపేట మున్సిపాలిటీలో ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్ (గణితం) కె.తిరుపతి స్వామిని స్థానికంగా ఖాళీగా ఉన్న ఉన్నత పాఠశాలల్లోని స్కూల్ అసిస్టెంట్ (గణితం) పోస్టులోనికి బదిలీ చేయాలని మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శికి ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**4. మంగళగిరి, తాడేపల్లి నగరపాలక సంస్థ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి :**
మంగళగిరి, తాడేపల్లి నగరపాలక సంస్థల పరిధిలో పని చేయుచున్న మంగళగిరి మున్సిపల్ ఉపాధ్యాయులకు కొత్త డిడిఓ కోడ్ వచ్చే వరకు పాత డిడిఓ కోడ్‌తోనే జీతాలు చెల్లించాలని, మంగళగిరి నగరపాలక సంస్థ పరిధిలోని బిఎన్ఆర్ హైస్కూల్‌కు శాశ్వత ప్రాతిపదికన ఉపాధ్యాయ పోస్టులు మంజూరు చేసి, ఉపాధ్యాయులను నియమించాలని ప్రాతినిధ్యం చేయడమైనది.

**5. మున్సిపల్ ఉపాధ్యాయుల పదోన్నతుల సమస్యల పరిష్కారం గురించి:**
1) పదోన్నతులలో ఉపాధ్యాయులకు కేటాయించిన స్థానాలను అడ్‌హాక్‌గా పరిగణిస్తూ రాబోవు బదిలీలలో సీనియర్లకు న్యాయం చేయాలని..


కె.ఎస్.ఎస్.ప్రసాద్
రాష్ట్ర ప్రధానకార్యదర్శి

2) ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పొందిన వారి ఖాళీలను స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులకు చూపాలని...
3) దివ్యాంగులకు కేటాయించిన రోస్టర్ పాయింట్లలో తగిన అభ్యర్థులు లేనప్పుడు మరియు తగినంతమంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నప్పుడు ఆ ఖాళీలను ఇతర అభ్యర్థులకు కేటాయించాలని మున్సిపల్ శాఖ కమీషనర్‌కు ప్రాతినిధ్యం చేయడమైనది.

**6. విలీన పాఠశాలల సమస్యలు పరిష్కరించాలి :**
ఉన్నత పాఠశాలలో ప్రాథమిక పాఠశాలల విలీనం చేసే సందర్భంలో ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి 1,2 తరగతులకు 1:20, ప్రాథమికోన్నత పాఠశాలలకు 1:35, ఉన్నత పాఠశాలలకు 1:40లో ఉండే విధంగా తీసుకోవాలని, ఉన్నత పాఠశాలలో రెండు మీడియంలను పరిగణనలోకి తీసుకొని ఉపాధ్యాయుల సంఖ్యను నిర్ణయించాలని పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శికి, పాఠశాల విద్యా కమీషనర్‌కు ప్రాతినిధ్యం చేయడమైనది.

**7. భాషా వాలంటీర్లను రెన్యువల్ చేయాలి :**
ఐటిడిఏ పరిధిలో గత విద్యా సంవత్సరంలో నియమించిన 811 మంది భాషా వాలంటీర్లను 2021-22 విద్యా సంవత్సరంలో రెన్యువల్ చేస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని సమగ్ర శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ డైరెక్టర్‌కు ప్రాతినిధ్యం చేయడమైనది.

**8. మున్సిపల్ ఉపాధ్యాయుల సీనియార్టీ జాబితాలలోని లోపాలు సవరించాలి :**
మున్సిపల్ ఉపాధ్యాయుల సీనియార్టీ జాబితాకి సంబంధించి రాజమహేంద్రవరం రీజియన్‌లోని కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్‌లోని సిహెచ్‌వి రమణ, విశాఖపట్నం రీజియన్‌లోని బొబ్బిలి మున్సిపాలిటీలోని ఆర్.గౌరిశంకర్‌ల అప్పీళ్ళను పరిశీలించి పరిష్కరించాలని మున్సిపల్ డైరెక్టర్‌కు ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**9. జోన్-4 ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలి :**
ఉప ఎన్నికల దృష్ట్యా నిలిచిపోయిన జోన్-4లోని చిత్తూరు, కడప, కర్నూలు, అనంతపురం జిల్లాల్లో ఉపాధ్యాయులకు మరియు అన్ని జిల్లాలలోని ఖాళీలకు పదోన్నతులు కల్పించాలని పాఠశాల విద్య కమీషనర్ మరియు డైరెక్టర్‌కు ప్రాతినిధ్యం చేయడమైనది.

**10. చర్చలలో మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలపై ఇచ్చిన హామీలు అమలు చేయాలి :**
మున్సిపల్ ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికై యుటిఎఫ్ చేపట్టిన ధర్నా అనంతరం 12-10-2021న జరిగిన చర్చలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని మున్సిపల్ శాఖ డైరెక్టర్‌కు ప్రాతినిధ్యం చేయడం జరిగింది. ☯

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు మద్దతునిద్దాం దేశ ప్రజల ప్రజాస్వామ్య హక్కుల్ని కాపాడుకుందాం

## ఎస్‌టిఎఫ్ఐ పిలుపు

డిసెంబర్ 15, 16 తేదీల్లో హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఎస్.టి.ఎఫ్.ఐ కార్యవర్గ సమావేశాలు జరిగాయి. ఈ సందర్భంగా వివిధ అంశాలపై చర్చ, భవిష్యత్ కార్యక్రమాలు రూపొందించడంతో పాటు, పలు తీర్మానాలు చేశారు. దీనిలో ప్రధానమైనవి **23, 24 ఫిబ్రవరి 2022 న జరిగే సార్వత్రిక సమ్మెకు మద్దతు, ఎన్.ఇ.పి.-2020 రద్దు, సి పి ఎస్ రద్దు చేయాలని కోరుతూ 6 మార్చి 2022 న ఢిల్లీలో జాతీయ స్థాయి సదస్సు, మహిళలపై వివక్షత ప్రతిఘటించాలని, 14,15,16 మే 2022న విజయవాడలో 8వ జాతీయస్థాయి ఎస్.టి.ఎఫ్.ఐ. మహాసభలు.**

**సమ్మె ఎందుకు :**

దేశవ్యాప్త సమ్మెకు కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపునిచ్చింది. ఇది కార్మికుల జీతాల పెంపు కోసం కాదు. దేశ ప్రజల హక్కులను కాపాడుకునే దానికోసం. దేశ ప్రజల జీవితాలు కోసం చేస్తున్న సమ్మె. రైతాంగ ఉద్యమం చేసిన పోరాటం... బ్యాంకుల ప్రైవేటీకరణను వ్యతిరేకంగా రెండు రోజుల సమ్మె ...ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నయా ఉదారవాద విధానాలను తిప్పి కొట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఈ అన్ని పోరాటాలు మేళవించి ప్రజలందరి ప్రజాస్వామ్య హక్కులను కాపాడుకునే దానికోసం జరుగుతున్న సమ్మె. దీనిని విజయవంతం చేయడానికి ఉపాధ్యాయులను భాగస్వామ్యం చేయాలి. మన రాష్ట్రంలో పాఠశాల విద్యా రంగాన్ని కుదించడానికి, ఉపా ధ్యాయ పోస్టులు తగ్గించడానికి తీసుకు వచ్చిన సంస్కరణలను వ్యతిరేకించడానికి,ఈ సమ్మెను ఉపయోగించుకుని విస్తృతంగా కార్మిక సంఘాలతో కలిసి సమ్మె విజయవంతానికి కృషి చేయాలి.



**ఎన్.వెంకటేశ్వర్లు**
యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు

లేబర్ కోడ్లు రద్దుచేయాలని, అత్యవసరరక్షణ సేవల చట్టం రద్దుచేయాలని, ప్రైవేటీకరణ మరియు జాతీయ మానిటైజేషన్ పైప్‌లైన్‌లను ఆపడం, వ్యవసాయం విద్య ఆరోగ్యం మరియు ఇతర కీలకమైన ప్రజా వినియోగ రంగాలలో ప్రభుత్వ పెట్టుబడులు పెంచడం, గ్రామీణ ఉపాధి హామీకి కేటాయింపులు పెంచాలని, పట్టణ ప్రాంతాలకు కూడా విస్తరింప చేయాలని, సంపద పన్ను ద్వారా ధనవంతులపై పన్ను విధించడం ద్వారా వనరులను సమీకరించాలని, పెట్రోలు ఉత్పత్తులపై సెంట్రల్ ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించాలని, ధరల పెరుగుదలను నియంత్రించాలని, నూతన పెన్షన్ స్కీమ్‌ను రద్దు చేసిపాత పెన్షన్ స్కీంను పునరుద్ధరిం చాలనే డిమాండ్‌లతో జరుగుతున్న సార్వత్రిక సమ్మెను విజయ వంతం చేసుకోవాలి. విద్య ప్రభుత్వ రంగంలోనే ఉండాలని, ఉపాధ్యాయులకు హక్కుల్ని కాపాడు కోవాలని, సి.పి.ఎస్. విధానాన్ని రద్దు చేసు కోవాలని డిమాండ్లు కూడా జతకలిసిన ఈ సమ్మెను విజయవంతం చేసుకోవటం ద్వారా విద్యారంగంలో ప్రైవేటీకరణ సంస్కరణలను నిలువరించవచ్చు.

**ఎన్.ఇ.పి.2020 – సి.పి.ఎస్. రద్దు**

పార్లమెంటులో చట్టం చేయకుండానే ఎన్.ఇ.పి.-2020 దేశంలో అమలు చేసే దానికోసం అత్యంత వేగంగా కేంద్ర ప్రభుత్వం పావులు కదుపుతోంది. తన పాలకవర్గ నైజాన్ని... కొన్ని వర్గాలకు మాత్రమే చదువుకునే అవకాశాన్ని కల్పించే దానికోసం ఎన్.ఇ.పి.-2020ని ముందుకు తీసుకువచ్చింది. విద్యారంగంలో వ్యాపారీకరణ, కార్పొరేటీకరణ, మతతత్వీకరణ విధానాలను అమలు చేయడానికి పూనుకుంటుంది. ఈ విధానాలను అత్యంత దూకుడుగా మన రాష్ట్ర ప్రభుత్వం జీవో 85 ద్వారా అమలుకు పూనుకుంటుంది. ఈ విధానాల అమలు జరిగితే 54 వేల ఉపాధ్యాయ పోస్టులురద్దు అయిపోతాయి. 8వేల ప్రాథమిక పాఠశాలలు కనుమరుగై పోతాయి.

అలాగే 2001లో బికె భట్టాచార్య కమిషన్ నియమించడం ద్వారా సిపిఎస్ విధానానికి రూపకల్పన చేసిన వాజ్‌పేయి ప్రభుత్వం,2013లో చట్టం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, దీన్ని సమర్ధించిన అన్ని రాజకీయ పార్టీలు (వామపక్ష పార్టీలు తప్ప) ఉద్యోగ ఉపాధ్యాయుల సామాజిక భద్రత గా ఉన్న పెన్షన్ ని రద్దు చేశారు. భవిష్యత్తులో సిపిఎస్ విధానాన్ని రద్దు చేసుకునే దానికోసం రైతాంగ ఉద్యమ స్ఫూర్తితో పనిచేయాలని ఎస్.టి.ఎఫ్.ఐ. పిలుపు నిచ్చింది. మార్చి 6 వతేది ఢిల్లీలో జాతీయ స్థాయి సదస్సు జరుగుతుంది.దీనిని విజయవంతం చేయాలి.

**మహిళల హక్కులపై దాడి**

సి.బి.ఎస్.ఇ. పరీక్షలలో భర్త చెప్పినట్లు భార్య వినడం ద్వారా కుటుంబంలో క్రమశిక్షణ అమలవుతుందని ప్రశ్నలు ఇచ్చారు. దీనిద్వారా మహిళలకు భద్రత లేని విధానం, పురుషులకు లొంగి ఉండే విధానం అమలు చేయడం ద్వారా మనుసంస్కృతి ఆచరిం చడమే సాంప్రదాయం అని బాల్యదశ నుండి అలవర్చడం. దీనిని ప్రతి ఘటించాలని ఎస్.టి.ఎఫ్.ఐ. పిలుపు నిచ్చింది.

ఎస్.టి.ఎఫ్.ఐ. ఇచ్చిన కార్యక్రమాలను విజయవంతం చేయడం ద్వారా ప్రభుత్వం విద్య ను బాధ్యతగా తీసుకోవడానికి, విద్యారంగం లో ప్రవేటికరణ విధానాలను నిలువరించడానికి దోహదపడుతుంది.

# ప్రశ్నోత్తరాలు

నిర్వహణ : టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు
ఐక్యఉపాధ్యాయ ప్రధాన సంపాదకులు
Mail ID : **ikyopadhyaya1975@gmail.com**



**ప్రశ్న** : నేను 24 సం॥ల స్కేలు తీసుకున్న తర్వాత ఎస్‌పి పదోన్నతి పొందాను. నాకు 6 సం॥ల స్కేలు ఇవ్వ లేదు. 12 సం॥ల స్కేలు వస్తుందా? తెలుపగలరు.

**– ఎస్.జానకి రామయ్య**

**జవాబు : అవకాశం లేదు. జిఓ ఎంఎస్ నం.68 ఆర్థిక; తేదీ.12.06.2015నందు** The employees after availing the benefit of SPP-II are not eligible for the Automatic Advancement Scheme on their further promotion **అని పేర్కొనబడింది. దీని ప్రకారం మీరు క్రింద పోస్టులో 24 సం॥ల స్కేలు తీసుకున్నందున ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కేళ్ళు రావు.**

**ప్రశ్న** : నేను 2005లో నేరుగా స్కూల్ అసిస్టెంట్‌గా విధులలో చేరాను. 2017లో నాకు 12 సం॥ల సర్వీసు పూర్తి అయినది. నేను డిపార్ట్‌మెంట్ టెస్ట్ పాస్ కాలేదు. అప్పటికి నా వయస్సు 49 సం॥లు. నాకు 12 సం॥ల స్కేలు వస్తుందా? 12 సం॥ల స్కేలుకి వయస్సు మినహాయింపు వర్తించదంటున్నారు. వాస్తవమేనా?

**– దేవకృప**

**జవాబు : మీకు 12 సం॥ల స్కేలు వస్తుంది. జిఓ ఎంఎస్ నం. 225 జిఏడి; తేదీ.18.05.1999 ప్రకారం ఒక్క ప్రమోషన్ కూడా తీసుకోని వారికి 45 సం॥ల వయస్సు నిండితే డిపార్ట్‌మెంట్ టెస్ట్‌ల నుండి మినహాయింపు వర్తిస్తుంది. ఇదే విషయాన్ని ఆర్థిక శాఖ మెమో నం.21073/193/PC-II/ 2009; తేదీ. 21.02.2009 పేరా 4నందు కూడా నిర్ధారణ చేయడం జరిగింది.**

**ప్రశ్న** : ఒక ఉపాధ్యాయుడు 13 రోజులు కోవిడ్ కారణంగా సెలవు పెట్టారు. ఆ వైద్య ఖర్చులకు మెడికల్ రీయింబర్స్‌మెంట్ పెట్టారు. అతను 13 రోజులకు సమైక్యాంధ్ర సంపాదిత సెలవు వాడుకొనవచ్చునా? మెడికల్ రీయింబర్స్‌మెంట్ క్లైమ్ చేసినందున సమైక్యాంధ్ర సెలవు వాడుకొనరాదని అభ్యంతరం తెలుపుతున్నారు. సరియైనదేనా?

**– పవన్ కుమార్**

**జవాబు** : నగదుగా మార్చుకోవటం మినహా మిగిలిన సందర్భంలో సమైక్యాంధ్ర సంపాదిత సెలవు సాధారణ సంపాదిత సెలవు మాదిరిగానే వాడు కోవచ్చు. అందువలన సమైక్యాంధ్ర సంపాదిత సెలవును వైద్య కారణములపై వాడుకొనవచ్చు.

**ప్రశ్న** : ఉద్యోగి మరణిస్తే అంత్యక్రియల ఖర్చు ఎంత చెల్లిస్తారు? పెన్షనర్ చనిపోతే ఎంత చెల్లిస్తారు?

**– బి.విశ్వనాథం, శ్రీకాకుళం**

**జవాబు : జిఓ ఎంఎస్ నం.91 జిఏడి; తేదీ.13.04.2016 ప్రకారం ఉద్యోగి మరణిస్తే రూ.15000/–లు అంత్య క్రియల ఖర్చుగా చెల్లిస్తారు. పెన్షనర్ చనిపోతే జిఓ ఎంఎస్ నం.39 ఆర్థిక; తేదీ.08.03.2016 ప్రకారం రూ.15000/–లు లేదా నెల పెన్షన్‌లలో ఏది ఎక్కువైతే అది చెల్లిస్తారు.**

**ప్రశ్న** : ఒక ఉపాధ్యాయుడు మెడికల్ ఇన్‌వాలిడేషన్ తీసుకోవాలనుకుంటున్నారు. వారి కుమారునికి ఉద్యోగం రావాలంటే ఇంకా 5 సం॥ల సర్వీసు ఉండాలంటున్నారు. ఆ సర్వీసు ఎప్పటి నుండి లెక్కిస్తారు.

**– జనార్ధనరావు, కడప**

**జవాబు : జిఓ ఎంఎస్ నం.182 జిఏడి; తేదీ.22.05.2014 ప్రకారం ఆ ఉద్యోగి అభ్యర్ధనను మెడికల్ బోర్డు అప్రూవ్ చేసిన తేదీ నుండి 5 సం॥ల సర్వీసు ఉండాలి.**

**ప్రశ్న** : ఉపాధ్యాయుడు సస్పెన్షనల్ ఉన్నప్పుడు పెరిగిన డిఏ సబ్సిస్టెన్స్ అలవెన్సును లెక్కిస్తారా?

**– రహమాన్, చిత్తూరు**

**జవాబు : లెక్కిస్తారు. సర్క్యులర్ మెమో నం.13262/507/** FR.II **/ 2009; తేదీ.26.08.2009 ప్రకారం సస్పెన్షన్‌లో ఉండగా పెరిగిన డిఏ సబ్సిస్టెన్స్ అలవెన్స్‌కు లెక్కిస్తారు.**

**ప్రశ్న** : నేను 1994 డిఎస్‌సి ద్వారా ఎంపిక కాబడి అప్రెంటీస్ టీచర్‌గా సర్వీసులో చేరాను. రెండవ సంవత్సరంలో నాకు 29 రోజులు వైద్య కారణము లపై అర్ధజీతపు సెలవు మంజూరు చేసారు. ఆ సెలవును సెలవు ఖాతాలో తగ్గించలేదు. ప్రస్తుత ఎంఇఓ గారు ఆ సెలవును తగ్గించాలని, అదనంగా మంజూరు చేసిన సెలవుకు జీత నష్టపు సెలవుగా పరిగణిస్తామని అంటున్నారు. సరియైనదేనా?

**– కిరణ్ కుమార్, విశాఖపట్నం**

**జవాబు : కాదు. జిఓ ఎంఎస్ నం.134 విద్య; తేదీ.10.06. 1996నందు అప్రెంటీస్ ఉపాధ్యాయులకు రెగ్యులర్ ఉపాధ్యా యులకు వర్తించే అన్ని సెలవులతో పాటు** FR.II **ప్రకారం 30 రోజులు అర్ధజీతపు సెలవులు వర్తిస్తాయని పేర్కొన్నారు. కావున మీకు మంజూరు చేసిన సెలవు సరియైనదే. సెలవు ఖాతాలో తగ్గించ నవసరం లేదు.**

జిల్లా మహాసభ

# ప్రభుత్వ విద్యారంగాన్ని రక్షించుకుందాం




**శ్రీకాకుళం :** యుటియఫ్ శ్రీకాకుళం జిల్లా 16వ విద్యా వైజ్ఞానిక మహాసభలు కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో డిసెంబర్ 19,20 తేదీలలో జరిగాయి.

ముందుగా ఉపాధ్యాయులతో మహా ర్యాలీ జరిగింది. అనంతరం యుటియఫ్, ఎస్‌టిఎఫ్‌ఐ పతాకాన్ని పొందూరు అప్పారావు, చౌదరి రవీంద్ర ఆవిష్కరించారు.

మహాసభకు యుటియఫ్ జిల్లా అధ్యక్షులు పొందూరు అప్పారావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగ రక్షణ కోసం ఉపాధ్యాయ సంక్షేమం కోసం నిరంతర కృషి చేస్తున్న యుటియఫ్ ఉద్యమాల్ని బలోపేతం చేయాలని కోరారు.

జిల్లా మహాసభల ఆహ్వాన సంఘం ఛైర్మన్ ప్రముఖ సామాజిక వేత్త మామిడి గోవిందరావు ఆహ్వాన సంఘ అధ్యక్షోపన్యాసం ఇస్తూ పాతపట్నం నియోజకవర్గంలోని కొత్తూరులో జరుగుతున్న జిల్లా మహాసభలను నిర్వహించడాన్ని స్వాగతించారు.

యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు ప్రసంగిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ఇపి 2020 ద్వారా ప్రభుత్వ విద్యా రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నదని, ఉద్యమాల ద్వారా తిప్పి కొట్టాలని పిలుపు నిచ్చారు.

యుటియఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు ప్రస్తుత పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు ప్రసంగిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ రంగ సంస్థలను, ఆర్థిక సంస్థలను చివరికి విద్యారంగాన్ని సైతం అదానీ, అంబానీలకు తాకట్టు పెడుతున్న పరిస్థితి ఉందన్నారు.

సభలలో విశిష్ట అతిథులు పడాల భూదేవి, యుటియఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి బొడ్డేపల్లి మోహనరావు, రాష్ట్ర కార్యదర్శి సిహెచ్. రవీంద్ర తదితరులు ప్రసంగిస్తూ ఉపాధ్యాయ ఉద్యమాన్ని రక్షించు కోవడం ద్వారా ప్రభుత్వ విద్యారంగం బలోపేతం అవుతుందన్నారు.

భోజనానంతరం పొందూరు అప్పారావు అధ్యక్షతన జరిగిన ప్రతినిధుల సభలో యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు ప్రసంగిస్తూ అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ సూత్రాలకు అనుగుణంగా అవినీతి, అక్రమాలకు వ్యతి రేకంగా యుటియఫ్ శ్రేణులు పోరాడాలని పిలుపునిచ్చారు.

యుటియఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ ప్రసంగిస్తూ ఉపాధ్యాయులుగా ఆర్థిక అసమానతలు, కుల మత భావనలు, అశాస్త్రీయ భావనలు లేని శాస్త్రీయ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

సభలో జిల్లా ప్రధానకార్యదర్శి సంపతిరావు కిషోర్‌కుమార్ కార్యదర్శి నివేదికను, ఆర్థిక నివేదికను జిల్లా కోశాధికారి బి.శ్రీరామ మూర్తి, ఐక్యఉపాధ్యాయ నివేదికను జిల్లా కార్యదర్శి పి.వాసు, సిపిఎస్ నివేదికను వై.ఉమాశంకర్, మహిళా నివేదికను వసుంధర, ఐటిడిఏ నివేదికను కె.కృష్ణారావు, సోషల్ మీడియా నివేదికను ఆర్.మోహన రావు, ఆడిట్ నివేదికను బి.రవికుమార్, సాంస్కృతికరంగ నివేదికను కె.గౌరునాయుడు, మున్సిపల్ నివేదికను పి.సూర్యప్రకాశరావు ప్రవేశ పెట్టారు. సభలో 1100మంది ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.

రెండవ రోజున నివేదికలపై చర్చలు, ఆమోదం అనంతరం పలు తీర్మానాలను ఆమోదించారు. తదుపరి జిల్లా నూతన కమిటీ ఎన్నిక కావడం జరిగింది. ఎన్నికల అధికారిగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వి.మహేష్, పరిశీలకులుగా రాష్ట్ర కార్యదర్శి చౌదరి రవీంద్ర రాష్ట్ర అధ్యక్షులు ఎన్. వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా హాజరైనారు. నూతన కమిటీ గౌరవ అధ్యక్షులు భాస్కరరావు, అధ్యక్షులు పి.అప్పారావు సహాధ్యక్షులు బి.ధనలక్ష్మి, ఎల్ బాబురావు, ప్రధాన కార్యదర్శిగా ఎస్ కిషోర్ కుమార్, కోశాధికారిగా బి.శ్రీరామ్మూర్తి, కార్యదర్శులుగా పి వాసు, పి సూర్య ప్రకాషరావు, హెచ్.అన్నాజీ రావు, టి.వి.టి భాస్కరరావు, యం వెంకటరమణ, కె.దాలయ్య, కె రమేష్, జి మాధవరావు, ఆర్ పరమేశ్వరరావు, జి శ్రీరామచంద్రమూర్తి, యం పైడిరాజు, వై వాసుదేవరావు, పి మురళీధరరావు,జి. సురేష్ జి రాము, కె బాలమురళీకృష్ణ, జి శారద, పి వసుంధరాదేవి, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా బి రవి కుమార్, సభ్యులుగా ఎస్ మహేశ్వర్ రావు, యం కృష్ణమూర్తి, ఏ వి నాయుడు, యస్ శ్రీనివాస రావు, సుదర్శన్ బెహరా, బి.గణపతిరావు ఎన్నిక కాబడ్డారు. రాష్ట్ర కౌన్సిలర్లగా జి గిరిధర్, ఎస్ కిషోర్ కుమార్ పి అప్పారావు, వై ఉమాశంకర్, డి ప్రకాష్ రావు, కె. వైకుంటరావు, ఆర్.దమయంతి, బి రాజకుమారి, బి చిట్టిబాబు, కే కృష్ణారావు, జి కోదండ రావు,యం వాగ్దేవి, ఎస్ వెంకట్రావు, కె వి శ్రీరామ్మూర్తి, మహిళా కన్వీనర్‌గా ఎస్ సి పి ఎస్ కమిటీ కన్వీనర్ గా జి.నారాయణరావు,అకడమిక్ సెల్ కన్వీనర్ గా ఎల్.వి. చలం, కో కన్వీనర్ గా జి.రమేష్, ప్రచురణల కమిటీ కన్వీనర్‌గా బి రవికుమార్, మున్సిపల్ కమిటీ కన్వీనర్‌గా పి సూర్యప్రకాశరావు, ఐ టి డి ఎ కన్వీనర్ గా కృష్ణారావు, కల్చరల్ కమిటీ కన్వీనర్ గా గౌరినాయుడు, ఐక్య ఉపాధ్యాయ కన్వీనర్ గా పి.వాసు,సోషల్ మీడియా కన్వీనర్ గా ఆర్ మోహన్ రావు ,టెక్నికల్ కమిటీ కన్వీనర్ గా జి వాసుదేవరావు కో కన్వీనర్ సురేష్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నిక కాబడ్డారు.

జిల్లా మహాసభ

# ఘనంగా యుటియఫ్ 16వ జిల్లా విద్యా వైజ్ఞానిక మహాసభలు



**విజయనగరం :** డిసెంబర్ 5న జిల్లా, పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా అధ్యక్షులు జెఆర్‌సి పట్నాయక్ పతాక ఆవిష్కరణ చేసి జిల్లా మహాసభలను ప్రారంభించారు. కా॥ కే. శేషగిరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన అనంతరం గౌరవాధ్యక్షులు ఏ.సత్యశ్రీనివాస్ సంతాప తీర్మాణం ప్రవేశ పెట్టారు. అనంతరం అధ్యక్షులు జెఆర్‌సి పట్నాయక్ అధ్యక్షతన జరిగిన యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తక్షణం పిఆర్‌సిని ప్రకటించాలని, ఎన్ఇపిని రద్దు చేయాలని, ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేయాలని కోరారు. ప్రధానకార్యదర్శి జెఆర్‌విఆర్‌కె ఈశ్వరరావు కార్యదర్శి నివేదిక ప్రవేశ పెట్టి భవిష్యత్ కర్తవ్యాలను నిర్ధేశించటం జరిగింది.

రాష్ట్ర కార్యదర్శి ఎస్.మురళీమోహనరావు మాట్లాడుతూ శేషగిరి ఆశయాలను కొనసాగించాలని అందుకు ఎన్ఇపికి వ్యతిరేక పోరాటాలు విజయవంతం చేయాలని, శేషగిరి విజ్ఞాన కేంద్రం నిర్మాణంకు తగు ప్రణాళిక వేయాలని కోరారు.

రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.విజయగౌరి మాట్లాడుతూ సంఘం నిర్మాణం కోసం శేషగిరి ఆశయాల సాధనకోసం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రైవేటీకరణ వ్యతిరేక విధానాలు తిప్పి కొట్టాలని కోరారు. మహిళా సబ్ కమిటీ కన్వీనర్ వి.రాధాభవాని మహిళా విభాగం రిపోర్టును, సిపిఎస్ సబ్ కమిటీ కన్వీనర్ సిపిఎస్ రిపోర్టును, మున్సిపల్ సబ్ కమిటీ కన్వీనర్ కె.భాస్కరరావు, మున్సిపల్ విభాగం రిపోర్టును, ఐక్యఉపాధ్యాయ పత్రిక రిపోర్టును గౌరవాధ్యక్షులు ఏ.సత్యశ్రీనివాస్, ఐటిడిఏ విభాగం రిపోర్టును ఏ.కృపానందంలు ప్రవేశ పెట్టారు.

యుటియఫ్ రాష్ట్ర కౌన్సిలర్ డి.రాము మాట్లాడుతూ భవిష్యత్ కర్తవ్యాలు విజయవంతానికి అందరూ కృషి చేయాలని కోరారు. ఎన్నికల అధికారిగా సిహెచ్.రవీంద్ర వ్యవహరించారు. ఈ సమావేశంలో పలు తీర్మానాలను ఆమోదించారు. అనంతరం నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

**నూతన కమిటీ :** గౌరవాధ్యక్షులు ఏ.సత్యశ్రీనివాస్ అధ్యక్షులు జెఆర్‌సి పట్నాయక్, సహాధ్యక్షులు బి.విజయకుమార్, జి.పార్వతి, ప్రధానకార్యదర్శి జెఏవిఆర్‌కె ఈశ్వరరావు, కోశాధికారి సిహెచ్. భాస్కరరావు.

కార్యదర్శులు : బి.కూర్మారావు, ఏ.కృపానందం, కె.మురళి, ఎన్. శ్రీనివాసరావు, వి.జ్యోతి, కె.భాస్కరరావు, ఎం.శంకరరావు, ఎం. కేశవరావు, పి.త్రినాథ్, కె.ప్రసాదరావు, ఏ.కుసుమన్న, ఆర్.ఏ.వి. సూర్యారావు, పి.వాసుదేవరావు, జి.వి.రమణ, సిహెచ్. తిరుపతి నాయుడు.

ఆడిట్ కమిటీ : కన్వీనర్ జి.రాజారావు, సభ్యులు జి.వెంకట నాయుడు, జి.వి.నారాయణ, ఎం.రాజు, ఎం.సింహాద్రి నాయుడు, ఏ.శంకరరావు, పి.శ్రీనివాసరావు.

రాష్ట్ర కౌన్సిలర్లు : జె.ఏ.వి.ఆర్.కె.ఈశ్వరరావు, జెఆర్‌సి పట్నాయక్, ఎస్.మురళీమోహనరావు, డి.రాము, కె.విజయగౌరి, ఐ.రాజమణి, కె.అప్పారావు, ఎం.అప్పలనాయుడు, వి.ప్రసన్న కుమార్, కె.శ్రీనివాసరావు, టి.రమేష్.

## మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా వెబినార్ సమావేశం

ప్రపంచ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎస్.టి.ఎఫ్.ఐ., ఎన్.ఎఫ్.డబ్ల్యు.టి.పిలుపు ననుసరించి ఏపీ యుటిఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల యుటిఎఫ్ మహిళా బాధ్యులకు డిసెంబరు 10న వెబినార్‌ను నిర్వహించడం జరిగింది. ఈ వెబినార్‌నందు "మహిళా హక్కులు మానవ హక్కులే" అనే అంశం చర్చించడం జరిగింది. సమావేశానికి ఏపీ యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షురాలు ఎ.నాగ కుసుమకుమారి అధ్యక్షత వహించారు.

ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా బెంగళూరు యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ ఆచార్య కె.ఆశాజ్యోతి సందేశం ఇవ్వడం జరిగింది. ఈ సందేశంలో పురాణాలలో మహిళలు వివక్షతతో ఏ విధంగా రూపొందించబడ్డారో, స్వాతంత్రం ముందు తర్వాత మహిళలు ఎదుర్కొన్న వివక్షత గురించి వివరించారు.

ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రం నుండి ఎన్.ఎఫ్.డబ్ల్యు.టి. జాతీయ అధ్యక్షులు యం.సంయుక్త, ఎస్.టి.ఎఫ్.ఐ. ఉపాధ్యక్షులు ఎన్. అరుణకుమారి, ఎన్.ఎఫ్.డబ్ల్యు.టి. రాష్ట్ర కన్వీనర్ కె.విజయ్ గౌరీ,ఎన్.ఎఫ్.డబ్ల్యు.టి. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. శ్రీదేవి, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు ఎస్.ఎస్. నాగమణి, ఎన్. నాగమణి, జిల్లాల, మండల ఉపాధ్యక్షులు, మహిళా సబ్ కమిటీ కన్వీనర్లు, సభ్యులు, మహిళ స్టేట్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

జిల్లా మహాసభ

# యుటియఫ్ 16వ మహాసభలు విజయవంతం



**తూర్పుగోదావరి :** యుటియఫ్ 16వ జిల్లా మహాసభలు ఉప్పాడ కొత్తపల్లి హైస్కూల్ నందు డిసెంబర్ 11న జరిగింది. జిల్లా అధ్యక్షుడు టి.రవిచక్రవర్తి అధ్యక్షతన వహించిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు, జెడ్పి చైర్మన్ వి.వేణుగోపాల్, వైస్ చైర్మన్ బి. అనుబాబు, స్థానిక జెడ్పిటిసి తులసీకుమార్, జెడ్పి సిఇఓ ఎన్.వి.వి. సత్యనారాయణ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు టి.రవిచక్రవర్తి మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఈనాడు అనేక సమస్యలతో ఉన్నారని, వాటిని పరిష్కరించకునేందుకుగాను నిరంతరం పోరాటం చేస్తూ మీకు అండగా ఉంటుందని తెలియజేసారు.

ముఖ్య అతిథులు ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పాలక వర్గాలు తీసుకునే స్వార్ధ పూరిత నిర్ణయాలతో ఉపాధ్యాయులు, ఉద్యోగులు తీవ్రంగా నష్ట పోతున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేటీకరణ ధ్యాసలో నడుస్తూ ప్రభుత్వరంగ సంస్థలు అన్నింటిని అమ్మేస్తున్నా యన్నారు. నల్ల చట్టాలు చేస్తూ ప్రజలకు ఆందోళలనకు గురి చేస్తున్నా యన్నారు. శాసనమండలిలో పిఆర్సి, పెండింగ్ డిఏలు, సిపిఎస్ రద్దు తదితర అంశాలను ప్రస్తావించినా ప్రభుత్వం నుండి సమాధానం రావడం లేదన్నారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీలుగా ఉన్న మేము నిరాహార దీక్షలు చేసి ప్రభుత్వ విధానాలను ఎండగడుతున్నామన్నారు.

అనంతరం రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ డి.వి.రాఘవులు మాట్లాడుతూ పిఆర్సి ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు తాత్సారం చేస్తుందో మనమంతా గమనించాలని తెలిపారు.

రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.యస్.యస్.ప్రసాద్ మాట్లాడుతూ "నాడు-నేడు" పేరుతో పాఠశాలలను అభివృద్ధి చేసారుకాని, 172 సర్క్యులర్ ద్వారా 3,4,5 తరగతులు విలీనం ద్వారా విద్యారంగాన్ని మొత్తం భ్రష్టుపట్టించారన్నారు. 27 రకాల యాప్‌లను ప్రవేశపెట్టి విద్యార్థులకు బోధన చేయకుండా పాలకులు ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు.

జిల్లా పరిషత్ చైర్మన్ వేణుగోపాల్ మాట్లాడుతూ యుటియఫ్ తలచుకుంటే దేనినైనా సాధించగలదని నిరూపించారన్నారు. వైస్ చైర్మన్ అనుబాబు మాట్లాడుతూ కార్పొరేట్‌లను ధీటుగా ఎదిరించి నిలబడిన గొప్ప సంఘంగా యుటియఫ్ నిలబడిందని తెలిపారు.

జిల్లా పరిషత్ సిఇఓ ఎన్.వి.వి.సత్యన్నారాయణ మాట్లాడుతూ సమస్యలు సాధించడంలో యుటియఫ్ ఎప్పుడు ముందుంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంపిపి కారె సుధాశ్రీనివాస్, దున్నా వీరభద్ర రావు, మాజీ ఎంఇఓ, మాదిరెడ్డి దొరబాబు ఎంపిటిసి, అమినాబాద్ సర్పంచ్ చినబాబు, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాస్త్రి, యుటియఫ్ జిల్లా కోశాధికారి నగేష్, ఎస్‌టిఎఫ్ఐ జాతీయ కార్యదర్శి, ఉపాధ్యక్షురాలు ఎన్.అరుణకుమారి, రిటైర్డ్ ఉపాధ్యాయులు విపివి సత్యన్నారాయణను ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు అభినందించారు. చివరగా యుటియఫ్ మండల అధ్యక్షులు జె.ప్రసాద్ వందన సమర్పణ చేసి తొలిరోజు కార్యక్రమాన్ని ముగించారు.

రెండవ రోజు కార్యక్రమంలో చెన్నుపాటి వర్ధంతి సభను జిల్లా అధ్యక్షులు టి.రవిచక్రవర్తి అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ చెన్నుపాటికి నిజమైన వారసులుగా యుటియఫ్ ఉపాధ్యాయులు నిలుస్తున్నారని తెలిపారు. క్రమశిక్షణకు మారుపేరుగా, విద్యారంగంలో లోపాలను సవరించాలని పెద్ద ఎత్తున పోరాటం చేస్తూ, అనునిత్యం ఉపాధ్యాయుల సంక్షేమానికి కృషి చేస్తుందని తెలియజేసారు.

యుటియఫ్ సీనియర్ నాయకులు గారా చిట్టిబాబు మాట్లాడుతూ చెన్నుపాటి వారసులు అప్పారి వెంకటస్వామి, ముత్తారావు ఉపాధ్యాయ ఉద్యమాన్ని, చెన్నుపాటి లక్ష్యాలను ముందుకు తీసుకువెళ్ళారని అన్నారు.

అనంతరం కార్యదర్శి నివేదికను జిల్లా ప్రధానక్యాదర్శి ఎస్.జ్యోతి బసు ప్రవేశపెట్టగా మొత్తం '71' యూనిట్లు వారు ఏకగ్రీవంగా ఆమోదించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతూ ఉపాధ్యాయుల సమస్యలు తీర్చమని నివేదికలు ప్రవేశపెట్టారు. సభ తీర్మానాలు అన్నింటిని ఏకగ్రీవంగా ఆమోదించింది.

తూర్పుగోదావరి జిల్లా శాఖ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. రాష్ట్ర కార్యదర్శి బి.గోపీమూర్తి ఎన్నికల అధికారిగా వ్యవహరించారు.

జిల్లా అధ్యక్షులుగా టి.వి.జి.జి.ఆర్.చక్రవర్తి, ప్రధాన కార్యదర్శిగా ఎస్.జ్యోతిబసు మరియు 25మంది కూడిన ఆఫీస్ బేరర్స్‌ను ఎన్నుకున్నారు. 35మంది కుటుంబ సంక్షేమ సంఘ సభ్యులు, 28మంది రాష్ట్ర కౌన్సిలర్లను, 12మంది ఆడిట్ కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

జిల్లా మహాసభ

# ఘనంగా ప్రారంభమైన యుటియఫ్ 16వ జిల్లా మహాసభలు





**పశ్చిమగోదావరి :** యుటియఫ్ పశ్చిమగోదావరి జిల్లా 16వ జిల్లా మహాసభలు భీమవరంలో జనవరి 2న ఘనంగా ప్రారంభమైనవి. సుమారు 1500మంది హాజరైనారు. మహాసభలు ప్రారంభం సూచికంగా భీమవరం ఎన్ఆర్ ఆడిటోరియం నుండి ప్రాంగణం వరకు మహా ప్రదర్శన జరిగింది. ప్రదర్శన అనంతరం జాతీయ పతాకాన్ని ఎన్సిహెచ్బిఆర్ఎం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయు లు శ్రీనివాసరావు, ఎస్టిఎఫ్ఐ పతాకాన్ని పూర్వ రాష్ట్ర కార్యదర్శి ఏ.ఇజ్రియేట్‌రాజు, యుటియఫ్ పతాకాన్ని పూర్వ రాష్ట్ర కార్యదర్శి ఎస్.జయప్రభ ఆవిష్కరించారు. పతాక ఆవిష్కరణలు అనంతరం యుటియఫ్ జిల్లా అధ్యక్షులు పి.జయకర్ అధ్యక్షతన ప్రారంభ సభ జరిగింది. ఈ ప్రారంభ సభలో యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. వెంకటేశ్వర్లు ప్రారంభ సందేశం చేస్తూ ముఖ్యమంత్రి తన పాద యాత్రలో ఈ రాష్ట్ర ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఇళ్ళ వెంకటేశ్వరరావు కేంద్ర ప్రభుత్వం మోనిటైజేషన్ పేరుతో ప్రభుత్వరంగ సంస్థలను సౌకర్యాల కల్పన పేరుతో కార్పొరేట్ సంస్థలకు తీసుకు వస్తుందని అన్నారు.

అదాని, అంబానీలకు అనుకూల చట్టాలను చేస్తూ దేశ సంపదను వారికి దారాదత్తం చేస్తుందని విమర్శించారు. టీచర్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ విద్యాస్కరణల అంశంపై మాట్లాడారు. విద్యా సంస్కరణల పేరుతో 35వేల ప్రాథమిక పాఠశాలను మూతవేస్తున్నారన్నారు. 80 వేల ఉపాధ్యాయ పోస్టులు రద్దు అవుతున్నాయన్నారు. సక్సెస్ పాఠశాలలను సింగిల్ మీడియంగా మార్చేస్తున్నారు. ఈ సంస్కరణల ఫలితంగా పేద విద్యార్థులకు 3వ తరగతిలోనే ప్రభుత్వ విద్య దూరం అవుతుంది. ఉపాధ్యాయుల సంఖ్య కుదించబడుతుంది. పోస్టులు రద్దు అవ్వడం వలన నిరుద్యోగులకు ఉద్యోగాలు రాకుండా పోతుం దన్నారు. ఇన్ని అనార్థాలు ఉన్న సంస్కరణలను విరమించుకోవాల న్నారు.

ఉండి ఎమ్మెల్యే మంతెన వెంకటరాజు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనదని అటువంటి వారి సమస్యలు ప్రభుత్వం పరిష్క రించాలి అన్నారు. భీమవరం జెడ్‌పిటిసి కె.నర్సింహరావు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి జగన్‌మోహన్ రెడ్డి గారు సానుకూలంగా ఉన్నారని సమస్యలు అన్ని పరిష్కారం అవుతాయన్నారు.

సిఐటియు నాయకులు జెఎన్‌వి గోపాలన్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి యుటియఫ్‌తో కలిసి పని చేస్తామన్నారు.

ఈ సమావేశంలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.గోపీమూర్తి, పూర్వపు రాష్ట్ర కార్యదర్శులు ఏ.ఇజ్రాయేల్‌రాజు, ఎం.రామకృష్ణ, ఎస్.జయప్రభ, భీమవరం తాలూకా పెన్షనర్స్ సంఘం అధ్యక్షులు జి.జేమ్స్, జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధానకార్యదర్శి మల్లుల శ్రీనివాస్, ప్రజానాట్యమండలి నాయకులు చైతన్య ప్రసాద్, జిల్లా గౌరవాధ్యక్షులు ఎం.వి.శ్యాంబాబు, సహాధ్యక్షులు ఏ.కె.వి. రామభద్రం, వి.కనకదుర్గ, జిల్లా కోశాధికారి ఆర్.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

రెండవ రోజు ప్రతినిధుల సభ జరిగింది. నివేదికలు ప్రవేశ పెట్టిన తదుపరి చర్చించి ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం నూతన కమిటీలను ఎన్నుకున్నారు.



జిల్లా మహాసభ

# దాచూరి రామిరెడ్డి విజ్ఞాన్ భవన్ ప్రారంభోత్సవం




**ప్రకాశం జిల్లా** మహాసభలు డిసెంబర్ 19,20 తేదీల్లో జరిగింది. మొదటి రోజు కందుకూరు డివిజన్ (కందుకూరు, పొన్నలూరు, వి.వి.పాలెం, గుడ్లూరు, యల్.సముద్రం మండల శాఖలు) ఆధ్వర్యంలో నిర్మించబడిన యు.టి.యఫ్ ఆఫీస్ దాచూరి రామిరెడ్డి విజ్ఞాన్ భవన్ ప్రారంభోత్సవం జరిగింది.

ఈ భవన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక శాసనసభ్యులు మానుగుంట మహీధర్‌రెడ్డి, శాసనమండలి సభ్యులు వి.బాల సుబ్రమణ్యం, వై.శ్రీనివాసులురెడ్డి, టి.మాధవరావు, మాజీ శాసన సభ్యులు పోతుల రామారావు, బీద మస్తాన్, యు.టి.యఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు పి.బాబురెడ్డి, రాష్ట్ర కోశాధికారి కొమ్మోజు శ్రీనివాసరావు హాజరైనారు. సీనియర్ కామ్రేడ్ ముప్పరాజు కోటేశ్వరరావు యు.టి.యఫ్ పతకాన్ని ఎగురవేసారు.

అనంతరం మహాసభల వేదిక వద్ద జాతీయ పతాకాన్ని గౌరవ యం.యల్.సి. వి.బాలసుబ్రమణ్యం, యస్‌టియఫ్ఐ పతాకాన్ని సీనియర్ నాయకులు యం.వెంకటేశ్వరరెడ్డి, యు.టి.యఫ్ పతాకాన్ని జిల్లా అధ్యక్షులు యస్.రవి ఎగురవేయడం జరిగింది.

ప్రారంభ సభకు యం.లెనీన ఆహ్వానం పలుకగా కె.వెంకటేశ్వర్లు అధ్యక్షులుగా వ్యవహరించారు. ఆహ్వాన సంఘం అధ్యక్షులు కె.జనార్ధన్ స్వాగతోపన్యాసం చేసారు. ప్రారంభ సభలో శ్రీపతిభ విద్యాసంస్థల అధినేత యన్.వెంటేశ్వర్లు కూడా పాల్గొన్నారు.

అనంతరం జిల్లా శాఖ అధ్యక్షులు యస్.రవి అధ్యక్షతన విద్యా సదస్సు ప్రారంభమయ్యింది. యం.యల్.సి వి.బాలసుబ్రమణ్యం ప్రధాన వక్తగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం నూతన విద్యా విధానం పేరుతో పాఠశాల విద్యారంగంలో గందరగోల పరిస్థితులు తీసుకువస్తుందని, విలీనం పేరుతో రాష్ట్రంలో ప్రాథమిక విద్యా రంగాన్ని లేకుండా చేసి తద్వార ఉపాధ్యాయుల పోస్టులను తగ్గించుకొనేందుకు చూస్తుందని విమర్శించారు. అనంతరం రాష్ట్ర గౌరవాధ్యక్షులు పి.బాబురెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో ఉపాధ్యాయలకు బోధనేతర పనులు యాప్‌లు, ఆన్‌లైన్ పనులు ఎక్కువై బోధనపై దృష్టి పెట్టలేని పరిస్థితులు కల్పించారని అన్నారు. వెంటనే యాప్‌ల భారాన్ని తగ్గించాలని, ఉపాధ్యాయుల కొరతను తీర్చేందుకు అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లను ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం ఉపాధ్యాయుల మహా ప్రదర్శన జరిగింది.

మధ్యాహ్నం జిల్లా మహిళా కన్వీనర్ జి.వీరమ్మ అధ్యక్షతన మహిళా సభ జరిగింది. మహిళా సదస్సుకు సుమారు 500మంది మహిళలు హాజరైనారు. ముఖ్యవక్తగా రమాదేవి హాజరై మహిళా సాధికారిత అనే అంశముపై ప్రసంగించారు.

సాయంత్రం ఉద్యమ సదస్సు జిల్లా శాఖ ప్రధానకార్యదర్శి ఓ.వి.వీరారెడ్డి అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.యస్.యస్.ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

ప్రస్తుతం జె.ఎ.సి ప్రభుత్వంతో జరుపుతున్న చర్చల సారాంశాన్ని, పి.ఆర్.సి, సి.పి.యస్, డి.ఎలు మొదలగు అనేక విషయాలపై ప్రభుత్వ వైఖరిని వివరించారు. ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ఈ ప్రభుత్వం విఫలమైనదని విమర్శించారు.

రెండవ రోజు జిల్లా అధ్యక్షులు ఎస్.రవి అధ్యక్షతన ప్రతినిధుల సభ జరిగింది. ఈ సభను రాష్ట్ర కోశాధికారి కొమ్మోజు శ్రీనివాసరావు ప్రారంభించారు.

అనంతరం జిల్లా ప్రధానకార్యదర్శి ఓ.వీ. వీరారెడ్డి కార్యదర్శి నివేదికను, కె.లక్ష్మినారాయణ ఆర్థిక నివేదికను, ఎం.రాము ఆడిట్ నివేదికను, జె.కేశవరాజు, డి.వీరాంజనేయులు, జి.వీరమ్మ, ఎస్.కె. అబ్దుల్‌హై ఇతర నివేదికలను ప్రవేశ పెట్టారు. చర్చల అనంతరం నివేదికలను ఆమోదించారు.

అనంతరం నూతన కమిటీలను ఎన్నుకున్నారు. రాష్ట్ర సహాధ్యక్షులు కె.సురేష్ కుమార్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు.

**నూతన కమిటీ :** గౌరవాధ్యక్షులు యన్.రామచంద్రారెడ్డి, అధ్యక్షులు ఓ.వి.వీరారెడ్డి, సహాధ్యక్షులు జె.కేశవరాజు జి.ఉమా మహేశ్వరి, ప్రధానకార్యదర్శి యస్.రవి, కోశాధికారి కె.లక్ష్మి నారాయణ

**కార్యదర్శులు :** పి.ప్రభాకర్, యన్.చిన్నస్వామి, షేక్.రహంతుల్లా, బి.బిక్షాలుబాబు, షేక్.జానీబాషా, యన్.వెంకటేశ్వరరావు, షేక్.అబ్దుల్‌హై, బి.వి.నరసింహరావు, యు.చెంచయ్య, బి.విశ్వనాద్, ఐ.వి.రామిరెడ్డి, జి.మధుసూదనరావు, కె.రవిబాబు, జి.సతీష్, బి.రంగారెడ్డి, పి.హరిబాబు, డి.వెంకటరెడ్డి, యం.లెనీనా, వి.విజయ లక్ష్మి.

**రాష్ట్ర కౌన్సిలర్లు :** ఓ.వి.వీరారెడ్డి, యస్.రవి, పి.రాజసులోచన, యన్.ఉమామహేశ్వరి, బి.శ్రీరాములు, యన్.పాపారావు, బి.శ్రీనివాసరెడ్డి, ఎ.శ్రీనివాసరావు, టి.రాజశేఖర్, పి.రమణారెడ్డి, యం.శ్యామ్‌రాజ్, పి.రమణారెడ్డి, పి.తిరుపతయ్య, డి.వీరాంజనేయులు, కె.వెంకటేశ్వర్లు, యస్.వి.కొండారెడ్డి, వై.వెంకట్రావు, జి.వీరమ్మ, బి.పార్వతమ్మ.

**ఆడిట్ కమిటీ సభ్యులు :** కన్వీనర్ యం.రాము, సభ్యులు : యస్.శ్రీనివాసులు, ఎ.గోపాల్‌రెడ్డి, యస్.సాంబశివరావు, బి.బుజ్జి బాబు, పి.రామాంజనేయులు, వి.వెంకటరెడ్డి, కె.రమేష్‌బాబు, టి.సరోజిని, జె.బాబురావు.

జిల్లా మహాసభ

# విలీనం పేరుతో ప్రాథమిక విద్యారంగ నిర్వీర్యానికి ప్రభుత్వం కుట్ర



**కడప :** నూతన జాతీయ విద్యా విధానం-2020 అమలు పేరుతో ప్రాథమిక పాఠశాలలలోని తరగతులను ఉన్నత పాఠశాలలో విలీనం చేస్తూ ప్రాథమిక విద్యారంగాన్ని నిర్వీర్యం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కుట్ర పన్నుతున్నదని తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ యండవల్లి శ్రీనివాసులరెడ్డి ఆరోపించారు.

కడప నగరంలోని స్థానిక యూటిఎఫ్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు బి.హరిప్రసాద్ అధ్యక్షతన జనవరి 2న జరిగిన యూటిఎఫ్ 16వ జిల్లా మహాసభలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు.

ఈ సందర్భంగా యండవల్లి శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ విద్యారంగంలో సంస్కరణల పేరుతో నూతన జాతీయ విద్యా విధానాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని, దీని అమలుపై ఇంకా దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్న తరుణంలోనే బిజెపి పాలిత రాష్ట్ర ప్రభుత్వాలు సైతం అమలు చేయక ముందే మన రాష్ట్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం అమలుకు పచ్చజెండా ఊపిందన్నారు. కనీసం విద్యావేత్తలతో, మేధావులతో, ఉపాధ్యాయ, విద్యార్థి సంఘాలతో చర్చించకుండా, వారి అభిప్రాయాలను తీసుకోకుండా నూతన జాతీయ విద్యావిధానాన్ని అమలు చేయాలనుకోవడం విద్యారంగంలో సంక్షోభానికి దారితీస్తున్నదన్నారు. విద్యావ్యవస్థలో మూడంచెల విధానాన్ని ప్రవేశపెట్టి ప్రాథమిక పాఠశాలలలోని 3,4,5 తరగతులను ఉన్నత పాఠశాలలో విలీనం చేయడం ద్వారా ప్రాథమిక విద్యారంగాన్ని కనుమరుగు చేయాలని చూస్తోందన్నారు. 250మీటర్ల పరిధిలోని ప్రాథమిక పాఠశాలలను ఉన్నత పాఠశాలలో విలీనం చేయడం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే ఆరు వేల పాఠశాలలు మూతపడగా, ఆపరిధిని రెండు కిలోమీటర్ల లోనికి విస్తరించాలని ఆలోచిస్తున్నదన్నారు. దీని ద్వారా మరో 7 వేల పాఠశాలలు మూతపడే ప్రమాదం ఉందని పేర్కొన్నారు దీనివల్ల రాబోయే కాలంలో ప్రాథమిక విద్యారంగానికి పెను ముప్పు వాటిల్లనున్నదని ఆయన హెచ్చరించారు.

యూటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి కె.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీ రాజాలు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపా ధ్యాయుల సంక్షేమ ప్రభుత్వంగా తమ పాలన కొనసాగుతుందనే వాగ్దానంతో అధికారం లోకి వచ్చిన ముఖ్యమంత్రి అధికారంలోకి రాగానే ఉద్యోగ, ఉపాధ్యాయులను పూర్తిగా విస్మరించానన్నారు. ఉద్యోగులకు మెరుగైన వేతనాలను అమలు చేస్తామని వాగ్దానం చేసిన ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చి రెండున్నర ఏళ్లు అయినా పిఆర్సీని అమలు చేయడం లేదన్నారు . పేరివిజన్ కోసం ఏర్పాటుచేసిన కమిషన్ రిపోర్ట్ ను సైతం దాచిపెట్టి ఆర్థిక పరిస్థితి పేరుతో ఉద్యోగ ఉపాధ్యాయుల జీతభత్యాలను రివర్స్ చేసేందుకు ప్రయత్నిస్తు న్నారని ఆరోపించారు. ఇచ్చిన మాట ప్రకారం సిపి.ఎస్ విధానాన్ని రద్దు చేసి తీరాల్సిందేనని వారు డిమాండ్ చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడి తక్షణం సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతాంగ పోరాట స్ఫూర్తితో ఉద్యమాలను చేపడతామని వారు హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.హరిప్రసాద్,ఎస్.జాబీర్, జిల్లా గౌరవధ్యక్షులు ఎస్.ఓబుల్ రెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షులు మాదన విజయ కుమార్, జిల్లాసహాధ్యక్షులు డి. కృష్ణారెడ్డి, డి. రూతు ఆరోగ్య మేరీ, ట్రెజరర్ వై.మస్తానయ్య జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు రౌఫ్ భాష, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, జిల్లా కౌన్సిల్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అనంతరం నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా రాష్ట్ర కోశాధికారి కొమ్మోజి శ్రీనివాసరావు వ్యవహరించారు. జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులుగా హరిప్రసాద్, షేక్ జాబీ ఎన్నికయ్యారు.

జిల్లా మహాసభ

# యుటియఫ్ 16వ జిల్లా మహాసభలు



**కర్నూలు :** జిల్లా 16వ మహాసభలు డిసెంబర్ 11,12 తేదీలలో కా॥ కె.హనుమంతు ప్రాంగణం, జేబీ గార్డెన్స్ ఆదోనిలో జిల్లా అధ్యక్షుడు జె.యల్లప్ప అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.వెంకటేశ్వర్లు, రాష్ట్ర సహాధ్యక్షులు కె.సురేష్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శి ఎన్.నాగమణి హాజరయ్యారు. డిసెంబర్ 11న ఉపాధ్యాయుల మహా ప్రదర్శన జరిగింది. 1300మంది దాకా ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం మహాసభల ప్రాంగణం వద్ద జిల్లా అధ్యక్షుడు జె.యల్లప్ప యుటియఫ్ పతాకాన్ని రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.వెంకటేశ్వర్లు ఎస్‌టిఎఫ్‌ఐ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎల్లప్ప ప్రారంభోపన్యాసం చేస్తూ జిల్లాల ఉపాధ్యాయ ఉద్యమాన్ని విస్తరించవలసిన అవసరం ఉందని, భవిష్యత్తులో 8000 సభ్యత్వం కోటాను చేరుకోవాలని పిలుపునిచ్చారు

అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగ పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని, సిపిఎస్ రద్దు, 40 నెలలైనా పిఆర్‌సి అమలు చేయకపోవడం, కరువు భత్యం పెండింగ్‌లో ఉండటం గతంలో ఎన్నడూలేదని, ప్రభుత్వ నాన్చుడు వైఖరిని ఎండగట్టారు. సర్క్యులర్ 172 ద్వారా 3,4,5 తరగతుల విలీనానికి ప్రభుత్వం పూనుకుందని, దీనివలన భవిష్యత్తులో ప్రాథమిక కనుమరుగవుతాయని అన్నారు. ఉపాధ్యాయ పోస్టులు కుదించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని, భవిష్యత్‌లో నియామకాలు ఉండవని, బిఇడి, డిఇడి చేసిన అభ్యర్థులు నిరుద్యోగులుగా మిగిలిపోతారని అన్నారు. 3,4,5 తరగతుల విలీనం వలన చిన్న పిల్లలు మూడు కిలోమీటర్లు పైబడిన దూరం వెళ్లలేక ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లడమో, లేక డ్రాపౌట్ కావడమో జరుగుతుందని అన్నారు. పాదయాత్రల సందర్భంగా ప్రతిపక్ష నాయకుడి హోదాలో సిపిఎస్ రద్దు చేస్తానని మాట ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత మాట తప్పారని అన్నారు. విద్యారంగ పరిరక్షణ కోసం, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం భవిష్యత్‌లో క్రియాశీలకమైన పోరాటాలు చేయాలని, అందులో ఉపా ధ్యాయులు మరింత సమరశీలంగా పాల్గొనాలని అన్నారు.

అనంతరం రాష్ట్ర సహాధ్యక్షుడు కె.సురేష్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ఉపాధ్యాయ ఉద్యమ అభివృద్ధిని ఆదోని మహాసభలకన్నా ముందు, ఆదోని మహసభల తర్వాత అని చెప్పుకొనే విధంగా ముందుకు తీసుకుపోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర కార్యదర్శి ఎన్. నాగమణి మాట్లాడుతూ జిల్లాలో మహిళా ఉద్యమాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని, ఆవైపుగా దృష్టి కేంద్రీకరించాలని అన్నారు.

అనంతరం జరిగిన ప్రతినిధుల సభలో రెండువందలమంది దాకా హాజరయ్యారు. ప్రధానకార్యదర్శి నివేదిక, ఆర్థిక నివేదిక, మహిళా నివేదిక, స్టడీసర్కిల్స్ నివేదిక, ఐక్యఉపాధ్యాయ నివేదిక, సిపిఎస్ నివేదిక ప్రవేశపెట్టడం జరిగింది.

రెండవ రోజు కూడా కొనసాగిన చర్చలు, నివేదికల ఆమోదం అనంతరం నూతన కమిటీ ఎన్నికలు జరిగాయి. గౌరవాధ్యక్షుడిగా ఎన్.ఎస్.బాబు, అధ్యక్షుడిగా జె.యల్లప్ప, సహాధ్యక్షుడిగా ఎస్.ఎం.జయరాజు, మహిళా సహాధ్యక్షురాలిగా బి.జీవిత, ప్రధానకార్యదర్శి జె.సుధాకర్, కోశాధి కారిగా జి.హేమంత్ కుమార్, కార్యదర్శులుగా కె.సత్యప్రకాష్, ఎస్. ముర్తుజావలి, పి.వి.ప్రసాద్, డి.జాకీర్ హుస్సేన్, ఎస్.ఇబ్రహీం, ఎస్.అమీర్ అహ్మద్, కె.నాగజ్యోతి, ఎన్.శాంతి ప్రియ, డి.బాబా ఫక్రుద్దీన్, పి.రామానందకిషోర్, ఎస్.నరసింహారెడ్డి, బి.నవీన్ పాటి యాదవ్, బి.భాస్కర్, జి.వెంకటేష్, జి.వెంకటేష్, టి.గాది లింగ, ఎం.మారెప్పలు, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.సి.హెచ్.మద్దిలేటి, సభ్యులుగా ఏ.దేవపాల్, డి.కౌలన్న, సిహెచ్. చిన్నవీరా రెడ్డి, శ్రీనివాసులు, పి.షంషుర్‌ఖాన్, ఎస్.బాలాజీ, ఎస్.మహ్మద్ రఫీ, డి.దస్తగిరి, ఎస్.వెంకటేశ్వర్లు, గౌస్ భాష ఎన్నికయ్యారు.

రాష్ట్ర కౌన్సిలర్స్‌గా జె.యల్లప్ప, జె.సుధాకర్, ఎం.వి.సుబ్బారెడ్డి, యు.ఆర్.ఏ.రవికుమార్, ఎం.నాగరాజు, శ్రీదేవి, బి.జీవిత, ఎస్.నాగస్వామి నాయక్, ఎం.ఐజయ్య, పి.ఖాసీమ్, కె.ఏహోషవా, ఎస్.నర్సింహులు ఎన్నికయ్యారు.

ఉద్యమ వార్తలు

# సదస్సులు - సమావేశాలు

## నెల్లూరు

**చేజర్ల :** యుటిఎఫ్ మండల కార్యవర్గం ఎన్నిక డిసెంబర్ 11న ఏకగ్రీవంగా జరిగింది. ఈ ఎన్నికకు యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ పరిశీలకులుగా హాజరయ్యారు. గౌరవాధ్యక్షులుగా ఆమంచర్ల సుబ్రహ్మణ్యం, అధ్యక్షునిగా రామిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి, సహాధ్యక్షులుగా ఆది వెంకటేశ్వర్లు, అసోసియేట్ అధ్యక్షు రాలిగా షేక్ షకీల, ప్రధాన కార్యదర్శిగా నాగినేని రమణయ్య, కోశాధికారిగా నేలటూరు బుజ్జయ్య, ఆడిటర్‌గా వి.కృష్ణయ్య, కుటుంబ సంక్షేమ కన్వీనర్లు పులికొల్లు నరహరి, పత్రికా కార్యదర్శిగా పులికొల్లు వనమాలి, మండల కార్యదర్శులుగా పొట్టా హరి, దామినేని రాజబాబు, మామిడాల వెంకట్రావ్, శ్రీనివాసులురెడ్డి, సుబ్రహ్మణ్యం, మస్తాన్‌బాషా, ఎం. అరుణ, మాధవలు ఎంపికయ్యారు. జిల్లా కౌన్సిలర్లుగా వై.రాఘవేంద్రరావ్, కొణిదల సుధాకర్, పేరూరు వెంకటకిరణ్ కుమార్, షేక్ ఖాదర్బాషా, రాపూరు పోలయ్యలు ఎంపికయ్యారు.

## కర్నూలు

### ఎంఈఓను విధుల నుంచి తొలగించాలి

ఉపాధ్యాయులను వేధిస్తున్న కోసిగి మండల విద్యాశాఖాధికారిని విధుల నుండి తొలగించాలని యుటియఫ్ డిమాండ్ చేసింది. నవంబర్ 28న యుటియఫ్ జిల్లా అధ్యక్షుడు ఎల్లప్ప అధ్యక్షతన రాష్ట్ర సహాధ్యక్షులు సురేష్‌కుమార్, రాష్ట్ర కోశాధికారి కొమ్మోజి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి ఎన్.నాగమణి, జిల్లా ప్రధానకార్యదర్శి జె.సుధాకర్ ఆధ్వర్యంలో జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోసిగి, కౌతాళం మండల విద్యాశాఖ అధికారి అవినీతి అక్రమాలపై యుటియఫ్ పలుమార్లు ప్రాతినిధ్యం చేసినా చర్యలు తీసుకోవడంలో విద్యాశాఖ అధికారుల ఉదాసీన వైఖరి వల్ల రెండు మండలాల ఉపాధ్యాయులు మానసిక క్షోభను అనుభవిస్తున్నారని, ఈమె రెండు మండలాల్లో స్వతంత్ర రాజ్యాంగాన్ని అమలు చేస్తోందన్నారు. పాఠశాల పని నిమిత్తం మండల వనరుల కేంద్రానికి వెళితే పరుష పదజాలంతో దూషి స్తున్నారు. పాఠశాలను సందర్శించిన సమయంలో ఆమె కారు దగ్గరికి వెళ్లి స్వాగతం పలకాలి లేదంటే ఆ పాఠశాల ఉపాధ్యాయులను అసభ్య పదజాలంతో దూషిస్తున్నారు. మహిళా ఉపాధ్యాయులను కూడా వేధింపులకు గురి చేస్తున్నానన్నారు. ఎంఇఓ అవినీతి, అక్రమాలపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాబు, జయరాజ్, శాంతి పాల్గొన్నారు.

**కోవెలకుంట్ల :** నూతన విద్యా విధానంపై పున:సమీక్షించాలని యుటియఫ్ జిల్లా కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ కోరారు. యుటియఫ్ ప్రాంతీయ కార్యాలయంలో ఎన్నికల అధికారి కిషోర్, సత్యప్రకాష్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. యుటియఫ్ నాయకులు వెంకటయ్య, నబీరసూల్, పుల్లయ్య, కిరణ్ కుమార్, దస్తగిరి, ఈశ్వర ప్రసాద్, మదార్‌వలీ, విజయ్ పాల్గొన్నారు.

### ఎల్ఎఫ్ఎల్ హెడ్మాస్టర్లకు ఆప్షన్ ఇవ్వాలి

3,4,5 తరగతులను ఉన్నత పాఠశాలలో విలీనం చేయడంలో ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఐచ్ఛికం ఇవ్వాలని యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షుడు కె.సురేష్ కుమార్, జిల్లా అధ్యక్ష, ప్రధానక్యాదర్శులు జె.ఎల్లప్ప, జె.సుధాకర్ డిమాండ్ చేసారు.

జిల్లా కార్యాలయంలో జె.ఎల్లప్ప అధ్యక్షతన జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కె.సురేష్‌కుమార్, సుధాకర్ మాట్లాడుతూ 3,4,5 తరగతులను ఉన్నత పాఠశాలలో విలీనం చేయడం వల్ల ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తి 1:30 కాకుండా ఇష్టానుసారంగా 1:35, 1:45, 1:60 ప్రకారం చేస్తున్నారన్నారు. జిఓ ప్రకారం చేయకుండా వాటి సవరణలు చేస్తూ ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురి చేయడం భావ్యం కాదన్నారు. ప్రాథమిక పాఠశాలలో బిఎడ్ అర్హతలున్న ఎల్ఎఫ్ఎల్ హెడ్మాస్టర్‌లను ఖచ్చితంగా ఉన్నత పాఠశాలకు పంపాలనే ఉత్తర్వులను రద్దు చేయాలని డిమాండ్ చేసారు.

అప్‌గ్రేడెడ్ హైస్కూల్స్‌లో మెర్జ్‌డ్ ప్రాథమిక పాఠశాలలో జూనియర్ల దగ్గర సీనియర్లు పనిచేయడం లాంటి సమస్యలు ఏర్పడుతున్నా యన్నారు. పని సర్దుబాటు కింద పనిచేసే మండలం కాకుండా ప్రక్క మండలం డివిజన్‌లోని మండలాలకు దాదాపు 60,70 కిలోమీటర్ల దూరం పని సర్దుబాటు కింద పంతున్నామన్నారు. దీనిని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని వారు అన్నారు.

### విద్యార్థి చదువుకు ఆర్థిక సాయం

ఇంజినీరింగ్ రెండవ సంవత్సరం ఫీజు కట్టలేక గత కొంతకాలంగా తరగతులకు హాజరు కాలేని ఎస్.కె.ముజఫర్ అనే బిటెక్ విద్యార్థి కి నెల్లూరు జిల్లా, చేజర్ల మండల యుటిఎఫ్ నాయకులు 15వేల రూపాయలు విరాళంగా అందజేసి తిరిగి కళాశాలకు హాజరయ్యేలా సహకరించారు.

తల్లి చిరుద్యోగి కావడం వలన ఫీజు రీయంబర్స్ మెంట్ కూడా రాని పరిస్థితి. విషయం తెలుసుకున్న చేజర్ల మండల యుటిఎఫ్ నేతలు ముజఫర్ కళాశాల ఫీజు నిమిత్తం 15వేల రూపాయలను అందజేసారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి మాదాల రవిబాబు, యుటిఎఫ్ మండల అధ్యక్షుడు ఆర్.వి.కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి యన్.రమణయ్య, ఎఫ్ డబ్ల్యుఎఫ్ కన్వీనర్ పులికొల్లు నరహరి, జిల్లా కౌన్సిలర్ వై.రాఘవేంద్రరావ్, మండల కార్యదర్శి ఎస్.డి.జావీద్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ వార్తలు

# నిరసనలు - ర్యాలీలు

## పశ్చిమగోదావరి

**భీమవరం :**

### 11వ పిఆర్‌సిని అమలు చేయాలి

11వ పిఆర్‌సిని అమలు చెయ్యాలని, సిపిఎస్‌ని రద్దు చేయాలని, పెండింగ్ డిఏలు అమలు చేయాలని తదితర సమస్యల పరిష్కారం కొరకు ఏపిజెఏసి మరియు జెఏసి అమరావతి ఐక్యకార్యాచరణ ఆధ్వర్యంలో డిసెంబర్ 10న భీమవరం తాలూకా జెఏసి ఆధ్వర్యంలో లంచ్ సమయంలో భీమవరం ప్రకాశం చౌక్ సెంటర్ నిరసన తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా జెఏసి కో-చైర్మన్ మరియు యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.గోపీమూర్తి పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రతిపక్షంలో ఉండగా పాదయాత్ర చేస్తూ రాష్ట్ర ఉ ద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలు 11వ పిఆర్‌సి అమలు, పెండింగ్ డిఏలు మంజూరు, సిపిఎస్ రద్దు, కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని రెగ్యులరైజ్ చేయాలని, పిఆర్‌సి అమలును రాష్ట్ర జెఏసి నాయకత్వాన్ని చర్చలకు పిలిచి ప్రజాస్వామ్యయుతంగా పిఆర్‌సిని అమలు చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో జెఏసి తాలూకా అధ్యక్షులు వివి సత్యనారాయణ మూర్తి, ఫ్యాప్టో జిల్లా చైర్మన్ ఆర్.శ్రీమన్నారాయణ, పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు జి.జేమ్స్, జెఏసి ఉమెన్స్ జిల్లా కన్వీనర్ కుసుమ కుమారి, జిల్లా కార్యదర్శి సిహెచ్.పట్టాభిరామయ్య, వి.శోభన్, పి.సీతారామరాజు, పి.సత్యనారాయణ రాజు, ఎస్. గోవింద్, పిల్లి శ్రీనివాస్, ఎన్.నర్సింహయ్య, పి.వి.ఆర్.ఎస్.సూర్య నారాయణ, కె.వి.మల్లేశ్వరరావు, కె.సిహెచ్.సాయిరామ్, ఐ.రాంబాబు, బి.నాగబాబు, ఎస్.మెర్సి సుషాన్, ఎం.వనజాక్షి, ఎం. ఉమామహేశ్వరి మొ॥ వారు పాల్గొన్నారు.

### పిఆర్‌సి అమలు చేయాలి

ఏపిజెఏసి మరియు జెఏసి అమరావతి పిలుపులో భాగం తాలూకా కార్యాలయం వద్ద ఏపిఎన్‌జిఓ సంఘం తాలూకా అధ్యక్షులు వి.వి. సత్యనారాయణ మూర్తి అధ్యక్షతన డిసెంబర్ 11న ధర్నా నిర్వహిం చారు. ముఖ్య అతిథిగా జిల్లా జెఏసి కో-చైర్మన్ మరియు యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.గోపీమూర్తి హాజరైనారు. బి.గోపీమూర్తి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రతిపక్షంలో ఉండగా రాష్ట్ర ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేసారు. 11వ పిఆర్‌సిని జులై 2018 నుండి 55% ఫిట్‌మెంట్‌లో అమలు చేయాలని, సిపిఎస్‌ను రద్దు చేయాలని, పెండింగ్ డిఏలు వెంటనే మంజూరు చేయాలన్నారు. ఎన్‌జిఓ సంఘం, మహిళా విభాగం కన్వీనర్ టి.కుసుమ, ఫ్యాప్టో జిల్లా చైర్మన్ ఎం.ఎన్.శ్రీమన్నా రాయణ, ఎన్‌జిఓ సంఘం భీమవరం తాలూకా కోశాధికారి వి.శోభన్, ఉపాధ్యాయ నాయకులు జి.ప్రకాశం, భీమవరం తాలూకా పెన్షనర్స్ సంఘం అధ్యక్షులు జి.జేమ్స్, యటియఫ్ జిల్లా కార్యదర్శి పట్టాభి రామయ్య, పి.సీతారమరాజు, పి.వి.ఆర్.ఎస్.సూర్యనారాయణ, పి. సత్యనారాయణ, పుల్లారావు, పి.రమణరాజు, కె.వామనమూర్తి, కె. నాగమల్లేశ్వరరావు, ఎం.ఎం.సిహెచ్.శ్రీనివాస్, ఎస్.గోవింద్, బి. నాగబాబు మొ॥ 100మంది ధర్నాలో పాల్గొన్నారు.

## కర్నూలు

### పిఆర్‌సి అమలు చేయాలి

**ప్యాపిలి :**

11వ పిఆర్‌సి 55 శాతం ఫిట్మెంట్‌తో అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న 7 విడతల డిఏలు విడుదల చేయాలని, సిపియస్ విధానాన్ని రద్దు చేయాలని, కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని తదితర ప్రధాన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ ఎపిజెఏసీ మరియు ఎపిజెఏసీ అమరావతి పిలుపు మేరకు ప్యాపిలి మండల పరిధిలోని హుసేనాపురం, బావిపల్లి, పిఆర్ పల్లి, బోయవాండ్ల పల్లి, మాదినేని దొడ్డి, పోతుదొడ్డి, సిద్దనగట్టు, ఓబుల దేవర పల్లి, ప్యాపిలి, కలచట్ల తదితర పాఠశాలల్లో ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల రిబ్బన్ ధరించి నిరసన చేపట్టారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు చంద్రమౌళి, లతీఫ్, అంజనప్ప, రవీంద్ర నాయక్, సునీల్, పద్మావతి, లక్ష్మా నాయక్, అనురాధ, వాసవి, లక్ష్మి, శివ కేశవులు, ఖలీల్, మల్లేష్, ఆంజనేయ ప్రసాద్, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయ ఉద్యమానికి ఆదర్శప్రాయుడు చెన్నుపాటి లక్ష్మయ్య ఆయన ఆశయ సాధనలో యూ.టి.ఎఫ్

చెన్నుపాటి లక్ష్మయ్యగారి 53వ వర్ధంతి సందర్భంగా అనంతపురం యుటియఫ్ జిల్లా కార్యాలయం నందు డిసెంబర్ 9న ఘనంగా నివాళులు అర్పించారు. చెన్నుపాటి లక్ష్మయ్య గారు ఉపాధ్యాయుల సంక్షేమం, విద్యారంగ అభివృద్ధి కోసం, సమాజ మార్పు కోరుతూ తన జీవితాన్ని నిస్వార్థంగా ఉద్యమానికే అంకితం చేసిన చెన్నుపాటి ఉపాధ్యాయ ఉద్యమానికి ఆదర్శనీయుడని, లెజెండ్. ఈనాడు ఉపాధ్యాయులు అనుభవిస్తున్న అనేక హక్కులు, రాయితీలకు మూలం చెన్నుపాటి అని వక్తలు కొనియాడారు. ఉపాధ్యాయులను చైతన్యవంతం చేయడానికి యుటిఎఫ్ వారసత్వంగా తీసుకున్నది. ఉపాధ్యాయులను నిరంతరం చైతన్య పరుస్తూ సంఘటితంగా నిలబెడుతూ, ఆత్మగౌరవాన్ని,ఆర్థిక భద్రతను కొనసాగించడానికి యుటిఎఫ్ చేస్తున్న ఆందోళనలు, పోరాటాలను మరింత ముందుకు తీసుకు పోతూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయడమే ఘనమైన నివాళి అని అన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి కె.నాగేంద్ర, రాష్ట్ర కౌన్సిలర్ వి. కోటేశ్వరప్ప, జిల్లా సీనియర్ నాయకులు మహమ్మద్ జిలాన్,కొండప్ప,విక్టర్, శేషప్ప,బాలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉత్తర్వులు

## పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో ఏడు పేపర్లు

**GOVERNMENT OF ANDHRA PRADESH**

**ABSTRACT**

School Education - Continuous and Comprehensive Evaluation pattern of examination system - Modifications in SSC Public Examinations, 2022 to reduce the strain caused to the students due to COVID-19 pandemic - Amendment- Orders - Issued.

**SCHOOL EDUCATION (PROG.II) DEPARTMENT**

**G.O.Ms.No.79** **Dated: 17.12.2021.**

**Read the following:-**

1. G.O. Ms. No.82, SE(Prog .II) Dept., dated: 29 .10. 2015.
2. G.O.Ms.No.41, SE(Prog.II) Dept., dated: 07.06.2016.
3. G.O.Ms.No.80, SE(Prog .II) Dept., dated: 25.10.2017.
4. G.O.Ms.No.62, SE(Prog.II) Dept., dated: 18.09.2018.
5. G.O.Ms.No.41, SE(Prog.II) Dept., dated: 28.06.2019.
6. G.O.Ms.No.69, SE(Prog.II) Dept., dated:15.10.2019.
7. G.O.Ms.No.3, SE(prog.II) Dept., dated:09.01.2021.
8. G.O.Ms.No.30,SE(Prog.II) Dept., dated: 12.06.2020.
9. G.O.Ms.No.8, SE(prog.II) Dept., dated: 12.02.2021.
10. From the DSE, AP, Rc.No.151/ A&I/2020, dt:22.11.2021.

****

**ORDER:**

In the circumstances reported by the Director of School Education in the letter 10th read above, Government after careful examination of the matter, hereby order to conduct sse Public Exa minations, 2022 with seven paper pattern to reduce the strain caused to the students due to COVID-19 pandemic, duly issuing the following amendment with the partial modifications:

**AMENDMENT**

In para (2) of G.O.Ms.No.30, SE(Prog.II) Dept., dt.12.06.2020, read with G.O.Ms.No.8, SE(Prog.II) Dept., dt.12.02.2021, the following shall be read as against existing provision:-

| For | Read as |
|---|---|
| 2 (b). The seven paper pattern will be in force for the SSC Public Examinations 2021 and the advanced examinations 2021 only | 2 (b). The seven paper pattern will be in force for the SSC Public Examinations 2022 and the advanced supplementary examinations 2022 only. |
| 2 (e). From March, 2022 onwards, the eleven paper pattern as envisaged in G.O.Ms.No.69, School Education (PROG.II) Dept., dated:15.10.2019 read with the amendments issued there to in G.O.Ms.No.3, School Education (PROG.II) Dept., dated: 09.01.2020 will come into force. | 2 (e). From March, 2023 onwards, the eleven paper pattern as envisaged in G.O.Ms.No.69, School Education (PROG.II) Dept., dated:15.10.2019 read with the amendments issued there to in G.O.Ms.No.3, School Education (PROG.II) Dept., dated: 09.01.2020 will come into force. |

2. The Director of School Education, AP, the Director, SCERT, AP and the Director of Government Examinations, AP, shal l take further necessary action accordingly, in the matter.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF A.P.)**

**B. RAJSEKHAR**

PRINCIPAL SECRETARY TO GOVERNMENT

***

## ఉద్యోగులకు 01-07-2019 నుండి కరువు భత్యం పెంపుదల

**GOVERNMENT OF ANDHRA PRADESH**

**ABSTRACT**

Allowances - Dearness Allowance - Dearness Allowance@5.24% to State Government Employees from 1st July, 2019- Sanctioned- Orders -Issued.

**FINANCE (PC-TA) DEPARTMENT**

**G.O. Ms. No. 99** **Dated: 20-12-2021.**

**Read the following;**

1. G.O.Rt.No.95, General Administration (Spl.A) Department, dated: 28.02.2013.
2. G.O.Ms.No.102, Fin. (PC-I) Dept, dated: 14.05.2014.
3. G.O.Ms.No.198, Fin. (HRM.V) Deptt, dated: 19.10.2014.
4. G.O.Ms.No.46, Fin. (HRM.V-PC) Deptt, dated: 30.04.2015.
5. G.O.Ms.No.47, Fin. (HRM.V-PC) Deptt, dated: 30-04-2015.
6. G.O.Ms.No.18, Fin. (HR.VI) Deptt, dated: 10.02.2016.
7. G.O.Ms.No.172, Fin. (HR.VI) Deptt, dated: 27.08.2016.
8. G.O.Ms.No.16, Fin. (HR.VI) Deptt, dated: 03.02.2017.
9. G.O.Ms. No.140, Fin. (HR.VI) Deptt, dated: 11.08.2017.
10. G.O.Ms. No.27, Fin. (HR.VI) Deptt, dated: 28.02.2018
11. G.O.Ms. No.150, Fin. (PC&TA) Deptt, dated: 17.09.2018.
12. G.O.Ms.No.14, Fin. (PC&TA) Deptt, dt.29.01.2019.
13. G.O.Ms.No.94, Fin. (PC&TA) Deptt, dt.04.11.2020.
14. G.O.Ms.No.38, Fin. (PC&TA) Deptt, dt.13.06.2021.
15. G.O.Ms.No.51, Fin. (PC&TA) Deptt, dt.31.07.2021.

****

**ORDER:**

In the reference 13th read above, Government have revised the rates of Dearness Allowance (DA) sanctioned in the reference $12^{th}$ read above to the employees of Government of Andhra Pradesh from 27.248% of the basic pay to 30.392% of basic pay w.e.f. the 1st of July, 2018. Further, Government have decided to release the balance DA instalments in a time bound manner. Accordingly, Government have issued orders that the $2^{nd}$ DA (which is due from $1^{st}$ January 2019) will be released from the July 2021 salary onwards. The detailed instructions for the release of the 2nd DA (which is due from $1^{st}$ January 2019) will be issued in the month of June 2021. Government have issued amendment to para 8 of orders in the reference 13th read above, that the employees who are retired/ due to retire from service between 01.07.2018 & 30.06.2021 the arrears of Dearness Allowance shall be drawn and paid in cash vide reference $14^{th}$ read above. Government have issued orders in the reference $15^{th}$ read above for the revision of Dearness Allowance (DA) sanctioned in the Government Orders in the reference $13^{th}$ read above to the employees of Government of Andhra Pradesh from 30.392% of the basic pay to 33.536% of basic pay w.e.f. the 1st of January, 2019.

2. In accordance with the orders issued in para 23 and 24 of the reference 13th read above, Government hereby order the revision of the Dearness Allowance (DA) sanctioned in the Government Orders in the reference 13th read above to the employees of Government of Andhra Pradesh from 33.536% of the basic pay to 38.776% of basic pay w.e.f. the 1st of July, 2019.

3. The Dearness Allowance sanctioned in the above para is also applicable to the following employees.

   i. The employees of Zilla Parishads, Mandai Parishads, Gram Panchayats, Municipalities, Municipal Corporations, Agricultural Market Committees and Zilla Grandhalaya Samsthas, work charged Establishment, who are drawing pay in a regular scale of pay in the Revised Pay Scales, 2015.

   ii. Teaching & Non-Teaching staff of Aided Institutions including Aided Polytechnics who are drawing pay in a regular scale of pay in the Revised Pay Scales, 2015.

   iii. Non-Teaching staff of Universities including A.P. Agricultural University, Jawaharlal Nehru Technological University & Dr. YSR Horticulture University who are drawing pay in a regular scale of pay in the Revised Pay Scales, 2015.

4. Government also hereby order the revision of Dearness Allowance rates in respect of State Government employees drawing the Revised U.G.C Pay Scales, 2006, from the existing 154 % to 164% of the basic pay w.e.f. 1st of July, 2019. These rates of Dearness Allowance are also applicable to:

   i. Teaching staff of Government & Aided Affiliated Degree Colleges who are drawing pay in the Revised U.G.C. Pay Scales, 2006.

   ii. Teaching staff of the Universities including the A.P. Agricultural University, Jawaharlal Nehru Technological University and Dr. YSR Horticulture University and the Teaching staff of Govt. Polytechnics who are drawing pay in the Revised UGC/ AICTE Pay Scales, 2006.

5. Government also hereby order the revision of Dearness Allowance rates in respect of State Government employees drawing the Revised U.G.C. Pay Scales, 2016 from the existing 12 % to 17% of the basic pay with effect from 1st July, 2019 (after implementation of Revised U.G.C. Pay Scales, 2016). These rates of Dearness Allowance are also applicable to:

   i. Teaching staff of Government & Aided Affiliated Degree Colleges who are drawing pay in the Revised U.G.C Pay Scales, 2016.

   ii. Teaching staff of the Universities including the A.P. Agricultural University, the Jawaharlal Nehru Technological University & the Dr. YSR Horticulture University and the Teaching staff of Govt. Polytechnics who are drawing pay in the Revised UGC/ AICTE Pay Scales, 2016.

6. Government also hereby order the revision of rates of Dearness Allowance in respect of Judicial Officers whose pay scales were revised as per the Shri E. Padmanabhan Committee Report, vide the G.O.Ms.No.73,Law(LA&J SC-F) Department dt: 01.05.2010 from 154% to 164% with effect from 1st July, 2019.

7. Government hereby order the revision of Dearness Allowance rate sanctioned in the G.O. in the reference 13th read above to the State Government employees who are drawing in the Andhra Pradesh Revised Pay Scales, 2010 from 118.128% to 123.368% of the basic pay with effect from 1st July, 2019. These rates of Dearness Allowance are also applicable to:

   i. The employees of Zilla Parishads, Mandai Parishads, Gram Panchayats, Committees and Zilla Grandhalaya Samsthas & Work Charged Establishment who are drawing pay in a regular scale of pay in the Revised Pay Scales, 2010.

   ii. Teaching and Non-Teaching Staff of Aided Institutions including Aided Polytechnics who are drawing pay in a regular scale of pay in the Revised Pay Scales, 2010.

   iii. Teaching & Non-Teaching Staff of Universities including A.P. Agricultural University, the Jawaharlal Nehru Technological University and Dr. YSR Horticulture University who are drawing pay in a regular scale of pay in the Revised Pay Scales, 2010.

8. The Dearness Allowance sanctioned in the paras 2-7 above shall be paid in cash with salary of January, 2022 onwards. The arrears on account of payment of Dearness Allowance for the period from 1st July, 2019 to 31" December, 2021 shall be credited to the General Provident Fund Account of the respective employees in three equal instalments from January, 2022 Salaries onwards.

9. The employees who are retired/ due to retire from service between 01.07.2019 & 30.06.2022 the arrears of Dearness Allowance shall be drawn and paid in cash as the employee due for retirement on superannuation is exempted from making any subscription to the General Provident Fund during the last four months of service.

10. In respect of employees who were appointed to Government service on or after 01.09.2004 and governed by the Contributory Pension Scheme (CPS), the arrears of Dearness Allowance payable for the period from 1st July, 2019 to 31st December, 2022 shall be paid in cash in three equal instalments from January, 2022 salaries onwards. 10% of the arrears shall be credited to the PRAN accounts of the individuals along with Government share as per G.O.Ms.No.250, Finance (Pen. I) Department, dated: 06-09-2012 and the remaining 90% shall be credited to the employees' salary Accounts.

11. In the event of death of any employee before the issue of these orders, the legal heir(s) shall be entitled to the arrears of Dearness allowance in cash.

